"వార్త మైనింగ్ ... ఆదివారం" promo box:
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నల్లగొండ : fb.com/vaartha
PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
18-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 168 పేజీలు : 10+4 వెల : 6.50


నేటి ఎన్డీయే సమావేశానికి 38 పార్టీలు: జెపి నడ్డా 2లో

తమిళ మంత్రి, ఎంపి కుమారుని ఇళ్లలో ఇడి సోదాలు 5లో



సోమవారం బెంగళూరులో సమావేశమైన విపక్ష నేతలు సోనియా, ఖర్గే, మమత, స్టాలిన్ తదితరులు

## ఎన్డీయేను ఓడిస్తాం

**అది మా ఏకైక లక్ష్యం**

**విపక్ష నేతల రెండో విడత భేటీకి 50మంది నేతలు హాజరు**

**బెంగళూరు, జులై 17:** విపక్షాల ఉమ్మడి కార్యాచరణప్రధాన అజెండాగా బెంగళూరులో రెండో విడత విపక్ష ఐక్యకూటమి సమావేశంప్రారంభం అయింది. రెండురోజులపాటు జరిగే ఈ సమావేశానికి సుమారు 26 పార్టీలనుంచి 50 మందివరకూ నాయకులు హాజరయ్యారు. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీలుసైతం బెంగళూరు సమావేశానికి రావడం పార్టీపరంగా అత్యంత ≫2

# వచ్చేనెల వర్షాకాల అసెంబ్లీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై17:** తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు సన్నద్ధమవుతోంది. ఇది ఆగస్టు రెండో వారంలో జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సెషన్‌లో కొత్త బిల్లులు ఏవీ ప్రవేశపెట్టకూడదని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, ప్రతి ఆరు నెలలకోసారి అసెంబ్లీని సమావేశపరచాలనే రాజ్యాంగ నిబంధనకు లోబడి సమావేశాలు జరుగనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ బిల్లుల ఆమోదంపై ప్రభుత్వం,గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ మధ్య ఇటీవలి విభేదాలు ఏర్పడిన విషయం తెలిసిందే. దీంతో కొత్త బిల్లులను ప్రవేశపెట్టే బదులు, ప్రస్తుత చట్టాలను సవరించడానికి సవరణ బిల్లులను సమర్పించడంపై దృష్టి సారించనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. శాసన ప్రక్రియలో ప్రభుత్వానికి కొన్ని ఎదురుదెబ్బలు తగలడంతో ఈ సమావేశాల్లో అచితూచి వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. కొత్త స్పోర్ట్స్ పాలసీని ప్రవేశపెట్టాలని తొలుత భావించినప్పటికీ ప్రాథమిక దృష్టి సాంఘిక సంక్షేమ, అటవీ, విద్య,మున్సిపల్ శాఖలకు సంబంధించిన చట్టాలను సవరించడంపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. గత ఏడాది కాలంగా ప్రభుత్వం ప్రతిపాదించిన పలు బిల్లులపై గవర్నర్ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వీటిలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో నియామకాలకు కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు బిల్లు,ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లు,మున్సిపల్ చట్టాల సవరణ బిల్లు ఉన్నాయి. మెడికల్ ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును పెంచే బిల్లు కూడా గవర్నర్ పరిశీలనను ఎదుర్కొంది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఇంకా వివరణలు ఇవ్వలేదని, లేవనెత్తిన అభ్యంతరాలను పరిష్కరించాల్సి ఉందని తెలుస్తోంది. సవరణకు అనుకూలంగా కొత్త బిల్లులను వదులుకోవాలన్న నిర్ణయం ఇటీవల ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్లకు దారి తీసింది. ఏటా 10-12 కొత్త బిల్లులను ప్రవేశపెట్టే ఆనవాయితీ ఉన్నప్పటికీ, ఈ ఏడాది కొత్త శాసన ప్రతిపాదనల్లో గణనీయమైన తగ్గుదల కనిపించింది. 2023లో కేవలం ఐదు బిల్లులు మాత్రమే ప్రవేశపెట్టబడ్డాయి. ఎన్నికలకు ముందు జరగబోయే వర్షాకాల సమావేశాలకు చాలా ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. ఎందుకంటే ఇది ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడానికి చర్చలలో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తోంది. కొత్త చట్టాల కంటే సవరణలపై దృష్టి సారించినప్పటికీ, ప్రజాప్రయోజనాల ≫2



**ఈసారి సవరణ బిల్లులకే ప్రాధాన్యత!**

**సమావేశాల తర్వాత అసెంబ్లీ ఎన్నికలకు నగారా**

## రామగుండంలో పైప్‌లైన్ ద్వారా వంటగ్యాస్

**రాష్ట్రంలోనే తొలిసారి సరఫరా**

**ఇప్పటికే పారంభమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియ**

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే తొలిసారి కరీంనగర్ జిల్లాలో గృహ, వాణిజ్య కార్యకలాపాలకు పైపుల ద్వారా గ్యాస్‌ను ఇంటింటికి సరఫరా చేసే పనులు తుది దశకు చేరుకున్నాయి. అలాగే రెండో దశలో మరో నాలుగు జిల్లాలకు కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్లాలకు కూడా ఇంటింటికి గ్యాస్ సరఫరా ≫2



గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో రేవంత్

## 'బుల్స్' నుంచి వెయ్యి కోట్లు మింగేశారు..

**సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌పై రేవంత్ తీవ్ర ఆరోపణ**

**పవర్‌పై తేల్చుకుందాం.. కెటిఆర్ ఎక్కడికి రమ్మన్నా వస్తా**

**కాంగ్రెస్‌ది జలయజ్ఞం.. బిఆర్‌ఎస్‌ది ధనయజ్ఞం: పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్ జులై 17ప్రభాతవార్త:** గుజరాత్ ఇండియా బుల్స్ నుంచి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్‌రావు, రాష్ట్రమంత్రి కెటిఆర్ వెయ్యి కోట్ల రూపాయలు లంచం తీసుకున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ 24గంటల ఉచిత కరెంటును కెసిఆర్ అవినీతికి వాడుకుంటూ ప్రతీ ఏటా రూ.8కోట్లు దోచుకుంటున్నారని ఆయన వివరించారు. గతకొద్ది రోజులుగా కాంగ్రెస్‌ను రేవంత్‌రెడ్డిని తిట్టకుండా బిఆర్ఎస్ నేతలకు గడవడంలేదని ఆయన చమత్కరించారు. ఇన్నాళ్ళు 24గంటలు కరెంటు ఇస్తున్నామని ≫2

**తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు**

**ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళిక ఖరారు**

## వాన కోసం ఎదురు చూపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై17:** ప్రస్తుత వర్షాకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను విడుదల చేసింది. రాష్ట్రాన్ని ఉత్తర,మధ్య,దక్షిణ ఇలా మూడు పంటల సాగు జోన్లుగా విభజించింది. వర్షాలు కురవకపోవడంతో జోన్ల వారీగా ప్రత్యామ్నాయ పంటలు ఏవి సాగు చేయాలో రైతులకు వివరిస్తూ కంటిజెన్సీ, ప్రత్యామ్నాయ సాగు ప్రణాళికను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం తాజాగా విడుదల చేసింది. ఏ యే జిల్లాలో 31 వరకు,ఆగస్టు 15 వరకు ఏయే పంట విత్తనాలు విత్తుకోవాలో ప్రత్యేకంగా సూచించింది. ఆయా పంటలను ఆశించే చీడపీడలను కూడా వివరిస్తూ వాటి విషయంలో అవలంభించాల్సిన సమగ్ర సస్య రక్షణా పద్ధతులను కూడా వివరించింది. అయితే రైతులు తమ పరిధిలోని వ్యవసాయాధికారులను సంప్రదించి తమ ≫2




VISIT YOUR NEAREST NEXA DEALERSHIP OR LOG ON TO WWW.NEXAEXPERIENCE.COM TO BOOK YOUR TEST DRIVE.

Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

CONTACT YOUR NEAREST NEXA DEALER: HYDERABAD: NEXA BANJARA HILLS (VARUN MOTORS PH: 04067263433), NEXA JUBLIEE (RKS MOTORS PH: 04066588489), NEXA LB NAGAR (KALYANI MOTORS PH: 04071326633), NEXA MUSHEERABAD (THE MITHRA AGENCIES PH: 04067263455), NEXA RAIDURGAM (PAVAN MOTORS PVT. LTD. PH: 04071327134), NEXA LUMBINI PARK (RKS MOTORS PH: 04067263307), NEXA MALAKPET (GEM MOTORS INDIA PVT LTD PH: 04047474949), NEXA KUKATPALLY (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326576), NEXA GACHIBOWLI (JAYABHERI AUTOMOTIVE PH: 04067263427), NEXA QCITY ROAD (SAI SERVICE PVT LTD PH: 04066588133), BEGUMPET: NEXA BEGUMPET (VARUN MOTORS PH: 040-71327598), ATTAPUR: NEXA ATTAPUR (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071328907), MIYAPUR: NEXA MIYAPUR (JAYABHERI AUTOMOTIVE PH. 9100053502), SECUNDERABAD: NEXA BOWENPALLY (AUTOFIN LIMITED PH: 04071326637), NEXA SAINIKPURI (VARUN MOTORS PH: 04071326630), WARANGAL: NEXA WARANGAL EAST (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326593), KARIMNAGAR: NEXA RAMPUR (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326572), NIZAMABAD: NEXA NIZAMABAD EAST (VARUN MOTORS PH: 04071326631), NALGONDA: NEXA NALGONDA NORTH (PAVAN MOTORS PVT LTD PH: 04071326557), KHAMMAM: NEXA WYRA ROAD (PARAMSHIVA MOTORS PH: 04071326638), MAHABUBNAGAR: NEXA MAHABUBNAGAR SOUTH (SRI JAYARAMA MOTORS PVT. LTD. PH: 04071326553), MANCHERIAL: NEXA MANCHERIAL CENTRAL (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04067263320).

Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Images used are for illustration purposes only.



సోమవారం హైదరాబాద్ పాతబస్తీలో బోనాలు ఉత్సవాల్లో ఘటాల ఊరేగింపు దృశ్యం

# రామగుండంలో పైప్‌లైన్ ద్వారా వంటగ్యాస్

>> చేసేందుకు టెండర్ల ప్రక్రియ సాగుతోంది. తొలుత జిల్లాలోని రామగుండం మున్సిపాల్టీలో అగస్టు నెల నుండి ఇంటింటికీ వంట గ్యాస్‌ను సరఫరా చేయనున్నారు. ఇందుకు గాను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఒసిఎల్) అధికారులుఅన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు గాను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు ప్రాంతాల్లోని గృహాలకు గ్యాస్ సరఫరా చేయాలని నిర్ణయించారు. ఎంసిఆర్‌లోని 39వ డివిజన్‌లోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ టౌన్‌షిప్, గౌతమినగర్, శాంతినగర్ ప్రాంతాలను పైపుల ద్వారా సహజ వాయువు సరఫరా చేసేందుకు ఇండియన్ కార్పొరేషన్ అధికారులు ఎంపిక చేశారు. పైపు లైన్లు వేయడంతో పాటు, ఆయా ప్రాంతాల్లోని కొన్ని ఇళ్లకు కనెక్షన్లు కూడా ఇచ్చారు. ఒక్కో వినియోగదారునికి 618 రూపాయల ఫీజుతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఇప్పటి వరకూ 110 రిజిస్ట్రేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వినియోగదారుల అంగీకారంతోనే వంట గ్యాస్‌ను సరఫరా చేయడం జరుగుతుందని, ఇందులో ఎవరి బలవంతం ఉండదని స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానికుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఆయా ప్రాంతాల్లో సర్వే నిర్వహిస్తున్నారు.
రామగుండంలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో అగస్టు నెల నుండి ఇంటింటికీ వంట గ్యాస్‌ను సరఫరా చేయడం జరుగుతుందని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) సీనియర్ మేనేజర్ శ్యామ్ సుందర్ తెలిపారు. పైపు లైను పనులు దాదాపు పూర్తయ్యాయని, పెండింగ్‌లో ఉన్న వాటిని పూర్తి చేసి అగస్టు నుండి తొలుత రామగుండం ప్రాంతంలో ఎంపిక చేసిన మూడు ప్రాంతాల్లోని ఇళ్లకు వంట గ్యాస్‌ను సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా పైపు లైన్ల ద్వారా ఇళ్లకు వంట గ్యాస్ సరఫరా చేయాలనే కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలో భాగంగా పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ మండలి (పిఎన్‌జిఆర్‌బి) గ్యాస్ అందుబాటులో ఉన్న రామగుండాన్ని ఎంపిక చేసిందని వెల్లడించారు. రామగుండం ఎరువుల కర్మాగారం గ్యాస్ ఆధారిత యూరియా ఉత్పత్తి యూనిట్ కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ కృష్ణా-గోదావరి బేసిన్ నుండి ప్లాంట్‌కు గ్యాస్ సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. అందుకే రామగుండం పట్టణాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రెండో దశలో పైప్‌లైన్ ద్వారా కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్లా జిల్లాలకు ఇదే విధంగా గ్యాస్ సరఫరా చేయడానికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ సాగుతోందన్నారు.

# వచ్చేనెల వర్షాకాల అసెంబ్లీ

>> అంశాలపై ఉత్పాదక చర్చలకు ఈ సమావేశాలు వీలు కల్పిస్తాయని భావిస్తున్నారు. ఆగస్టులో అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత అక్టోబర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారించనున్నది. నవంబర్ లేదా డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిపేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇప్పటికే ఎన్నికల స్థానిక అధికారులకు శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసింది. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.

# వాన కోసం ఎదురు చూపు

>> నేలలకు అనువైన పంట రకాలను తెలుసుకుని అదనులగా విత్తుకోవాలతని స్పష్టం చేసింది. ఆయా సాగు జోన్లలో ఈ ఏడాది నమోదైన లోటు వర్షపాతాన్ని కూడా ప్రణాళికలో వివరించారు. కాగా. రాష్ట్రంలో పంటల సాగు పరిస్థితులను వ్యవసాయ ఉన్నతాధికారులు, వ్యవసాయ శాఖ మంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతులకు తగిన సలహాలు సూచనలందిస్తున్నారని వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి రఘునందన్ రావు తెలిపారు. ప్రస్తుతం పంటల నమదు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మధ్య తెలంగాణ జోనల్ మెదక్,సంగారెడ్డి,సిద్దిపేట, వరంగల్, హన్మకొండ,మహబూబాబాద్,జనగామ,జయశంకర్ భూపాలపల్లి,ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలను చేర్చింది. జిల్లాల వారీగా ఆగస్టు 15 వరకు ఏయే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలో వివరించింది. ఈ జోన్‌లో జూలై 31 వరకు కంది,జొన్న,కూరగాయాలు,నీటి వసతి ఉన్న చోట మొక్కజొన్న,పొద్దు తిరుగుడు తదితర పంటలు,ఆగస్టు 15 వరకు అన్ని జిల్లాల్లో కంది,పొద్దుతిరుగుడు,ఉలవలు,కూరగాయల పంటలను సాగు చేయొచ్చని తెలిపింది. ఉత్తర తెలంగాణ వ్యవసాయ జోన్‌లో ఆదిలాబాద్, కొమురంభీం అసీఫాబాద్,నిర్మల్,మంచిర్యాల, నిజామాబాద్,జగత్యాల,పెద్దపల్లి,కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాలను చేర్చింది. ఈ జోన్‌లో జిల్లా వారీగా జూలై 31 వరకు స్వల్పకాలిక మొక్క జొన్న,కంది,ఆగస్టు 15 వరకు కంది,కూరగాయాల పంట విత్తనాలను విత్తుకోవాలని సూచించింది. దక్షిణ తెలంగాణ సాగు జోన్‌లో వికారాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి,హైదరాబాద్,యదాద్రి భువనగిరి, రంగారెడ్డి,మహబూబ్‌నగర్, నల్లగొండ, సూర్యపేట,వనపర్తి,నాగర్‌కర్నూలు,జోగులాంబ గద్వాల,నారాయణపేట జిల్లాలను చేర్చింది, ఈ ప్రాంతంలో జిల్లాల వారీగా జూలై 31 వరకు కంది,ఆముదాలు,పొద్దుతిరుగుడు,మొక్కజొన్న ,కూరగాయల పంటల విత్తనాలను విత్తుకోవాలని,ఆగస్టు 15 వరకు కంది,ఆముదం, స్వల్పకాలిక కూరగాయ పంటల విత్తనాలను విత్తుకోవాలని సూచించింది. అయితే, ఆయా జిల్లాల రైతులు తమ పరిధిలోని వ్యవసాయ అధికారులను సంప్రదించి వారి నేలలకు అనువైన విత్తన రకాలను,అదనులో విత్తుకోవాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం సూచించింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:17/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 267148
2nd Prize Rs.7000/- 28786
3rd Prize Rs.3500/-
09999 11063 13374 18442 28212
47241 54105 66646 73312 76485
4th Prize Rs.200/-
2086 2345 3691 3777 3876 5068 5763
5956 9573 9647
5th Prize Rs.100/-
1893 3349 4517 4755 6015 6905 7631
9072 9121 9991
6th Prize Rs.50/-
0054 1440 3248 4783 6138 7678 8956
0124 1513 3296 4784 6140 7693 9089
0275 1514 3339 4809 6141 7758 9096
0320 1596 3371 4817 6188 7878 9160
0339 1631 3445 4850 6538 8246 9271
0343 1643 3637 4888 6626 8298 9381
0366 1763 3782 4958 6881 8418 9643
0512 1915 3904 4964 7059 8482 9727
0671 2044 4048 5098 7132 8598 9879
0855 2182 4079 5115 7206 8635 9946
0990 2462 4222 5334 7221 8713
1030 2504 4393 5428 7318 8716
1240 2727 4460 5601 7396 8724
1272 2914 4705 5958 7435 8878
1412 3049 4738 6136 7619 8904

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 521971
2nd Prize Rs.7000/- 42615
3rd Prize Rs.3500/-
03858 15553 23615 25829 48203
57023 63614 71111 71780 85963
4th Prize Rs.200/-
2992 4172 4382 4628 5650 6915 7334
8139 8630 8718
5th Prize Rs.100/-
0423 0580 0713 1828 2334 4342 4629
5360 5637 8528
6th Prize Rs.50/-
0297 1335 2840 4483 5785 7129 8178
0308 1591 3278 4514 5854 7133 8346
0388 1595 3390 4647 5899 7183 8370
0456 1607 3396 4722 5901 7208 8809
0474 1626 3442 4798 6021 7272 9093
0673 1819 3601 4808 6124 7345 9140
0730 1887 3721 4970 6167 7368 9202
0734 1984 3736 5234 6381 7486 9368
0749 2004 3832 5286 6547 7553 9565
0765 2011 3965 5340 6600 7654 9660
0781 2078 4037 5424 6670 7785
0891 2111 4101 5590 6728 7794
1042 2304 4152 5595 6763 7949
1052 2562 4279 5613 6854 8054
1079 2812 4350 5741 7111 8108

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:17/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 912357
2nd Prize Rs.7000/- 27367
3rd Prize Rs.3500/-
15019 24764 25854 26315 29483
32840 38505 39999 55573 96220
4th Prize Rs.200/-
0999 1519 3043 4090 4671 4814 6170
7958 9563 9627
5th Prize Rs.100/-
0479 0759 2169 2527 2554 2740 3506
3558 4568 6732
6th Prize Rs.50/-
0043 1066 3166 4327 5775 7242 8562
0151 1108 3196 4332 5957 7321 8729
0160 1127 3267 4360 6042 7325 8964
0229 1163 3478 4783 6086 7662 8968
0309 1173 3499 4908 6393 7923 9263
0314 1321 3514 4955 6513 8018 9347
0408 1474 3555 5009 6520 8027 9415
0500 1494 3803 5011 6533 8069 9475
0698 1509 3806 5179 6706 8122 9583
0786 1667 3830 5180 6823 8178 9674
0870 1672 3887 5189 6948 8213
0879 2120 3989 5367 7082 8381
0885 2797 4248 5539 7126 8425
0920 2882 4287 5653 7135 8520
1002 3039 4318 5708 7207 8558

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 532423
2nd Prize Rs.7000/- 40082
3rd Prize Rs.3500/-
10630 24170 24588 31538 34385
36833 48640 51854 58386 98044
4th Prize Rs.200/-
0180 0615 1937 2441 2606 3815 5463
6376 7525 7939
5th Prize Rs.100/-
0022 0963 3118 5025 5573 6085 6506
8630 9315 9687
6th Prize Rs.50/-
0116 2075 3589 5069 6530 7644 9167
0400 2184 3642 5118 6620 7840 9185
0448 2209 3974 5152 6777 7913 9514
0626 2216 3980 5230 6909 8169 9552
0832 2218 3990 5332 7037 8368 9633
1032 2336 4040 5448 7104 8409 9646
1678 2359 4047 5567 7168 8551 9896
1819 2670 4405 5873 7211 8580 9932
1838 2832 4413 5876 7247 8686 9963
1869 2865 4455 5880 7402 8848 9988
1886 2896 4512 5962 7471 8858
1935 3117 4515 6028 7516 8946
1936 3140 4896 6123 7524 8948
2031 3346 4952 6187 7526 8991
2045 3458 4993 6294 7633 9064

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:17/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 485139
2nd Prize Rs.7000/- 49743
3rd Prize Rs.3500/-
31051 31665 55878 61475 66258
73537 76924 84224 96822 99414
4th Prize Rs.200/-
0017 1201 1510 2824 3300 7558 7850
8674 9435 9646
5th Prize Rs.100/-
2101 2547 2965 3296 3836 4122 4715
5073 8150 9901
6th Prize Rs.50/-
0016 1778 3047 4804 6262 7578 8971
0075 1796 3077 4882 6290 7594 9107
0442 2047 3081 4905 6330 7634 9240
0470 2072 3237 4955 6453 7637 9311
0519 2259 3399 5094 6521 7651 9318
0617 2320 3437 5212 6530 7664 9358
0648 2387 3472 5362 6831 7861 9375
0680 2403 3523 5469 6943 8308 9628
0784 2507 3570 5554 7083 8434 9873
0977 2553 3763 5790 7179 8505 9940
1033 2561 3806 5791 7265 8511
1039 2605 3850 5817 7370 8591
1405 2633 4001 5881 7403 8593
1407 2639 4092 5885 7491 8634
1472 2948 4134 5922 7492 8637

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 415856
2nd Prize Rs.7000/- 72626
3rd Prize Rs.3500/-
06371 09367 23904 44041 52433
71689 76171 77377 84873 93318
4th Prize Rs.200/-
1756 2116 2727 2885 3747 4047 4636
4945 6054 7854
5th Prize Rs.100/-
0691 1701 4501 5166 5247 5698 5842
6451 7009 8064
6th Prize Rs.50/-
0003 1818 3387 5334 6429 7929 8996
0040 2055 3825 5374 6538 7974 9007
0106 2072 3868 5462 6560 8125 9358
0427 2267 3913 5466 6578 8291 9387
0477 2329 4245 5590 6611 8322 9412
0584 2442 4343 5756 6638 8344 9554
0964 2550 4484 5773 6706 8436 9731
1179 2565 4548 5825 6853 8498 9745
1182 2877 4566 5930 6866 8499 9866
1183 2897 4594 5946 6969 8535 9989
1229 2959 4714 6060 7004 8647
1282 3006 4977 6209 7036 8678
1337 3058 5100 6343 7349 8756
1631 3263 5181 6374 7713 8787
1769 3303 5256 6380 7846 8812

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:17/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 385683
2nd Prize Rs.7000/- 55060
3rd Prize Rs.3500/-
06893 08759 26434 32855 34051
50249 57846 68754 77403 86811
4th Prize Rs.200/-
0647 2684 2975 3755 4332 6152 6448
6942 8744 9241
5th Prize Rs.100/-
0364 0388 0710 0741 4416 5218 5609
5917 7717 7842
6th Prize Rs.50/-
0041 1848 3199 4322 6070 7383 9385
0165 1986 3210 4434 6093 7393 9405
0170 2176 3431 4607 6243 7402 9536
0270 2186 3550 4897 6440 7882 9549
0383 2208 3700 5043 6478 7902 9621
0424 2218 3726 5061 6483 7966 9743
0648 2313 3727 5102 6499 7982 9833
0816 2386 3934 5202 6533 7996 9866
1008 2629 4040 5385 6536 8105 9921
1073 2680 4056 5421 6615 8255 9942
1160 2733 4083 5542 6616 8606
1377 2740 4127 5731 7000 8662
1640 2884 4150 5945 7004 8767
1736 2888 4179 5974 7157 8919
1803 3170 4202 6023 7279 8937

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 434970
2nd Prize Rs.7000/- 10672
3rd Prize Rs.3500/-
07723 13939 30088 66736 67177
70060 78997 89308 93626 99720
4th Prize Rs.200/-
1596 1813 2130 2149 2351 4040 5002
7478 7888 8099
5th Prize Rs.100/-
1506 1671 3374 3392 4592 6005 7730
7828 8092 8925
6th Prize Rs.50/-
0004 1478 2583 4677 6279 7756 8966
0032 1679 2622 4952 6352 7935 9007
0194 1727 2918 5192 6354 7940 9191
0276 1779 2923 5211 6400 8071 9636
0539 1787 2947 5262 6436 8141 9655
0594 1864 3073 5356 6469 8204 9693
0612 1954 3411 5372 6516 8528 9731
0635 2097 3512 5498 6543 8530 9908
0647 2105 3540 5695 6793 8595 9911
0902 2176 3559 5757 6900 8609 9956
0994 2299 3571 5809 7220 8738
1100 2392 3950 5814 7381 8739
1368 2431 4092 5851 7435 8784
1383 2491 4474 6031 7495 8837
1404 2513 4623 6148 7750 8956

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:17/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 843839
2nd Prize Rs.7000/- 33183
3rd Prize Rs.3500/-
08154 08406 20342 31068 48855
52974 58189 58642 70508 90634
4th Prize Rs.200/-
1025 1314 1607 3799 4503 5604 8393
9056 9534 9634
5th Prize Rs.100/-
0060 0666 1709 1732 1968 2625 6788
7980 8394 9221
6th Prize Rs.50/-
0029 1126 2554 4762 5859 7204 8634
0047 1138 2636 4837 6020 7263 8797
0064 1186 2652 4910 6178 7365 8810
0153 1283 3070 4931 6188 7461 9200
0167 1368 3083 4989 6196 7560 9354
0209 1381 3104 5081 6237 7598 9417
0290 1670 3173 5140 6256 7601 9511
0332 1867 3209 5196 6431 7689 9739
0390 1901 3436 5329 6461 7705 9837
0418 1943 3450 5397 6537 7757 9958
0435 2104 3893 5544 6617 7773
0482 2134 3959 5653 7005 8280
0556 2209 4119 5681 7107 8332
0910 2357 4212 5736 7156 8385
0985 2373 4454 5740 7199 8545

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 556717
2nd Prize Rs.7000/- 48582
3rd Prize Rs.3500/-
19640 26500 32286 32362 35463
43468 58294 59846 72077 82161
4th Prize Rs.200/-
1823 2868 3550 4549 5124 5681 5993
7717 8566 9146
5th Prize Rs.100/-
0360 0853 1423 3043 3101 3173 4173
4266 5504 5849
6th Prize Rs.50/-
0057 1505 3619 5514 7383 8374 9561
0084 1646 3680 5938 7485 8431 9578
0157 1903 3730 5956 7564 8446 9609
0176 2143 3764 5981 7584 8536 9664
0256 2156 3859 6072 7682 8649 9713
0367 2375 3879 6244 7695 8709 9766
0780 2431 3979 6254 8007 8764 9813
1047 2489 4101 6340 8045 8824 9884
1122 2739 4319 6455 8051 8880 9962
1134 2778 4404 6561 8080 9078 9982
1234 2969 4650 6909 8103 9255
1242 3115 4714 7015 8173 9336
1430 3231 4912 7121 8233 9363
1437 3389 5366 7266 8243 9464
1450 3602 5383 7356 8253 9499

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:17/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 831844
2nd Prize Rs.7000/- 86312
3rd Prize Rs.3500/-
18639 31342 42129 42543 53629
64818 75207 75749 86906 97449
4th Prize Rs.200/-
0566 0987 2911 3448 3565 5171 5489
6434 7727 8346
5th Prize Rs.100/-
0425 1073 2686 2981 3472 6152 8857
8869 8998 9089
6th Prize Rs.50/-
0115 1453 2876 4933 6295 6974 9106
0151 1668 3037 4982 6301 7136 9185
0389 1688 3041 5048 6384 7146 9321
0479 1718 3381 5086 6438 7171 9348
0496 1966 3406 5128 6519 7476 9354
0513 2015 3407 5393 6646 7546 9628
0567 2236 3794 5465 6667 7555 9721
0757 2340 3886 5550 6677 7579 9758
0878 2521 3906 5574 6681 7788 9872
0905 2631 3962 5575 6693 8027 9929
0911 2705 4089 5636 6703 8088
1005 2712 4209 5664 6711 8745
1148 2720 4417 5737 6818 8770
1240 2795 4505 5885 6901 8822
1435 2841 4732 5913 6952 9075

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 728305
2nd Prize Rs.7000/- 39359
3rd Prize Rs.3500/-
17109 28752 39721 41125 52718
63136 74557 85511 96418 96758
4th Prize Rs.200/-
0511 0761 0775 1588 2965 3757 6867
6985 7130 7999
5th Prize Rs.100/-
0755 1053 2007 5423 6398 6668 7769
7837 8604 9261
6th Prize Rs.50/-
0229 1971 3654 5810 6814 8152 8892
0295 2019 3655 5921 6893 8262 9019
0422 2064 3838 5961 7004 8343 9231
0582 2140 4071 5994 7058 8365 9242
0695 2259 4149 5996 7097 8379 9340
0721 2312 4226 6087 7100 8383 9422
0850 2492 4232 6092 7152 8437 9452
0980 2513 4448 6246 7184 8514 9651
1046 2543 4558 6249 7331 8545 9680
1132 2596 4790 6334 7359 8569 9727
1146 2721 4836 6545 7443 8600
1220 2840 5083 6569 7490 8670
1348 3064 5089 6654 7598 8703
1473 3112 5191 6784 7624 8704
1572 3501 5480 6787 7824 8721

# ఎన్డీయేను ఓడిస్తాం

>> ప్రాధాన్యతను సంతరించుకుంది. నిరుద్యోగం, ఉమ్మడి శిక్షాస్మృతి, మణిపూర్ హింస, వంటి అంశాలపై చర్చించడంతోపాటు 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించడం ఏకైక లక్ష్యంగా ఈ భేటీ జరుగుతోంది. గడచిన రెండునెలల్లో రెండోసారి విపక్ష కూటమి సమావేశం అవుతోంది. ఎన్డీయే ఓటమి కర్ణాటకనుంచే ప్రారంభం అవుతున్నదని ఈసందర్భంగా కర్ణాటక సీఎం, డిప్యూటి సిఎంలు పేర్కొనడం సమావేశానికి వచ్చిన నేతల్లో జోష్ నింపింది. బీహార్ సిఎం నితీష్‌కుమార్, ఆర్జేడీ నేత లాలూప్రసాద్‌యాదవ్, హిమాచల్‌సిఎం, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్, బెంగాల్‌సిఎం మమతా బెనర్జీ ఇతర ముఖ్యనేతలందరూ పాల్గొన్నారు. అలాగే జమ్ముకాశ్మీర్‌నుంచి ముగ్గరు మాజీ సీఎంలుసైతం సదస్సులో పాలుపంచుకున్నారు. ఎఐసిసి ప్రస్తుత అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేతోపాటు బీహార్‌డిప్యూటిసిఎం తేజస్వియాదవ్, పంజాబ్ సిఎం భగవంత్‌మాన్,జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్; మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరే, యుపి మాజీ సిఎం అఃలేష్ యాదవ్, సిపిఐ ప్రధాన కార్యదర్శి డిరాజా తదితరులు పాల్గొన్నారు. తొలిసమావేశానికి హాజరయి విపక్ష కూటమికి పలుసూచనలు చేసిన ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ తొలిరోజు సమావేశానికి రాలేదు. అయితే రెండోరోజు సమావేశంలో పాల్గొంటారని ఎఐసిసి వ్యవహారాల ఇన్‌ఛార్జి వేణుగోపాల్ చెప్పారు. ఇలాంటి సమావేశాలు మరిన్ని జరుగుతాయని సీట్ల పంపకం, కేటాయింపు, సమిష్టి ఉమ్మడి కార్యాచరణ, బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారంచేయడం వంటి వాటిపై ఏకాభిప్రాయానికి వచ్చే కృషిజరుగుతుందన్నారు. బెంగళూరుకువచ్చిన నాయకులందరికీ ముందు ప్రత్యేక విందును ఏర్పాటుచేసారు కర్ణాటక నేతలు. ఈసందర్భంగానే సీఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ కర్ణాటకనుంచే బిజెపి పతనం ప్రారంభం అయిందని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచే సమస్యేలేదంటూ ఢంకా బజాయించి చెప్పారు. ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా మాట్లాడుతూ భావసారూప్యత కలిగిన రాజకీయ పార్టీలన్నీ ఏకం కావడంతో ఇక ముందుముందు బిజెపికి నిద్రలేని రాత్రులే మిగులుతాయని వ్యాఖ్యానించారు. మంగళవారం రెండోరోజు సమావేశం ఉదయం 11 గంటలకే ప్రారంభం అవుతుంది. లోక్‌సభ మెజార్టీ స్థానాల్లో కామన్ విపక్ష అభ్యర్థులను పోటీకి దింపాలన్న ప్రతిపాదనతోపాటు కనీస ఉమ్మడి ప్రణాళిక ముసాయిదాకు ఒక కమిటీని ఏర్పాటుచేయడం, 2024 సార్వత్రిక ఎన్నికలకు విపక్ష కూటమి ప్రధాన అజెండా రూపకల్పన,రాష్ట్రాలవారీగా సీట్ల పంపకాలు, ఇవిఎంలు, ఎన్నికల సంస్కరణలు, అలయన్స్ అధ్యక్షుడు లేదా చీఫ్ పదవికి విపక్షనేతలు ఒక అభ్యర్థిని సూచించడం వంటివి ప్రధాన అజెండాగా నిలిచాయి. సదస్సు ప్రారంభం రోజు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ 40 మందిపార్టీల మద్దతు ఉందని ప్రకటించుకుంటున్న ఎన్‌డిఎ అభ్యర్థి ప్రధానిమోడీకి భయంపట్టుకుందని, 40 పార్టీల వివరాలు చెప్పాలని పేర్కొన్నారు. గతంలో విపక్షకూటమిపై విమర్శలు చేసిన బిజెపికి ప్రధానికి ఇపుడు ఓటమి భయం పట్టుకుందని, అందుకే హడావిడిగా సమావేశం ఏర్పాటుచేసుకున్నారని చెప్పారు. రెండోవిడత విపక్ష కూటమి సమావేశానికి హాజరైన నాయకులంతా కూడా బిజెపి, ఎన్డీయే వైఖరిని దుయ్యబడుతూ మాట్లాడారు. రెండోరోజు జరిగే సమావేశంలోనే కచ్చితమైన అజెండాను రూపొందించడంతోపాటు పార్టీ భవిష్యత్‌కార్యాచరణను కూడా నిర్ణయిస్తారని పలువురు నాయకులు వెల్లడించారు.

# 'బుల్స్' నుంచి వెయ్యి కోట్లు మింగేశారు..

>> చెబుతున్నారు కానీ జనవరి 30న సిఎండి ప్రభాకర్‌రావు కేవలం సింగిల్ ఫేజ్ మాత్రమే 24గంటలు సరఫరా చేస్తున్నామని తెలిపారని గుర్తుచేశారు. ఈ రోజు కూడా ఇరువైనాలుగు గంటల కరెంటుపై విలేఖరులు ప్రశ్నించగా సమాధానం చెప్ప కుండా ప్రభాకర్‌రావు వెళ్ళారని ఇరువైనాలుగు గంటలు ఇవ్వడంలేదని సిఎండి ఒప్పుకున్నారని రేవంత్ భాష్యం చెప్పారు. ఇరువైనాలుగు గంటల కరెంటుకు16 వేల కోట్ల రూపాయల ఖర్చు చూపుతున్నారనిఅందులో 8వేలకోట్లు దోచుకుం టున్నారని ఆయన వివరించారు. ఈ విషయం అంటేనే కెటిఆర్ కల్లుతాగిన కోతివలే గెంతులు వేస్తున్నాడని దుయ్యబట్టారు. రైతువేదికపై చర్చ పెట్టాలని కెటిఆర్ పిలుపు ఇచ్చావు కదా నీవు ఏ రైతువేదిక వద్దకు వస్తావు నేను చర్చకు రడీ అని రేవంత్ సవాల్ విసిరినారు. సిరిసిల్ల, చింతమడక,గజ్వేల్ రైతువేదికలో ఎద్దైనా వస్తానని ఆయన అన్నారు. 24గంటల కరెంటు అంశంపై ఆధారాలతో చర్చిద్దాం, కేంద్రం తక్కువ ధరకే విద్యుత్ అందిస్తామని చెప్పినా థర్మల్ విద్యుత్ ను కెసిఆర్ తెరపైకి తెచ్చారని ఆయన విమర్శించారు. దేశఅవసరాలకు మించి విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యంను కాంగ్రెస్ పెంచింది. కెటిపిసి 2015లో 800మెగావాట్లా విద్యుత్ ఉత్పత్తికి రూ.5280 కోట్లకు టెండర్ పిలిచారు. ఉత్తరాఖండ్ 2400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి 14వేల కోట్లకు టెండర్ పిలిచింది. ఒక మెగావాట్ 5కోట్ల 50లక్షలకు ఉత్పత్తి చేయవచ్చని బిహెచ్‌ఇఎల్ టెండర్ దక్కించుకుంది. ఎన్టీపిసి 1600మెగావాట్ల ఉత్పత్తికి రూ. 10997కోట్లకు టెండర్ పిలిచారు. 6కోట్ల 80లక్షల రూపాయలు ఒక మెగావాట్ ఉత్పత్తి చేసేలా టెండర్ వేసింది. సూపర్ క్రిటికల్ టెక్నాలోజి ద్వారా థర్మల్ విద్యుత్ ఉత్పత్తి చేయాలని 2011-12లో చట్టం తెచ్చింది. అయితే గుజరాత్ ఇండియా బుల్స్ వద్ద వెయ్యికోట్ల లంచం తీసుకొని 7,290 కోట్లకు బిహెచ్ఇఎల్‌కు కాంట్రాక్టును అప్పగించారని ఆయన పేర్కొన్నారు. 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ ప్రాజెక్టుకు టెండర్ విలువను పెంచి ఒక మెగావాట్‌కు రూ.9కోట్ల70లక్షలు ఖర్చుచేశారని రేవంత్ ఆరోపించారు. కెసిఆర్ అవినీతి దాహం వల్ల కెటిపిసికి 945 కోట్లు, భద్రాద్రికి 4,538కోట్లు , యాదాద్రికి 9384కోట్లు మొత్తంగా 14వేల కోట్లకు పైగా నష్టం జరిగిందని రేవంత్ ఆవేదన చెందారు. మూడు ప్రాజెక్టులకు కలిపి 45730 కోట్ల టెండర్ పిలువగా అందులో 30శాతం కమీషన్ కొట్టేశారని ఆరోపించారు. టెండర్లలో 15వేల కోట్ల రూపాయలు నొక్కేసిన దొంగ కెసిఆర్ అని ఆయన అన్నారు. బిహెచ్ఇఎల్ నుంచి అనుయాయులకు పనులు అప్పగించుకున్నాడని ఆయన అన్నారు. కాంగ్రెస్‌ది జలయజ్ఞం బిఆర్‌ఎస్‌ది ధనయజ్ఞం అని ఆయన ఎద్దేవాచేశారు. మూడోసారి అధికారంలోకి వస్తామనే ధీమా వుంటే సిట్టింగ్‌లందరికి సీట్లుఇవ్వాలని రేవంత్ సవాల్ చేశారు. గజ్వేల్ నుంచి కెసిఆర్ పోటిచేయాలనని డిమాండ్ చేశారు. రాహూల్ గాంధీకి క్లబ్బులు పబ్బులు తెలియదని వ్యాఖానించిన కెటిఆర్‌కు దుడ్లు, బుడ్లు, బెడ్లు తప్ప కెటిఆర్‌కు వ్యవసాయం తెలియదని రేవంత్ అవహేళన చేశారు. పగలు రాత్రికి తేడా తెలియని నీవు రాహూల్‌ను విమర్శించడం తగదని ఆయన హెచ్చరించారు.



సోమవారం లండన్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎన్నారైలు

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లండన్‌లో ఘనస్వాగతం

## అట్టహాసంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం

### తొమ్మిదేళ్లలో మోడీ సర్కార్ చేసిన కార్యక్రమాలను వివరించిన కేంద్ర మంత్రి

**హైదరాబాద్, జూలై 17 ప్రభాతవార్త:** న్యూయార్క్ పర్యటన ముగించుకుని లండన్ హీత్రూ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఘన స్వాగతంలభించింది. ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బిజెపి యుకే విభాగం ఆధ్వర్యంలో విమానశ్రయంలో సంప్రదాయపద్దతిలో స్వాగతకార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని దీప ప్రజ్వలనచేసి కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా కేంత్ర మంత్రి మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్లలో మోడీ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. విదేశాల్లో ఉంటున్న భాం తీయుల ఆకాంక్షలను పూర్తిచేయడం, విదేశాల్లో వారికి సరైనగౌరవం లభించేలా మోడీసర్కార్ తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం పలువురు యువతీ, యువకులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సంస్కృతి సెంటర్ ఫర్ కల్చరల్ ఎక్సలెన్స్ విద్యార్థులు చేసిన ప్రత్యేక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బిజెపి యుకే విభాగం అధ్యక్షులు కులదీప్ షెకావత్, ప్రధాన కార్యదర్శి సురేష్ మంగళగిరితో పాటు పలువురు పాల్గొన్నారు.

# వారం - వర్జ్యం

18-7-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, శార్తి పుష్యమి
పాడ్యమి రా.11-57; పుష్యమి పూర్తి
వర్జ్యం మ.01-12 ల 02-57
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

# వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృషభం:** గౌరవ మర్యాదలు లభిస్తాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. రుణాలు తీరుస్తారు.

**సింహం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలు. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**కన్య:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. చిరకాల కోరిక తీరుతుంది.

**వృశ్చికం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. శారీరక, మానసిక వత్తిడి ఉంటుంది.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**కుంభం:** ఉద్యోగులకు బాగుంటుంది. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**మీనం:** అనుకోని వార్తలు వింటారు. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

- **పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# జనసేనతో బిజెపి పొత్తు: లక్ష్మణ్

**రేణిగుంట, జూలై 17 ప్రభాతవార్త:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ జనసేనతో పొత్తు పెట్టుకుంటుందని బీజేపీ జాతీయ ఓబీసీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు బీజేపీ ఎన్నికల కమిటీ సభ్యులు డా. కె.లక్ష్మణ్ అన్నారు. తిరుపతి పర్యటనలో భాగంగా సోమవారం రేణిగుంట చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో కాషాయదళం ఘనంగా స్వాగతం పలికింది. పలువురు బీజేపీ నేతలు ఆయనకు పూలమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. విమనాశ్రయ పోర్టు కోలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ జనసేనతో పొత్తు పెట్టుకుంటుందన్నారు. బీజేపీ పార్టీని దక్షిణాది రాష్ట్రాల్లో బలోపేతం చేయడానికి ప్రధాన మంత్రి మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారు. అందులో భాగంగా సంస్థాగత మార్పుల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులను మార్చిందన్నారు. అటు తెలంగాణలో ఒంటరిగా ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేనతో కలసి పాగా వేయడానికి కృషి చేస్తున్నానన్నారు. మహా సన సంపర్క్ అభియాన్ పథకంలో భాగంగా గత 9 సంవత్సరాల బీజేపీ పాలనలోని అభివృద్ధిని గ్రామ గ్రామాల్లో తెలియజేస్తామన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని గెలిపించకపోయినా మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం టీం ఇండియాలో భాగంగా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు.కుల, కుటుంబ, ప్రాంతీయ రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. తెలుగుదేశం పార్టీతో పొత్తు ఉండదా అని ప్రభాతవార్త ప్రతినిధి ప్రశ్నించగా సమాధానాన్ని సున్నితంగా దాటవేశారు. అన్ని పార్టీలు అంగీకరిస్తే జెమిలి ఎన్నికలు నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీని వల్ల ఎన్నికల ఖర్చు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు కోలా ఆనందకుమార్, సామంచి శ్రీనివాస్, బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు బీడీ బాలాజీ, బీజేపీ నేతలు జయరాం, వరప్రసాద్, గురవయ్య యాదవ్, నవీన్, మణి, వాసు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఎన్టీయే సమావేశానికి 38 పార్టీలు: జెపి నడ్డా

**న్యూఢిల్లీ,జులై 17:** ఎన్టీయే ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న 18వ తేదీ సమావేశానికి మొత్తం 38 పార్టీలు హాజరవుతున్నాయని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా చెప్పారు. ఏడాదిలోపే లోక్‌సభ ఎన్నికలకు వెళుతున్నందున ప్రధాని మోడీ మరోసారి ఈ ఎన్నికల్లో గెలిచేవిధంగా వ్యూహాలను అమలుచేస్తున్నారు.ఎన్టీయే కీలక సమావేశంలో నడ్డాతోపాటే ప్రధాని మోడీ కూడా పాల్గొంటారు. ఇందుకోసం అన్ని వర్గాల సమతుల్యతకోసం మొత్తం అన్ని పార్టీలను కూడా సమావేశానికి ఆహ్వానించారు.మోడీతోనే నేరుగా ఈపార్టీల నాయకులు భేటీ అవుతారు. బిజెపి చీఫ్ నడ్డా సోమవారం పాత్రికేయులతోమాట్లాడుతూ ఎన్డీయే గడచిన తొమ్మిదేళ్లలో ఎంతో వృద్ధిని సాధించిందని చెప్పారు. ప్రధానిమోడీ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలను అన్నివర్గాలు ఆదరిస్తున్నాయని చెప్పారు. ఈ వారాంతంలోనే ఎస్‌బిఎస్‌పి అధినేత సుహేల్‌దేవ్ భారతీయ సమాజ్‌పార్టీ అధినేత రాజ్‌భర్ తాను ఎన్డీయేలో చేరుతున్నట్లుప్రకటించారు. ఎస్సీఎస్టీబిసి వర్గాలను కలుపుకునిపోయే క్రమంలోనే రాజ్‌భర్‌కు ఆహ్వానం పలికినట్లు తెలిపారు.

# ప్రాస కోసం మంత్రి కెటిఆర్ వృథా ప్రయాస

- 'ఎడ్లు - వడ్లు' వ్యాఖ్యలపై రేవంత్ కౌంటర్
- రాహుల్‌ను విమర్శించే స్థాయి కెటిఆర్‌కు ఉందా?

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త :** ఎడ్లు -వడ్లు అని ప్రాసకోసం పాకులాడే గాడిదకేం తెలుసు గంధపు చెక్కల వాసన అని కెటిఆర్‌ను ఉద్దేశించి టిపిసిసి అధ్యక్షుడు ఘాటైన విమర్శలు చేశారు. ట్విట్టర్ వేదికగా రాహుల్‌గాంధీ పై కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రచార కమిటి కో చైర్మన్ మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విడివిడిగా కౌంటర్ ఇచ్చారు. వ్యవసాయమంటే అమెరికాలో అంట్లు తోమడం కాదు డ్రామారావు అంటూ రేవంతర్‌రెడ్డి ఎద్దేవాచేశారు. రాహుల్‌గాంధీ మహిళా కూలీలతో కలిసి నాట్లు వేసిన ఫోటోలను పంచుకున్న రేవంత్‌రెడ్డి ఎవుసం అంటే జుబ్లీహిల్స్ గెస్ట్‌హౌజ్‌లో సేదతీరడం కాదని కెటిఆర్‌ను ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. అలాగే సినిమా వాళ్ళతో పార్టీలు చేసుకోవడం కాదని ట్వీట్ చేశారు. వ్యవసాయమంటే మట్టిమనుషుల పరిమళం... అని మట్టి మనుషుల ప్రేమ అంటూ రేవంత్ ట్విట్ చేశారు. ఈక్రమంలోనే ఎడ్లూ వడ్లు అనిప్రాసకోసంపాకులాడే గాడిదకేం తెలుసు గంధపు చెక్కల వాసన అంటూ ధ్వజం ఎత్తారు. విద్యుత్ పై బిఆర్ఎస్ మాటలను ప్రజలు విశ్వసించడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఓ మాయల మరాఠీ అని కాంగ్రెస్ ప్రచార కమిటి కో చైర్మన్ మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. సోమవారం ట్విట్టర్ వేదిక స్పందించిన శ్రీనివాసరెడ్డి "ఉచిత విద్యుత్ పై పేటెంట్ రైట్ కేవలం కాంగ్రెస్‌కే ఉందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉచిత విద్యుత్ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందన్నారు. రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలను వక్రీకరించి పబ్బం గడుపుకోవాలని కేటీఆర్ చూస్తున్నారన్నారు". కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీపై మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు అర్ధరహితమని ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివసారెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీపై కెటిఆర్ వ్యాఖ్యలు అర్ధరహితమన్నారు. రాహుల్ గాంధీపై విమర్శలు చేసే స్థాయి కెటిఆర్‌కు లేదన్నారు. రాహుల్ గాంధీని అనే ముందు కేటీఆర్ కు వ్యవసాయం గురించి ఏం తెలుసో చెప్పాలని శ్రీనివాసరెడ్డి కోరారు. ఒక వేలు రాహుల్‌గాంధీ వైపు చూపిస్తే నాలుగు వేళ్ళు మీ వైపు చూపుతున్నాయని తెలుసుకోవాలని పొంగులేటి హితవు పలికారు. రాహుల్ గాంధీపై విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయని పొంగులేటి అన్నారు. రాహుల్ గాంధీకి అపారమైన విషయ పరిజ్ఞానం ఉందని భారత్ జోడో పాదయాత్రలో భాగంగా దేశంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకున్నారన్నారు. మీఫామ్ హౌజ్‌లో కాప్సి కమ్ పంటకు కోట్లు సంపాదించామని చెప్పిన మీరు మరి రాష్ట్రంలో రైతులకు ఆ ఫార్ములా ఏంటనేది ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. రాహుల్‌పై విమర్శలుచేసే కెటిఆర్ ఏనాడైనా పాదయాత్ర చేశాడా అని శ్రీనివాసరెడ్డి నిలదీశారు. మీకు అధికారం మంత్రి పదవి సోనియాగాంధీ పెట్టిన బిక్ష అని పొంగులేటి అన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్‌పై భద్రాచలం పోలీస్‌స్టేషన్‌లో

# ఎమ్మెల్యే వీరయ్య ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదును అందజేస్తున్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానాన్ని, భద్రాచలం డివిజన్‌లోని ముంపు ప్రాంత ప్రజలను ఉత్తుత్తి హామీలతో మోసం చేశారని, స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రిపై భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య స్థానిక పోలీసు స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం ముఖ్యమంత్రి హోదాలో శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణానికి వచ్చిన సమయంలో రూ.100కోట్లతో రామాలయ అభివృద్ధిని చేస్తానని అదేవిధంగా పట్టణంలోని అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీ 8 సంవత్సరాలు పూర్తయినా అమలు కాలేదు. అట్టి హామీ అమలు చేయకపోగా గత సంవత్సరం జూలై నెలలో సంభవించిన వరద ముంపు ప్రాంతాలలో పర్యటించిన ముఖ్యమంత్రి భద్రాచలం చేరుకుని అధికారులతో నివేదికలు తెప్పించుకుని ముంపు ప్రాంత వాసులకు ముంపు నుండి పూర్తి విముక్తి కల్పిస్తానని రూ.1000 కోట్ల ప్రత్యేక నిధులతో ఎత్తైన ప్రదేశంలో ఇండ్లు నిర్మించి ముంపు కాలనీ వాసులకు పునరావాసం కల్పిస్తానని హామీ ఇచ్చారు.

ఈ విధంగా ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడమే కాక విభజన అనంతరం ఉనికిని కోల్పోయి అనేక సమస్యలతో సతమతం అవుతున్న భద్రాచలంను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌పై భద్రాచలం స్టేషన్‌లో స్టేషన్ హౌస్ అధికారికి లిఖిత పూర్వకమైన ఫిర్యాదు చేయుటకు పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. స్టేషన్ హౌస్ అధికారి అందుబాటులో లేకపోవడంతో సబ్ ఇన్స్‌పెక్టర్ మధుప్రసాద్‌కు ఫిర్యాదును అందజేశారు. ఎమ్మెల్యే వీరయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు డా.తెల్లం వెంకట్రావు, బుడగం శ్రీనివాస్, సరెళ్ళ నరేష్, సతీష్, కురిచేటి శ్రీనివాస్, బంధం శ్రీను, చింతిర్యాల రవికుమార్, బోగాల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చికోటి ప్రవీణ్, ముగ్గురు ప్రైవేటు సిబ్బందిపై చీటింగ్ కేసు


- చికోటిని ఎ-1గా చేర్చిన దక్షిణ మండలం పోలీసులు

**హైదరాబాద్ (చాంద్రాయణగుట్ట), జులై 17, ప్రభాతవార్త:** క్యాసినో వ్యవహారంలో సంచలనం సృష్టించిన చికోటి ప్రవీణ్, అతని ప్రైవేటు భద్రతా సిబ్బందిపై ఫోర్జరీ, ఆర్మ్స్ యాక్టు కింద చీటింగ్ కేసు నమోదు అయింది. చీకోటి ప్రవీణ్‌ను ఏ1గా చేర్చి కేసు నమోదు చేశారు. ఆదివారం పాతబస్తీ లాల్‌దర్వాజ బోనాల పండుగ సందర్భంగా సింహవాహిణి అమ్మవారి దర్శనం కోసం ఆలయం వద్దకు అనుమతి లేకుండా ఆయుధాలు కలిగిన ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బందితో గన్‌లతో వచ్చిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు గన్‌లను స్వాధీనం చేసుకొని విచారణ చేసి ఫోర్జరీ డాక్యుమెంట్స్‌తో గన్‌లను వాడుతున్నట్లు గుర్తించారు. ఈ కేసులో చీకోటి ప్రవీణ్‌ను ఏ1గా చేర్చుతూ ముగ్గురు ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది సుందర్ నాయక్ ఏ2, రమేష్ గౌడ్ ఏ3, రాకేష్ కుమార్ ఏ4గా, ఛత్రినాక, టాస్క్‌ఫోర్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురు సెక్యూరిటీ సిబ్బంది పోలీసుల అదుపులో తీసుకొని రిమాండుకు తరలించారు.

## పాలమూరు డాక్టర్‌కు రాష్ట్రపతి పురస్కారం

### సమాజసేవకు గుర్తింపుగా బంగారు పతకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 17:** మూడు దశాబ్దాలుగా చేస్తున్న సమాజ సేవకు గుర్తింపుగా తెలుగు డాక్టర్‌ను రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం వరించింది. సోమవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన వార్షిక సమావేశానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి మన్సూక్ మాండవీయగా, తెలంగాణ గవర్నర్ తమిళిసై, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు 9 రాష్ట్రాల గవర్నర్లు పాల్గొన్నారు. వారందరి సమక్షంలో పాలమూరుకు చెందిన డాక్టర్ ఎ.నటరాజు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నారు. దేశ వ్యాప్తంగా రెడ్‌క్రాస్ సొసైటీ తరఫున ఇద్దరికి మాత్రమే బంగారు పతకం వరించగా... అందులో నటరాజు ఒకరు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ము మాట్లాడుతూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వందేళ్లకు పైగా సేవలందిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్‌కు చెందిన నటరాజుకు స్వాతంత్ర్య సమర నేపథ్యం ఉంది. 32 ఏళ్లుగా సమాజ సేవ చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 1990 నుంచి రెడ్‌క్రాస్ సొసైటీ పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తోంది. గతంలో పాలమూరు మాజీ కలెక్టర్ అనంత రాములు ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ కమిటీలో ఆయన రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఉన్నారు. ఆ తర్వాత 2002లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు కొత్తగా బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి గవర్నర్ రంగరాజన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది పదివేల బ్లడ్ యూనిట్స్ కలెక్షన్ చేయించి రాష్ట్రంలోని మున్సిపాలిటీన్నింటిలోనూ నెంబన్ వన్ స్థానాన్ని సొంతం చేసుకుని నేటికీ ఆ స్థానాన్ని నటరాజు నిలబెడుతూ వచ్చారు. 2005లో సన్నిధి పేరుతో ఓ అనాథ శరణాలయం ఏర్పాటు చేసి నేటికీ ఎంతో మందికి సేవ చేస్తున్నారు.



ఓఆర్ఆర్ ప్రమాదంలో బొల్లోరా వాహనం దెబ్బతిన్న దృశ్యం

## శామీర్‌పేట ఓఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదం

### ముగ్గురు అక్కడికక్కడే మృతి.. మరో ముగ్గురికి తీవ్రగాయాలు

### లారీ అతివేగంతో వెళ్తూ డివైడర్‌ను ఢీకొట్టి ఎగిరి బొలెరో కారును, టాటాఏస్‌ను ఢీకొన్న వైనం

**శామీర్‌పేట, జులై 17, ప్రభాతవార్త:** శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డు (ఓఆర్ఆర్)పై ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో అక్కడికక్కడే ముగ్గురు దుర్మరణం చెందారు. సోమవారం ఉదయం 7.20గంటల సమయంలో శామీర్‌పేట ఓఆర్ఆర్‌పై ఈ రోడ్డు ప్రమాద సంఘటన జరిగింది. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట లియోనియా సమీపంలో ఓఆర్ఆర్‌పై ఈ ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న శామీర్‌పేట పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. లారీ అతివేగంగ వెళ్తూ మరో రెండు వాహనాలను ఢీకొనటంతో ఔటర్ రింగురోడ్డుపై ఘోరరోడ్డు ప్రమాదం జరిగి అందరిని కలవరపర్చింది. ఈ సంఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందటం ఆ మృతదేహాలు పడి ఉండటంతో ఓఆర్ఆర్‌పై వెళుతున్న వాహనదారులను భయభ్రాంతులకు గురిచేసింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం లారీ నెంబరు టిఎస్06యుడి6899గల వాహనం (లారీ) శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డుపై కీసర వైపునకు వెళ్తుంది. ఆ లారీ డ్రైవర్ లారీని అతివేగంగ, అజాగ్రత్తగ, నిర్లక్ష్యంగ నడుపుతూ ఓఆర్ఆర్ కిలోమీటరు స్టోన్ 66వద్దకు చేరుకోగానే డివైడర్‌ను ఢీ కొట్టి రోడ్డుకు అవతల వైపు వెళ్లి మొదటగా కీసర నుంచి శామీర్‌పేట వైపున వెళుతున్న టాటా టియాగో కారు టిఎస్08హెచ్‌డబ్ల్యు9054ను లారీ ఢీకొన్నట్లు, ఆ తరువాత బొలోరో గూడ్స్ కారియర్ టిఎస్08యుబి5127గల వాహనాన్ని ఆ లారీ ఢీకొట్టి చెట్ల పొదల్లోకి దూసుకవెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కరీంనగర్‌కు చెందిన డాక్టర్ కిషోర్‌రెడ్డికి, ఇసిఐఎల్‌కు చెందిన కారు డ్రైవర్ నాగులు కు తీవ్రగాయాలు అయినట్లు వీరిని చికిత్స నిమిత్తం శ్రీకర హాస్పిటల్‌కు వెంటనే తరలించినట్లు పోలీసులు తెలిపారు. బొలోరో వాహనంలో ప్రయాణిస్తున్న ఇబ్రహీంపట్నం సమీపంలోని రాయపోల్‌కు చెందిన డ్రైవర్ వల్లమల్ల నర్సింహ్మా(48), బిహార్‌కు చెందిన హమాలి సుభాష్ (27)లు అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. లారీ వద్ద ఒక మృతదేహం పడి ఉన్నట్లు, ఆ మృతదేహం మహబూబ్‌నగర్ ప్రాంతంలోని బాలానగర్‌కు చెందిన లారీ డ్రైవర్ లేదా క్లీనర్ వినయ్ (22)గ ఉంటారని భావిస్తున్నట్లు పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలను గాంధీ హాస్పిటల్ మార్చురికి తరలించినట్లు శామీర్‌పేట పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాద సంఘటనలో ముగ్గురు మృతిచెందటం ప్రమాదానికి గురైన ఆ వాహనాలు పూర్తిగ దెబ్బతినటం జరిగింది. ఈ రోడ్డు ప్రమాద సంఘటన అందరిని కలతకు గురిచేసింది. ఇటీవలనే ఓఆర్ఆర్‌పై వాహనాల వేగంను (స్పీడును) 100నుంచి 120కిలోమీటర్లకు పెంచినట్లు దీంతో లారీ అతివేగంగ ఉన్నట్లు, డ్రైవర్ అజాగ్రత్తగ నడుపటం వల్లనే ఈ రోడ్డు ప్రమాద సంఘటన జరిగిందని స్పష్టం అవుతుంది. శామీర్‌పేట పోలీసులు ఈ రోడ్డు ప్రమాద సంఘటనపై సమగ్ర విచారణ దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో దెబ్బతిన్న వాహనాలను పక్కకు పోలీసులు తరలించి ఓఆర్ఆర్ రోడ్డును క్లియర్ చేశారు.

# ఆదివారం అమావాస్య: భోళాశంకరుని దర్శనానికి నిరీక్షణ

### రికార్డు స్థాయిలో 8వేల రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త:** దక్షిణ కైలా సంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడు తుంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది. రెప్పపాటు శివయ్య దర్శనం కోసం భక్తులు తహ తహలాడారు. కనీసం క్యూలైన్లో ప్రవే శిస్తే 4గంటలు పట్టింది. స్థానికులకు కూడా ప్రవే శించలేని దుస్థితి చోటు చేసుకుంది. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పర చుటకు పాలకులు అధికారులు చొరవచూపు తు న్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 8 వేలు దాటా యంటే ఇక రద్దీ అర్థమౌతుంది. సోమవారం ఉద యంనుంచి సాయంత్రం వరకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కంచుగడప వద్ద తిష్టవేసి దళారుల ఆట కట్టించారు. ఆలయంలో రోజురోజుకు దళారుల దందాలు, ఆగడాలు మితి మీరిపోతున్నట్లు గుర్తించి కట్టడికి చర్యలు తీసు కున్నారు. అమావాస్య సందర్భంగా ఆలయ ఇఓ కె విసా గర్‌బాబు ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.

**ఇఓ వ్యక్తిగత పర్యవేక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీని వాసులు సమీక్షించుకున్నారు. ఎవరు పిఆర్ఓ కార్యాలయం, ఎవరు దళారులో అర్థం కాని పరిస్థితి, ఈ నేపథ్యంలో ఆదివారం అమావాస్య కావటంతో ఇక్కడ భక్తుల రద్దీని గుర్తించి పొద్దుపొడవక ముందే ఇద్దరు ఇద్దరు అధికారులు క్యూలైన్ల వద్ద దర్శనం ఇచ్చారు.


**వేసవి, వరుస సెలవులతో పెరిగిన రద్దీ**

అమా వాస్య వరుస సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ భారత దేశం నుంచే కాకుండా ఉత్తర భారత దేశం నుంచి కూడా భక్తులు సునామిలా వచ్చారు. అయితే క్యూలైన్లలోకి వచ్చిన వారు నిరాశ పడకుండా ఇఓ పసి బిడ్డలకు పాలు, వృద్దులు, మధ్యవయస్కులకు మజ్జిగ అందించారు.

## 26న పిఎస్ఎల్‌వి సి-56 ప్రయోగం

### ఇది పక్కా కమర్షియల్ రాకెట్

**శ్రీహరికోట (తడ), జూలై 17 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ప్రయోగ విజయం తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు ఉత్సాహంగా మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం మొదటి ప్రయోగ వేదిక ద్వారా ఈ నెల 26న పిఎస్ఎల్‌వి సి-56 ప్రయోగం జరపనున్నారు. కోర్ అలాన్ తరహాలో స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా ఈ రాకెట్‌ను నిర్మించారు. తక్కువ బరువు గల ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లే రాకెట్లు స్ట్రాపాన్లు లేకపోయినా కక్ష్యకు చేరుకుంటాయి కాబట్టి ఇప్పుడు కూడా ఈ తరహా రాకెట్‌నే రూపొందించారు. ఇది పక్కా కమర్షియల్ రాకెట్ ఇందులో మొత్తం ఏడు పేలోడ్‌లను ప్రయోగిస్తున్నారు. అందులో సింగపూర్‌కు చెందిన 351.9 కిలోల బరువు ఉన్న భూపరిశీలన ఉపగ్ర హం డిఎస్-ఎస్ఎఆర్ ప్రధానమైనది. దీనితో పాటు 23.58 కిలోల బరువు ఉన్న ఆర్కేడ్, 23 కిలోల బరువు ఉన్న వెలాక్-ఎఎం, 12.8 కిలోల బరువు ఉన్న ఆర్బ్12, స్కైడర్ ఉపగ్రహాలు ఉన్నాయి. మిగతా మూడు నానో శాటిలైట్లు. వీటి బరువు అన్నీ కలిపి 10 కిలోలు మాత్రమే ఉన్నాయి. అందులో గెలాసియా-2 పేలోడ్ బరువు కేవలం 3.84కిలోలు కాగా, స్కూప్-2 బరువు 4.1 కిలోలుగా ఉంది. ఇక ఈ ప్రయోగంలోనే అతి తక్కువ బరువైన పేలోడ్ నులియన్ 3.05 కిలోలు మాత్రమే ఉంది. ఈ ప్రయోగంలో రాకెట్ లోఎర్త్ ఆర్బిట్‌లో ఉపగ్రహాలను విడిచిపెట్టనుంది. శ్రీహరి కోటలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.



అంతరిక్ష కక్ష్యలో చంద్రయాన్-3

## రెండవ రైజింగ్ ఆపరేషన్ విజయవంతం

**శ్రీహరికోట (తడ), జూలై 17 ప్రభాతవార్త:** గత శుక్రవారం శ్రీహరికోట నుంచి ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం భూమి చుట్టూ ప్రదక్షణాలు చేస్తోంది. దీనిని ఎప్పటికప్పుడు భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు నియంత్రిస్తున్నారు. ఉపగ్రహంలోని ఇంధనాన్ని మండిస్తూ రైజింగ్ ఆపరేషన్ల ద్వారా అపోజిని పెంచుకుంటూ పోతున్నారు. బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు ఈ ఆపరేషన్లు జరుపుతున్నారు. ఇప్పటికి రెండు ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్లు విజయవంతం కావడంతో ఉపగ్రహం భూమికి దూరంగా, చంద్రునికి దగ్గర వుతోంది. ఇటువంటివి మరిన్ని పూర్తి చేసి ఇస్రో శాస్త్రవేత్తలు చంద్ర కక్ష్యలోకి దగ్గర చేసే ప్రయ త్నంలో ఉన్నారు. ప్రస్తుతానికి భూమికి దగ్గరదూరం 223 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 42వేల కిలోమీటర్ల దూరంలో చంద్రయాన్-3 పరిభ్రమిస్తున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మరో ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ మరికొన్ని గంటల్లోనే నిర్వహించే అవకాశం ఉంది.

# బిసిల మాటెత్తే కనీస అర్హత చంద్రబాబుకు లేదు

### మంత్రి జోగి రమేష్




**విజయవాడ,జూలై17పభాతవార్తప్రతినిధి:** బిసిల మాటెత్తే కనీస అర్హత మాజీ సీఎం చంద్రబాబుకు లేదని ఏపీ గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నప్పుడు మీతిమీరిన అహంభావంతో బీసీలపై విరుచుకుని పడిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో వారి పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని నిలిపిన ఘనత సీఎం జగన్‌దన్నారు. సామాజికవారికి న్యాయం చేస్తున్నారు. అధికారంలోను, స్థానిక సంస్థల్లోను వారి 50శాతం పైగా ప్రాధాన్యతను కల్పించారన్నారు. ప్రభుత్వంలో 70శాతం వరకు బీసీలకు అవకాశం కల్పించారన్నారు. సంక్షేమాభివృద్ధి పథకాల్లో ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. మీడియా సమావేశంలో జోగి రమేష్ మాట్లాడుతూ బీసీల అంటే ఏ మా త్రం గౌరవం లేని చంద్రబాబు గతంలో వారిని ఏ విధంగా అమలు పరిచారో చరిత్ర మరిచిపోదన్నారు. బిసిలు ఆయన ప్రవర్తనను గమనించిన తరువాతే దూరమయన్నారు. ఎన్నికల సమయంలోనే చంద్రబాబుకు బీసీలు గుర్తుకు వస్తారన్నారు. పవన్ కల్యాణ్ తన ఉనికి కోల్పోయి చంద్రబాబు చేతిలో కీలు బొమ్మ మాదిరిగా మారిపోయాడన్నారు. అత్యంత దారుణంగా దిగజారి మహిళలను అవమాన పర్చే దిశకు పవన్ చేరుకున్నాడన్నారు. ప్రపంచం మెచ్చుకుంటున్న వలంటీర్ వ్యవస్థ పవన్ దూషిస్తూ మాట్లాడడంటే దారుణమన్నారు. పవన్ ఇదే రకంగా మాట్లాడుతుంటే ప్రజలకు గట్టి గుణపాఠం చెబుతారన్నారు. అతని, అతని దత్త తండ్రికి వచ్చే ఎన్నికల తరువాత అడ్రసు గల్లంతన్నారు. అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ పేదలకు సెంటు భూమి ఇవ్వలేదన్నారు. జగన్ పేదల మనిషి కాబట్టే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని న్యాయ సమస్యలు సృష్టించినా 32లక్షలమంది వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చారన్నారు. వాటిలో ఇళ్ల కట్టించి ఇస్తున్నారన్నారు. అయిదు లక్షల వరకు ఇళ్ళ నిర్మాణం పూర్తయితే, 8లక్షల వరకు ఇళ్ళ నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. 12లక్షల వరకు ఇళ్ళను ఈ సంవత్సరాంతానికి పేదలకు అప్పగిస్తామన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు రాకుండా చంద్రబాబు బినామీలు అమరావతి రైతుల ముసుగులో అడ్డుకున్నారన్నారు. అయినప్పటికి సీఎం జగన్ హైకోర్టు, సుప్రీం కోర్టు దాకా వెళ్ళి న్యాయపోరాటం చేసారన్నారు. సీఎం జగన్‌ను జనం నమ్మారు. ఆయన జనాన్ని విశ్వసిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి అసూయతో అల్లాడిపోతుందన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చంద్రబాబు ఎన్ని కపట వాగ్దానాలు చేసినా జనం నమ్మరన్నారు. టీడీపీ మోసపు వాగ్దానాలను, పొత్తులను నమ్ముకుని ఎన్నికల్లో గెలవాలనుకుంటుందన్నారు. అది జరిగే పని కాదన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జులై 17 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. **విశాఖ-బెనారస్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు :** ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేశాఖ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం- బెనారస్-విశాఖపట్నంల మధ్య ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి బెనారస్ వెళ్లే నెంబర్ 08588 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19 నుంచి ఆగస్టు 30 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 12:30 గంటలకు బయల్దేరి మరు సటి రోజు సాయంత్రం 4:30 గంటలకు బెనారస్ చేరుకుం టుంది. తిరుగు ప్రయాణంలో బెనారస్ నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 08587 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20 నుంచి ఆగస్టు 31 వరకు గురువారం సాయంత్రం 6:00 గంటలకు బెనారస్ నుంచి బయల్దేరి మరుసటి రోజు రాత్రి 8:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గమ ధ్యంలో ఈ రైళ్లు-సింహాచలం, కొత్తవలస, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయిగడ్, మునిగుడ, కెసింగ, తిత్లాఘర్, బాలంగీర్, బార్గర్‌రోడ్, సాంబల్పూర్, జర్సుగూడ, రేర్కేలా, హాటియ, రాంచీ, మురి, బర్కాకాన, లతేహార్, డల్టోన్ గంజ్, గర్వార్‌రోడ్, డెహ్రీన్సన్, ససారాం, భాబువా రోడ్, మొఘల్ సరాయ్, వారణాసి రైల్వేస్టేషన్‌లో నిలుస్తాయి. **సికింద్రాబాద్-అర్సికెరల మధ్య:** సికింద్రాబాద్-అర్సికెర- సికింద్రాబాద్‌ల మధ్య ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీ సులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి అర్సికెర వెళ్లే నెంబర్ 07231 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20 నుంచి సెప్టెంబర్ 28 వరకు ప్రతి గురువారం రాత్రి 8:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 1:00 గంటలకు అర్సికెర చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అర్సికెర నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07232 ప్రత్యే వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21 నుంచి సెప్టెంబర్ 29 వరకు ప్రతిశుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు అర్సికెర నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8:30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుటుంది. మార్గ మధ్యలో ఈ రైళ్లు..షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి, గద్వాల, కర్నూలు, డోన్ (ద్రోణాచలం), అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, చిక్‌బన్వార్, తుంకూర్, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# శ్రీకాళహస్తి కలంకారి కళ మహాద్భుతం: బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్



చీరపై కలంకారి కళను లిఖిస్తున్న కళాకారులను, కళను పరిశీలిస్తున్న బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్ గ్యారెట్ విన్ ఒవేన్

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో కలంకారి కళ మహాద్భుతం అని బ్రిటిష్ డెప్యూటీ కమిషనర్ గ్యారెట్ విన్ ఒవేన్, వరుణమల్లిలు సోమవారం అభివర్ణించారు. భారత దేశంలోని సంప్రదాయ కళల్లో కలంకారి ప్రాధాన్యత గురించి విన్న వారు సోమవారం స్వతహాగా పరిశీలించుటకు వచ్చారు. మొదట వారు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. ఆలయ నిర్మాణం, ఇక్కడి శిల్ప కళ, ఆలయ నిర్వహణ, అమావాస్య సందర్భంగా హాజరైన వేలాది భక్తులను పరిశీలించిన బ్రిటిష్ డెప్యూటీ కమిషనర్ ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఆలయ నిర్మాణానికి సంబంధించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. తరువాత వారు 'కలంకారి కళ' గురించి పరిశీలించాలని కోరారు.

**భానోదయ కలంకారి కళాకేంద్రం సందర్శన:** శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను దేశ విదేశాల్లో ఇనుమడింపజేస్తున్న సంప్రదాయ కళ కలంకారి. వెజిటబుల్ కలర్స్‌తో రూపొందించే మహాద్భుత చిత్రాలను తిలకించాలని కళ గురించి తెలుసుకోవాలని డెప్యూటీ కమిషనర్ కోరారు. వెంటనే పివిఆర్ గ్రూప్స్ డైరెక్టర్లు ఏర్పాటు చేసారు. ఆలయానికి సమీపంలో ఉన్న "భారోదయ కలంకారి కళలో" శిక్షణ పొందుతున్న కళాకారులతో మమేకమయ్యారు. ఆలయానికి సమీపంలోని ఆహ్లాదకరమైన జీవనది స్వర్ణముఃఖీ తీరాన వందలాది మందికి శిక్షణ ఇస్తున్న భానోదయకలంకారి కళానిలయాన్ని వారు సందర్శించారు. వారికి ఏర్పాట్లను నారాయణ స్వామి పర్యవేక్షించగా వ్యవస్థాకురాలు పాలూరు పద్మావతి వివరించారు. బ్రిటిష్ కమిషనర్ అక్కడ చిత్రిస్తున్న కళాకారుల కళానైపుణ్యాన్ని పరిశీలించారు. వారితో కళ గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి పద్మావతి వెజిటబుల్ కలర్స్ ఎలా మిక్స్ చేసుకుంటారు? చూర్ణం ఎలా తయారు చేస్తారు? తరువాత కళాకారులు చిత్రిస్తున్న 'శ్రీరామపట్టాభిషేకం' దృశ్యాలను చూసిన ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. అలాగే శారీస్‌పై లిఖిస్తున్న నేటి అభిరుచికి తగ్గట్లు రూపొందిస్తున్న కళాఖండాలను వారు పరిశీలించారు. కళ గురించి అడిగి తెలుసుకున్నారు. ఒక కళాఖండం రూపొందించటానికి ఎంత కాలం పడుతుందని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇక్కడి మార్కెటింగ్ సదుపాయాల గురించి వాకబు చేసారు. ధరలు ఎలా ఉంటాయి? అవి గిట్టుబాటు అవుతాయా? లేదా? అని పద్మావతితో అడిగి తెలుసుకున్నారు. భానోదయ కలంకారి మరో నాలుగు చోట్ల కళాకారులను ప్రోత్సహిస్తున్నామని కళలో శిక్షణ ఇస్తున్నామని పద్మావతి వివరించారు. వారి చొరవను డెప్యూటీ కమిషనర్ అభినందించారు. నిరక్షరాస్యులుకూడా అద్భుతంగా కలంకారి కళను నేర్చుకోవటం కనువిందు చేసే విధంగా చిత్రించటంను గమనించిన డెప్యూటీ కమిషనర్ కళాకారులను అభినందించారు. బ్రిటిష్ డెప్యూటీ హై కమిషనర్ గ్యారెట్ విన్ ఒవేన్, భారత డెప్యూటీ హైకమిషనర్ ఖాజామో హిద్దీన్, పివిఆర్ గ్రూప్స్ డైరెక్టర్స్ జనార్ధన్‌రావు జె పవార్, పరమేశ్వరరావు వి.పవార్, రమణస్వామి తదితరులున్నారు.

వార్త

సముద్రం తన తీరాన్నిదాటి ఎరగదు,
మనిషి జీవన మరణాలు దాటి ఎరగడు.
- గుంటూరు శేషేంద్రశర్మ

# పతనం అంచున ప్రజారోగ్యం!

జనారోగ్యమే జాతిమహాభాగ్యమే ఆశయంగా అహర్నిశలు కృషిచేస్తున్నా మని దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని చెప్పొచ్చు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి వైద్యం అనేది కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలేచెబుతున్నాయి. మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా ప్రజారోగ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోతున్నాయి. నాణ్యతలేని మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. భారత దేశంలో నకిలీ మందుల వ్యాపారం విలువ పదిహేను నుంచి ఇరవై వేలకోట్లవరకు ఉండవచ్చునని అనధికార అంచనా. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న నకిలీ మందులను మార్కెట్లో ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ఈ నకిలీ మందుల వ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభంకాకపోయినా రాను రాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. గతంలో ఒకసారి ముంబాయిలో ఒక ఆస్పత్రిలో మానిటాల్ అనే మెదడువాపు వ్యాధికి వాడే మందులో కల్తీ జరగడంతో ఏకంగా పధ్నాలుగు మంది మరణించారు. ఆనాటి ప్రభుత్వం జస్టిస్‌లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధాల విభాగాలు లోసుగులను, వైఫల్యాలను ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలను, ప్రతిపాదనలను, సిఫార్సులను పాలకులు పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడివైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ మళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగిపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యం దెబ్బతినడమేకాక ఆర్థికంగా కూడా కుప్ప కూలిపోతున్నాడు. అసలు వైద్యఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈపరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్న కరోనా విస్తరించి లక్షలాది మందిని గడగడలాడిస్తున్నప్పుడు కూడా నకిలీ,నాసిరకం విజృంభించాయి. ఆ సమయంలో భారత దేశ ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా, బలహీనంగా ఉందో బయటపడింది. మందులు, డాక్టర్లు అటుంచి కనీసం మౌలికవసతులు కూడా లేవనే విషయం వెలుగు చూసింది. దాహం వేసినప్పుడు బావితవ్వుకున్నట్లు కరోనా విజృంభించి వేలాదిమందిని అస్వస్థపాలు చేసిన తర్వాత కానీ పాలకులు కళ్లు తెరవలేదు. అసలు అంత మంది రోగులకు వెంటిలేటర్లు, మాస్క్‌లు లాంటి కనీస అత్యవసరాలు కూడా తీర్చలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉన్న వెంటిలేటర్లకు అధికంగా ఎనభైశాతంపైగా కావాలని వైద్యవర్గాలే అంచనా వేశాయి. అప్పటికప్పుడు ఆస్పత్రి నిర్మాణం, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారు చేయడంలో నిమగ్నం కావాల్సివచ్చింది. చివరకు ప్రాణాపాయస్థితిలో ఉన్న రోగులకు ఆక్సిజన్ అందించలేకపోవడంతో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. దేశవ్యాప్తంగాదారిద్ర్య రేఖకు దిగువనున్న కోట్లాది బడుగువర్గాలకు వైద్యం అందుబాటులో లేదనే చెప్పొచ్చు. నేటికీ గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హత, అనుభవం లేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం వైద్యుల్లా చెలామణి అవుతున్న వారిలో 18.8 శాతం మందికి మాత్రమే పూర్తి అర్హతఉన్నట్లు వెలుగుచూసింది. అలాగే అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగ విధానాల్లోని వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభై మందివరకే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగిన వారు లక్షకు ముప్ఫైఆరు మంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం వైద్యుల రోగనిష్పత్తి ప్రతి వెయ్యిమంది రోగులకు ఒక డాక్టర్ ఉండాలి. కానీ భారత్‌లో లక్ష మందికి ఒక డాక్టర్ కూడా లేదు. ఇక రోగనిర్ధారణ పరీక్షా కేంద్రాల వ్యవహారం ఒక మిథ్యగా తయారైంది. ఎలాంటి అనుమతులు పొందకుండా దేశవ్యాప్తంగా పరీక్షాకేంద్రాలు లక్షల సంఖ్యలో నడుస్తున్నాయి. వీటిని క్రమబద్ధీకరణ చేసేందుకు నిర్దిష్టమైన చట్టరూప కల్పనకు చేస్తున్న ప్రయత్నాలు దశాబ్దాల తరబడి పెండింగులో పెట్టారు. వ్యాధిని సకాలంలో గుర్తించడం జరగకపోతే జబ్బుముదిరి ప్రాణాలను బలితీసుకుంటాయనేది అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లో అకాల మరణాలకు చాలావరకు సాంక్రమితేతర వ్యాధులే కారణమవుతున్నాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది. మరొకపక్క వాతావరణంలో వచ్చిన మార్పులు, సీజన్‌మారిన తర్వాత వచ్చేవ్యాధులు డెంగ్యు, చికెన్ గున్యా, మలేరియా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ వర్షాకాలంలో ప్రజారోగ్యానికి అత్యంత క్లిష్టపరిస్థితులు ఏర్పడబోతున్నట్లు వైద్యరంగనిపుణులే అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు,
వర్తమానాన్ని ఆలోచించని వాడు,
భవిష్యత్తుపై ఆశ లేనివాడు
మనిషిగా మనలేడు.



పింట్రో

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం
ఈ రెండింటి మధ్య ఎగిరిపడే
ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

## ప్రజావాక్కు



### పాలనా వైఫల్యం

ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుని రెక్కీ నిర్వహించి మరీ కిరాతకంగా హత్యచేశారంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారిపోయిందని చెప్పవచ్చు అదీ విద్యామంత్రి సొంత జిల్లాలో రోజూహత్యలు, అత్యాచారాలు, కిడ్నాప్‌లు పత్రికల్లో పతాక శీర్షికల్లో వస్తున్నాయి. అయినా పాలకులు తమకు బాధ్యత లేదన్నట్లు అమాయకంగా నటిస్తున్నారు. పోలీసులు సైతం ఏదో పాతకక్షలు అంటూ ముక్తాయిస్తున్నారు. కేసుల నమోదు తీరు చూస్తుంటే ఏ ఒక్కరికీ న్యాయస్థానంలో శిక్షపడే పరిస్థితి లేదు. పాలనాయంత్రాంగం మొత్తం భ్రష్టు పట్టిపోయింది. ఐ.ఎ.ఎస్, ఐపిఎస్‌అధికారులు సైతంన్యాయస్థానాల ముందు తలలు వంచడానికి సిగ్గుపడటంలేదు. ప్రజలు రాష్ట్రం వదిలిపోవాల్సిందే. అన్న భావనకు వస్తున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### రాజ్యాంగ ఉల్లంఘనలకు జవాబుదారీ ఎవరు?

రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా ఇసుక మాఫియా చెలరేగిపోతున్నది. నదీగర్భం నుంచి రేవన్నది లేదన్నట్లు తవ్వుకుపోతున్నారు. ఇందుకు అధికారపార్టీ నాయకులే సూత్రధారులు, పాత్రధారులు. ఇకరెవెన్యూ పోలీసుశాఖల తీరు చెప్పేదేముంది? ఎవరి వాటావారికి! ఇలా అక్రమంగా తవ్వుకుపోయే వాళ్లకుపోలీసు సిబ్బందే పహారా కాయడం పత్రికల్లో చూశాం. వాటాల్లో తేడాలువచ్చి నేతల మధ్య తగవులు, నిత్యకృత్యమైపోయాయి. ఈదోపిడీలో ఇరుక్కుపోయి, డబ్బురాక ఆత్మహత్యలుచేసుకున్నవారు సైతంఉన్నారు. ఈ నేపథ్యంలో గత మార్చి మాసంలో జాతీయహరిత ట్రిబ్యునల్ ఇసుక అక్రమ తవ్వకాలపై నిషేధం విధిస్తే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం, సుప్రీంకోర్టు కూడా సమర్థించడం తాజా పరిణామం.

-జి.కృష్ణ, కృష్ణాజిల్లా

### వరదభయం లేనిది అమరావతికే?

ఈసంవత్సరం వర్షాకాలం ఆరంభంలోనే దేశ రాజధాని ఢిల్లీని వరదలు ముంచెత్తాయి. ప్రముఖ నగరాలు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌వంటి నగరాల్లోకూడా వర్షం/వరదల బెడద అంతా ఇంతా కాదు. మరి అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిన తర్వాత8సంవత్సరాలుగా ఎటువంటివరద తాకిడి చూడలేదు. నిజానికి అమరావతి అన్ని విధాలా మన రాష్ట్రరాజధానికి తగిన ప్రాంతం. అమరావతికి ప్రత్యామ్నాయం లేదు. పాలకులు ఇప్పటికైనా తమ సంకుచిత ఆలోచనలకు స్వస్తి చెప్పి అమరావతిని మాస్టర్‌ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వరదల బీభత్సం

దేశంలో కొన్నిరాష్ట్రాలు వర్షాభావంతో సతమతమవుతుంటే ఉత్తరాది రాష్ట్రాలు కొన్నిరికార్డుస్థాయి వర్షాలు, వరదలతో విలవిల్లాడు తున్నాయి. వారం రోజుల వ్యవధిలో లక్షలకోట్ల ఆస్తి నష్టంతోగజగజవణుకుతున్నాయి. హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, జమ్మూకాశ్మీర్, రాజస్థాన్ భారీవర్షాలతో అతలాకుతలమయ్యాయి. జనజీవనం స్తంభించిపోయి 120 మందికిపైగా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం 2013 ఉత్తరాఖండ్ ఆకస్మిక వరదలు తరువాత ప్రతియేటా ఏదోఒక చోట ఇలాంటి ప్రకృతివైపరీత్యాల తీవ్రతను దేశం చవిచూస్తోంది. పర్యావరణ అసమతుల్యత, విధ్వంసకర అభివృద్ధి కారణంగా ఇటువంటి పరిస్థితులు తలెత్తుతున్నాయి. రియల్ ఎస్టేట్‌వ్యాపారం విస్తరించి, పట్టణాలు, నగరాల్లోని నీటి ప్రవాహ మార్గాలు పెద్దఎత్తున ఆక్రమణకు గురయ్యాయి. వీటిని తక్షణం తొలగించకపోతే భవిష్యత్తులో మహానగరాలు తరచుగా ముంపునకు గురవుతాయని పర్యావరణ వేత్తలు చేస్తున్న హెచ్చరికలు మన పాలకులకు చెవికెక్కడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వికలాంగులకు ప్రత్యేక శాఖ

తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల వివిధ సమస్యలపై అధికారులకు ఇచ్చినదరఖాస్తులు వివిధశాఖల్లో కొన్ని సంవత్సరాలుగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయి. న్యాయంకోసం పోలీసుస్టేషన్‌లో రెవెన్యూశాఖలో చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయి. 2016వికలాంగులచట్టం సెక్షన్ 92 ప్రకారం వివక్షత చూపుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలి. ఆచట్టంపై అన్నిశాఖల అధికారులకు అవగాహన కల్పించాలి. వీరి దరఖాస్తులు వెంటనే పరిష్కరించే విధంగా తగిన చర్యలుతీసుకోవాలి. ఆఫీసులచుట్టూ వికలాంగులు అనేక సార్లు తిరగలేకపోతున్నారు. వారి దరఖాస్తులు పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

### యువతకు ఉపాధి కల్పించండి!

ఏ రాజకీయ పార్టీ అయినా హామీలు ఇచ్చేముందు దేశ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, అన్ని కోణాల్లో ఆలోచించి ఒక నిర్ణయంతీసుకోవాలి. ఇచ్చేహామీలు ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులున్నాయా? ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి? తదితర అంశాలను నిపుణులతో చర్చించి హామీలివ్వాలి. ఈ విషయంపైరాజకీయపార్టీ నేతలందరూ బాగా ఆలోచించి యువతకు ఉపాధి కల్పించడంలో శ్రద్ధ చూపాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

# కోరలు చాస్తున్న కరవు ఛాయలు

**మొన్నటిదాకా కరోనా విజృంభణతో ప్రజలు అతలా కుతలమైనారు. ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న వేళ మరోరూపంలో కరవు మేఘాలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండడం ఎంతో అవసరం. అలా కాకుండా ప్రభుత్వాలు ఉదాసీ నంగా వ్యవహరిస్తే ఆహార, ఆర్థికసంక్షోభంవైపు దారి తీస్తుంది. ప్రభుత్వాలకు స్థితప్రజ్ఞత, ముందుచూపు ఎంతో అవసరం. 'చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదు' బతకడం అంటే మనం మాత్రమే జీవించడం కాదు. రైతులు ఏడ్చిన రాజ్యం పొడు గెల్లదు. ఇది రైతుల ఒక్కరి సమస్య మాత్రమే కాదు యావత్ భారతజాతి సమస్యగా భావించాలి.**



మేకిరి దామోదర్

అన్నదాత ఇంట్లో సిరులు కురిపిస్తూ దేశం, రాష్ట్రం అన్నపూర్ణగా వెలుగొందేలా చేసే వానాకాలం సీజన్‌లో మనదేశంలో ఉత్తరాదిన అతివృష్టి, దక్షిణాదిన అనావృష్టి తాండవించే ఛాయలు కమ్ముకున్నాయి. ఈ సీజన్లో వాతావరణ పరిస్థితులు, అడపాదడపా పడే వర్షాలతో రాష్ట్రంలో పంటల సాగు చేయడంలో అనూహ్యపరిణామాలు కొనసాగుతున్నాయి. జూన్, జులైనెలలో నేటికీ వర్షాలు లేకపోవడంతో విత్తనాలు వేసినా మొలకెత్తకపోవడం, అక్కడక్కడ మొలకెత్తినవి వర్షాలు లేక ఎండిపోవడం జరుగుతుంది. వరినారు పోసిన తర్వాత ఎండిపోవడంతో రైతులు మళ్లీమళ్లీ విత్తనాలు, వరినార్లు పోయాల్సివస్తుంది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 36 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు అయ్యాయని తెలుస్తోంది. అందులో సుమారు నాలుగు లక్షలకుపైగా ఎకరాల్లో దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అందులో సుమారు నాలుగు లక్షలకుపైగా ఎకరాల్లో దెబ్బతిన్నట్లు తెలుస్తుంది. అందులో వరి రెండు లక్షల ఎకరాలు, పత్తి లక్షన్నర ఎకరాలు, మొక్కజొన్న,కంది ఇతర పంటలు కలిసి మరో 50వేల ఎకరాలలో మూడుసార్లు విత్తనాలు వేయడం గమనార్హం. వర్షాకాలం సీజన్లో అరకొర వర్షపాతంతో రైతులు వారి పొలాల్లో మూడుసార్లు విత్తనాలు నాటినవి తడి లేక మొలకెత్తకపోవడంతో రైతులకు ఆర్థిక భారం పెరిగిపోతుంది. ఇప్పటికీ వానలులేక పంటల సాగుకు తీవ్ర ఆలస్యం అవుతుంది. దీనితో రైతులు ప్రతిరోజు విత్తనాలు నాటి మేఘాలవైపు చూస్తున్నారు. ప్రతిరోజు వాతావరణం మేఘావృతం అవ్వడం. ఉక్కపోతగా ఉంటుంది కానీ వర్షం మాత్రం పడడం లేదు. ఆకాశం మేఘావృతం కావడమే తప్ప భారీ వర్షాల జాడే లేదు. ఇలా మన రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో రాష్ట్ర రైతాంగం బెంబేలెత్తిపోతున్నారు. వర్షం కురవకపోగా, వర్షాకాల సీజన్ దాటిపోతున్న తరుణంలో కరవు ఛాయలు కమ్ముకుంటున్నాయని ఆవేదన చెందుతున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే కరవును ఎదుర్కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడానికి సంసిద్ధం కావాల్సి ఉంది. కరవు అంచనా, వర్షాపాతం ఆధారంగా కరవును అంచనా వేస్తారు. దానికి కొన్ని ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. అది ఇలా లెక్కిస్తారు. వరుసగా ఇరవై ఒక్క రోజులు వర్షం పడకపోతే కరవు ఛాయలు నెలకొన్నట్లుగా భావిస్తారు. అలాగే ఇరవై ఒక్క రోజుల నుండి 28 రోజులు వర్షం కురవకపోతే కరవు కింద అంచనా వేస్తారు. ఇకపోతే 28 నుంచి 43రోజులు వాన రాకపోతే 'తీవ్రమైన కరవు'గా



నిర్ణయిస్తారు. అలాగే పడాల్సిన దానికన్నా 19శాతం లోపు వర్షపాతం తక్కువ పడితే 'లోటు' వర్షపాతంగా, 35 శాతం లోపు పడితే 'కరవు' ప్రాంతంగా 35పైన పడితే 'తీవ్రమైన కరవు'గా భావిస్తారు. వర్షం పడాల్సిన దానికంటే 25 శాతంలోపు ఉన్న జిల్లాలు మనరాష్ట్రంలో ఇప్పుడు 30జిల్లాలు ఉన్నాయి. 51 శాతం నుంచి 75 శాతం ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్‌లో పడింది. వర్షపాతం మొత్తం 119.0 ఎంఎంకుగాను 66.9శాతం పడింది. దీనికి గానులోటు 44 శాతం తక్కువగా ఉంది. 20 శాతంలోపు జిల్లాలు సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణ ఖేడ్, నల్గొండ, నాగర్‌కర్నూలు జిల్లాలు ఉన్నాయి. ప్రభుత్వ గణాంకాల మేరకు వానాకాలంలో 1.34 కోట్ల ఎకరాల్లో పంటలు వేయాలి. కానీ వర్షాభావంతో సాగు విస్తీర్ణం తగ్గినట్లు తెలుస్తుంది. ఈ పరిస్థితులు ఇలానే మరోపదిరోజులు కొనసాగితే వరి మినహా తక్కువ కాలంలో పండే మెట్టపంటల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలి. ఆ వైపుగా రైతులను చైతన్యపరచాల్సి ఉందని వ్యవసాయశాఖ నిపుణులు సూచిస్తున్నారు. ఇలాంటి కరవు పరిస్థితుల నుండి ప్రభుత్వాలు గుణపాఠం నేర్చుకొని ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు వానాకాలం కంటే ముందే మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. కొద్దిపాటి వర్షం పడినప్పటికీ ఆ నీరును వృధా కాకుండా చివరి ఆయుకట్టు వరకు సాగునీరు వెళ్లేలా ప్రణాళికలు విధి విధానాలు అమలు జరపాల్సి ఉంది. రుతుపవనాల రాక ఆలస్యంతోపాటు ఎల్‌నినో వాతావరణ పోకడ ప్రభావంతో మనదేశంలో 70 శాతం వర్షపాతానికి కారణమయ్యే నైరుతి రుతుపవనాలను దెబ్బతీసినట్లు తెలుస్తుంది. వర్షాలు తగ్గడానికి దీని ప్రభావం కావచ్చు అని అంచనా వేస్తున్నారు. దీనితో ఆహార ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం ఉంటుంది. దీని మూలంగా పంటల దిగుబడులు తగ్గితే నిత్యవసరాలకు కొరత ఏర్పడవచ్చు. ఫలితంగా ధరలు పెరగవచ్చు అని తెలుస్తుంది. ఈ ప్రత్యేక అసాధారణ, వాతావరణ పరిస్థితులు, కరవు పరిణామాల నుండి రైతాంగాన్ని, ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖలను వెంటనే అప్రమత్తపరిచి తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, కరవు కోరల నుండి రైతాంగాన్ని, ప్రజలను కాపాడాలి. వెంటనే రాష్ట్రం ఈ ప్రత్యేక నివేదికలు కేంద్రానికి పంపిస్తూ, రాజకీయాలకతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే విపత్తునుండి ప్రజలను కాపాడాల్సి ఉంది. మొన్నటిదాకా కరోనా విజృంభణతో ప్రజలు అతలాకుతలమైనారు. ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న వేళ మరోరూపంలో కరవు మేఘాలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండడం ఎంతో అవసరం. అలా కాకుండా ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే ఆహార, ఆర్థికసంక్షోభంవైపు దారి తీస్తుంది. ప్రభుత్వాలకు స్థితప్రజ్ఞత, ముందుచూపు ఎంతో అవసరం. 'చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదు' బతకడం అంటే మనం మాత్రమే జీవించడం కాదు. రైతులు ఏడ్చిన రాజ్యం పొడు గెల్లదు. ఇది రైతుల ఒక్కరి సమస్య మాత్రమే కాదు యావత్ భారతజాతి సమస్యగా భావించాలి. ●

# అధ్యక్ష మార్పుతో పార్టీకి జరిగే మేలు ఎంత?


డాక్టర్ తిరుణహరిశేషు

ఎన్నికలు జరగబోతున్న రాష్ట్రాలలో బిజెపి పార్టీ చేపట్టిన సంస్థాగత మార్పుల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల పార్టీ అధ్యక్షులను మార్చివేయడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిపోయింది. ఎలాంటి ముందస్తు సంకేతాలు లేకుండా భారతీయజనతాపార్టీ ఎందుకు ఈ మార్పులు చేసిందనే దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ రాష్ట్ర పర్యటన ఖరారుఅయిన తరువాత హడావుడిగా రాష్ట్ర అధ్యక్షుడైన బండి సంజయ్ కుమార్‌ని మార్చి కేంద్ర మంత్రిగా ఉన్న గంగాపు కిషన్‌రెడ్డికి నాలుగోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. మంత్రి పదవిని వదులుకోవడానికి కిషన్‌రెడ్డి, అధ్యక్ష బాధ్యతలను వదులుకోవడానికి బండి సంజయ్ సుముఖంగా లేని సందర్భంలోకూడా బిజెపి అధిష్టానం ఈమార్పులు చేపట్టడం మరొక ఐదునెలలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో అధ్యక్షమార్పు బిజెపికి నష్టం చేస్తుందా లేక ఎంత మేరకు కలిసివస్తుంది అనేఅంశంపై విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. బండిసంజయ్ రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర శాఖ బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన ఉప ఎన్నికలలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అనుకూలమైన ఫలితాలనే సాధించింది. అయితే బండి సంజయ్ దూకుడు పార్టీ బలంగా ఎదగడానికి దోహదపడింది. కానీ పార్టీని సమిష్టిగా నడిపించడంలో పాత కొత్త నాయకుల మధ్య సమన్వయం సాధించడంలో బండి సంజయ్ వైఫల్యం, ఎన్నికలకు ముందు కొత్తవారిని పార్టీలో చేర్చుకోవడంలో చొరవ చూపకపోవడం, పార్టీలో గ్రూపు రాజకీయాలను అదుపు చేయలేకపోవడం లాంటి అంశాలు ఎన్నికలలో పార్టీని గెలిపించలేవని బిజెపి అధిష్టానం భావించడంతో ఎన్నికలకి ముందు బండిసంజయ్‌ని మార్చినట్లుగా కనిపిస్తుంది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఒకసారి అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన కిషన్‌రెడ్డి అనుభవం వివాదరహిత వ్యక్తిత్వం పార్టీని ఎన్నికలలో గెలిపించడానికి సమిష్టి నాయకత్వం అందించగలరని బిజెపి భావించడంతో బండిసంజయ్ స్థానంలో కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిగా నియమించారనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. గత కొంతకాలంగా దేశంలోని రాజకీయపార్టీలు సామాజిక సమీకరణాలను సంక్షేమ పథకాలను గెలుపుమంత్రులుగా భావిస్తున్నాయి. ముఖ్యంగా భారతీయ జనతాపార్టీ వివిధ రాష్ట్రాలలో అనేక ఎన్నికలలో గెలుపుకోసం సోషల్ ఇంజినీరింగ్ పొలిటికల్ ఇంజినీరింగ్‌పోల్ మేనేజ్‌మెంట్‌లాంటి వ్యూహాలతోసత్ఫలితాలు సాధించింది. అయితే ఇప్పుడు తెలగాణ రాష్ట్రంలో బిజెపి చేపట్టిన సంస్థాగత మార్పులలో సామాజిక సమీకరణాలను పెద్దపీట వేసి ఎన్నికలలో లబ్ధిపొందాలని చేసిన ప్రయత్నంగా కనబడుతుంది. కిషన్‌రెడ్డికి అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం రాష్ట్రంలోని బలమైన సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వటమే కాదు ఆ సామాజిక వర్గంపూర్తిగా కాంగ్రెస్‌వైపు వెళ్లకుండా అడ్డుకట్టవేయడంలో భాగంగానే భావించాలి. అలాగే ఈటెల రాజేందర్‌కి ఎలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా నియమించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఒకఅతిపెద్ద బలహీనవర్గాలకు చెందిన సామాజికవర్గానికి ఇచ్చిన అవకాశంగా ప్రచారం చేసుకుని ఆయా వర్గాల ఓట్లను పొందే ఎత్తుగడ బిజెపి వేసింది అనే చెప్పాలి. కేంద్రమంత్రివర్గ విస్తరణ ద్వారారాష్ట్రంలోని మిగతా సామాజికవర్గాలకు అవకాశాలు ఇవ్వడం ద్వారా ఆయా సామాజిక వర్గాలను సంతృప్తిపరిచి ఎన్నికలలో మెరుగైన ఫలితాలు సాధించాలని బిజెపి సోషల్ ఇంజినీరింగ్ చేస్తున్నట్లుగా కనపడుతుంది. బిజెపి తెలుగు రాష్ట్రాలలో అనుసరించబోయే రాజకీయవ్యూహంలో భాగంగానే రాష్ట్రఅధ్యక్ష బాధ్యతల నుండి బండి సంజయ్‌ని తప్పించారనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. దక్షిణాది రాష్ట్రాలలో ఇప్పటికి కర్ణాటకలో అధికారంకోల్పోవడం బిజెపి నేతలను ఆందోళనకు గురిచేస్తుంది. కర్ణాటక తరువాత బలంగా ఉన్న తెలంగాణలో కూడా మెరుగైన ఫలితాలు సాధించలేకపోతే దక్షిణాదిలో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతాయి. మొత్తం ఆరు దక్షిణాది రాష్ట్రాలలో కేరళ తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌లో బిజెపికి ప్రాతినిధ్యమే లేదు. కర్ణాటక తెలంగాణలో మాత్రమే బిజెపి ప్రాతినిధ్యం ఉన్నది. దక్షిణాది రాష్ట్రాలలో మొత్తం 129 లోక్‌సభ స్థానాలు ఉంటే బిజెపికి 29 లోక్‌సభస్థానాలు మాత్రమే ఉన్నాయి. వీటిలో కూడా ఒక్క కర్ణాటక నుండి మాత్రమే 25 లోక్‌సభస్థానాలు ఉన్నాయి. దక్షిణాదిలో బిజెపి బలపడాలంటే తెలంగాణ తన సత్తాచాటాల్సిన అవసరం ఉందని బిజెపి అధిష్టానం భావిస్తుంది. తెలంగాణలో బిజెపి ద్విముఖవ్యూహం అనుసరించబోతుంది. ఎన్నికలకుముందు తెలంగాణలో తన బలం పెంచుకోవడం తోపాటు తెలంగాణలో ఎట్టిపరిస్థితుల్లో కాంగ్రెస్‌ని అధికారంలోకి రాకుండా చూడడం కాంగ్రెస్ విజయపరంపర కర్ణాటక నుండి తెలంగాణలో కూడా కొనసాగితే దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్‌కి బలం పెరగడమే కాదు అది దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో బలంపుంజుకోవడానికి దోహదపడుతుందని బిజెపి భావిస్తుంది. అందుకే తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత తన రాజకీయ వ్యూహానికి పదునుపెట్టే క్రమంలోనే బండిసంజయ్ మార్పు జరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో టిఆర్‌ఎస్ గెలిచినా పర్వాలేదుకానీ కాంగ్రెస్ గెలవకూడదనేది బిజెపి ప్లాన్ బిగా కనపడుతుంది. దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యంత బలమైనపార్టీగా ఎదిగిన బిజెపికి దక్షిణాదిరాష్ట్రాలలో రాజకీయం కొరుకుడు పడటంలేదు. అలాగే దక్షిణాదిలో పట్టుచిక్కకపోవడం ఆ పార్టీకి ఆశ్చర్యం కలిగిస్తుంది. కర్ణాటకలోగెలిచి తెలంగాణలో పాగావేయాలని తద్వారా దక్షిణాదిలోకూడా బలమైన పార్టీగా ఎదగాలనే ఆపార్టీ ఆశలు అడియాశలు అయ్యాయనే చెప్పాలి. ఏ రాజకీయపార్టీయినా సామాజిక సమీకరణాలు రాజకీయ వ్యూహాత్మక ఎత్తుగడలుపోల్ మేనేజ్‌మెంట్ విజయంసాధించి పెడుతుందని నమ్మితే ఆ పార్టీ భ్రమలలో ఉన్నట్లేలెక్క. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశీస్సులు మన్ననలను పొందిన పార్టీలకి తిరుగులేని విజయమే దక్కుతుంది. ●

# ప్రాజెక్టుల నిర్మాణంపై వాతావరణ ప్రతికూల ప్రభావం

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

వెలుగు వెంట చీకటి, దారి వెంట ముళ్లు, దీపం వెలిగితే నల్లటి మసి, శిలాజ ఇంధనాలను కాల్చితే ప్రమాదకర కార్బన్ ఉద్గారాలు, అభివృద్ధి కోరుతూ ప్రాజెక్టుల స్థాపనతో కొంత మేరకు వాతావరణ కాలుష్య మార్పులు సహజంగానే ఇమిడి ఉంటాయి. ప్రపంచంలో ఏభారీ ప్రాజెక్టు లేదా మౌలిక వసతుల కల్పన జరిగినా పర్యావరణ ఆరోగ్యానికి స్వల్ప విఘాతం కలగక తప్పదు. ఇలాంటి భారీ ప్రాజెక్టులు నిర్మించతలపెట్టిన ప్రతిసారి పర్యావరణ ప్రేమికులతోపాటు మేధావులు, లాభాపేక్ష కోరుకునే స్వార్థ సంఘాలు, ప్రజాసంఘాలు తమ గళాలను వివిధ కారణాలతో వినిపిస్తూనే ఉన్నాయి. ప్రభుత్వ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని సమ్మెలు, నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు లాంటివని నిర్వహించడం కూడా చూస్తున్నాం. ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించే క్రమంలో ప్రకృతి సహజత్వానికి కొంత వరకు ప్రతికూల ఫలితాలు కలుగవచ్చు. ఇటీవల దేశంలో చేపట్టిన రెండు భారీ అభివృద్ధి ప్రాజెక్టులైన 'దియోధర్ అంతర్జాతీయ విమానాశ్రయం' బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ రహదారులను మన ప్రధాని ప్రారంభించారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు కనీస అవసర మౌలిక వనరుల కల్పన నిమిత్తం చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టుల వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందని కొన్నిస్వచ్ఛంద సంస్థలు, పర్యావరణానికి తామే అసలైన యజమానులమని భావించే సమూహాలు గొంతుచించుకున్నప్పటికీ ప్రయోజనం కనిపించడం లేదు. దేశ ప్రధాని ఫిబ్రవరి 2020లో శంకుస్థాపన చేసిన బుందేల్ ఖండ్ ఎక్స్‌ప్రెస్ హైవే 14,850 కోట్ల వ్యయంతో 296 కి.మీ మేర నాలుగు వరుసల ఎక్స్‌ప్రెస్ రహదారిని రికార్డు సమయంలో 29మాసాల్లో నిర్మించడం విశేషంగా పేర్కొనబడింది. అన్ని రంగాల్లో వెనుకబడిన యూపి, యంపి రాష్ట్రాల్లో భాగమైన బుందేల్‌ఖండ్ ప్రాంతంలో ఎలాంటి మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన భారీ ప్రాజెక్టులు రాకుండా గత పర్యావరణ పరిరక్షణ సంఘాలు అడ్డుకున్నాయి. ఈ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో చిత్రకూట్ నుండి ఢిల్లీకి ప్రయాణ సమయం నాలుగు గంటల వరకు తగ్గుతున్నదని, ఈ సౌకర్యంతో ఈ ప్రాంతం అభివృద్ధి వెలుగులను చూడనుందని విశ్లేషకులు అంటున్నారు. నీటి కొరత అధికంగా ఉన్న బుందేల్‌ఖండ్ ప్రాంతవాసులు జీవనోపాధి కోసం సమీప పట్టణాలకు వలసలు వెళ్లడం సర్వసాధారణంగా జరుగుతూనే వస్తున్నదని గుర్తు చేసుకోవాలి. దియోధర్ అంతర్జాతీయ విమానాశ్రయం, బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో ఈ వెనుకబడిన ప్రాంతాల ప్రజలు నవ్య డిజిటల్ లోకానికి దగ్గర కానున్నారు. దియోధర్ ప్రాంతం చిన్న, మధ్యతరహా పరిశ్రమల నిలయంగా పేరొందింది. జార్ఖండ్‌లోని ఈ వెనుకబడిన ప్రాంతంలో డాబర్ కంపెనీ పరిశ్రమ కూడా పనిచేస్తున్నది. గతంలో ఈ ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణాలను పర్యావరణవేత్తలు తమ ఆందోళనలతో నిన్నటివరకు నిలువరించగలిగారు. గతంలో



పశ్చిమ బెంగాల్‌లో తలపెట్టిన 'టాటా నానో' ప్రాజెక్టును పలు యన్‌జిఓలు వ్యతిరేకించడం, స్థానిక అమాయకులను సామ దాన భేద దండోపాయాలు ప్రయోగించి ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆందోళనలు చేయడంతో పనులను మధ్యలోనే ఆపేసి టాటా కంపెనీ బయటకు రావడం మనకు గుర్తుంది. దేశ సత్వర సుస్థిరాభివృద్ధిలో కీలకపాత్రను నిర్వహించే భారీ ప్రాజెక్టులు వెనుకబడిన ప్రాంతాల్లో రాకుండా ఆర్థిక లాభాపేక్ష కలిగిన పర్యావరణ సంఘాలు నిరంతరం ఆందోళనలు చేస్తూ నిబద్ధతగల సంఘాలకు కూడా చెడ్డపేరు తెచ్చేలా, ప్రగతిని అడ్డుకోవడం దేశ నలుమూలల పలు సందర్భాల్లో జరుగుతోంది. అదేవిధంగా ఒడిశా రాజధాని భువనేశ్వర్ సమీపంలో జె.కెస్టీల్ కంపెనీ 1174 హెక్టార్లలో ఏడాదికి 13.2 మిలియన్ టన్నుల ఉక్కును తయారు చేయగల పరిశ్రమ పనులను నిలువరించడానికి నేటి పర్యావరణప్రేమికులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. తమిళనాడు తుతుకుడిలో వేదాంత కంపెనీ కాపర్ లోహ పరిశ్రమ అదనంగాసాలీనా ఉత్పత్తిని నాలుగు లక్షల టన్నుల నుంచి ఎనిమిది లక్షల టన్నులకు స్థాయికి పెంచడానికి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద కాపర్ పరిశ్రమగా నిలిపేందుకు పనులను ప్రారంభించగా ఆందోళనల వల్ల పరిశ్రమల స్థాపన ఆగిపోవడంతో 20వేల మంది ప్రత్యక్ష ఉద్యోగులు, పరోక్షంగా దాదాపు లక్షప్రజలు ప్రభావితం అవడం జరిగింది. ఇలాంటి భారీ పరిశ్రమలు, ప్రాజెక్టులు రాకుండా అడ్డుకునే అశాస్త్రీయ, అనాలోచిత, అసంబద్ధ మేధావులు, ఆందోళనకారులు యాజమాన్యాలతో కాని, ప్రజావేదికపై బహిరంగ చర్చలకు గాని రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేయడం చూశాం. భారీ పరిశ్రమలురాకుండా విదేశీ, స్వదేశీ బడాబాబులు తమ స్వార్థప్రయోజనాలకు కృత్రిమ పర్యావరణ ఉద్యమాలకు ఊపిరిపోస్తూ వాటి స్థాపనకు ఉత్పత్తులను అడ్డుకోవడం పరిపాటిఅయింది. జపాన్ సంస్థ ఆర్థిక సహాయంతో కేంద్ర రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన అహ్మదాబాదు ముంబాయి హై స్పీడ్ రైల్ కారిడార్ ప్రాజెక్టుకు నిన్నటి ఉద్ధవ్ థాకరే నేతృత్వ మహారాష్ట్ర ప్రభుత్వం అటవీ, భూసేకరణలను ఇవ్వకపోవడంతో 1,10,000 కోట్ల (జపనీ సంస్థ పెట్టుబడులు 88వేల కోట్లు)పనులు ఆగిపోయాయి. నేడు ఏక్‌నాథ్‌షిండే నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం వెంటనే ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడం జరిగింది. ప్రపంచ జనాభాలో 17శాతంగా ఉన్న భారతదేశం కేవలం ఐదుశాతం ప్రపంచ కార్బన్ ఉద్గారకాలకు కారణం అవుతున్నదని మరిచిపోరాదు. ప్రభుత్వాలు, పర్యావరణ ప్రేమికులు అభివృద్ధికి, వాతావరణ మార్పులకు సమప్రాధాన్యాన్ని ఇస్తూ, పర్యావరణానికి కనిష్టహానితో భారీప్రాజెక్టులను రూపకల్పన చేస్తూ మారుమూల ప్రాంతాలకు అభివృద్ధిఫలాలను రుచి చూపవలసిందే. వాతావరణ మార్పులప్రచారం, అమలులో భారత ప్రభుత్వం నిబద్ధతతో అంతర్జాతీయ జి7, ఐ2యూ2, క్వాడ్ సమావేశాల్లో తన వాదనలు వినిపిస్తూనే ఉన్నది. తీవ్రవాతావరణ మార్పులకుకారణమైన పరిశ్రమలను స్థాపించతలపెట్టిన స్వార్థపర 'మేధా'వుల నిరసనలను అదుపుచేస్తూ భారీ ప్రాజెక్టులతోపాటు దేశ సుస్థిరాభివృద్ధిదిశగా చిన్నమధ్యతరహా పరిశ్రమలను నెలకొల్పుతూ అభివృద్ధి చెందినదేశంగా భారతాన్ని నిలుపుదాం. అన్నివర్గాలకు చెందిన అణగారిన బడుగులబతుకుల్లో ప్రగతి వెలుగులు చూపుదాం. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 24 గంటల్లో రెండోసారి ఎన్సీపి అధినేతను కలిసిన అజిత్‌పవార్

**ముంబయి,జులై 17:** మహారాష్ట్ర రాజకీయాల్లో ఎన్సీపీ ప్రకంపనలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈవారంలోనే రెండు పర్యాయాలు అజిత్‌పవార్ ఇంటికి వెళ్లిన అబ్బాయి అజిత్‌పవార్ సోమవారం మరోసారి అజిత్‌పవార్‌ను కలుసుకుని చర్చలుజరిపారు. వెళుతూ వెళుతూ ఆయనతోపాటే కేబినెట్‌మంత్రులు, పవార్ విధేయులనుకూడా తీసుకువెళ్లారు. ఆయన ఆశీస్సులు పొందేందుకు పవార్ వద్దకువెళ్లినట్లు పైపైకి చెపుతున్నా ఎన్‌డిఎ సమావేశానికి ఆహ్వానించేందుకు వెళ్లినట్లు తెలుస్తోంది. ప్రఫుల్‌పటేల్‌వంటి పవార్ విదేయులు కూడా మళ్లీ పెద్దాయన్ను కలిసి ఆశీస్సులు పొందామని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత వీరంతా మళ్లీ శరద్‌పవార్‌ను కలిసారు. అజిత్‌వర్గం చెప్పిన అంశాలన్నింటినీ శరద్‌పవార్ ఓపిగ్గా విన్నారని సీనియర్‌నాయకులు తెలిపారు. ఇదిలా ఉంటే శరద్‌పవార్ వర్గం నాయకులు ఢిల్లీలో న్యాయసలహాలను కోరినట్లు తెలుస్తోంది. తిరుగుబాటు ప్రకటించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటువేసేందుకు వీలుగా అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేలతో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టించేందుకు పవార్ యోచిస్తున్నందువల్లనే అజిత్‌వర్గం ఆయన్ను కలిసి చర్చలుజరిపినట్లు తెలుస్తోంది. న్యాయసలహాలుపొందిన పవార్ వర్గం ప్రతిపక్ష బెంచిల్లోనూ కూర్చోవాలని నిర్ణయించింది. అంతేకాకుండా తమ తీర్మానాన్ని అసెంబ్లీ స్పీకర్‌కు ఇవ్వాలని కూడా నిర్ణయించింది.



ప్రఫుల్‌పటేల్, అజిత్‌పవార్‌లు ఇద్దరూ కూడా 18వ తేదీ ఢిల్లీలో జరిగే సమావేశానికి వెళ్లనున్నట్లుప్రకటించారు. అంతకుముందు ఎమ్మెల్యేలు అజిత్‌వర్గంనేతలు మాట్లాడుతూ శరద్‌పవార్‌నుకలిసి పార్టీని ఐక్యంగా ఉంచాలని విజ్ఞప్తిచేసినట్లు సమాచారం. అయితే పవార్ మాత్రం అందరు చెప్పింది కూడా ఓర్పుగా విన్నారు. ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. 24గంటల్లో రెండోసారి కలిసేందుకువెళ్లిన అజిత్‌వర్గం ఈసారి ఎలాంటి ముందస్తు అపాయింట్‌మెంట్ లేకుండానే నేరుగా వెళ్లికలిసారు.

అజిత్‌వర్గం నేతలందరు చెప్పింది ఓర్పుగా విన్న తర్వాత పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ తాను ఎప్పటికీ ప్రగతిశీల రాజకీయాలనే కొనసాగిస్తానని, ఎన్డీయేలో చేరి బిజెపికి మద్దతిచ్చే ప్రసక్తేలేదని స్పష్టంచేసారు. 82 ఏళ్ల ఎన్సీపీ వ్యవస్థాపకుడు వివిధ ప్రతిపక్ష పార్టీలను ఏకంచేసి 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు విశేష కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్సీ ఈపలో చీలిక వచ్చినతర్వాత అజిత్‌పవార్ ప్రతిపక్ష ర్యాంక్‌ను వీడి డిప్యూటి సిఎంగా పదవీప్రమాణంచేసారు. అయినా కూడా శరద్‌పవార్‌తోసన్నిహిత సంబంధాలనే కోరుకోవడం వెనుక ఫిరాయింపు అస్త్రం ప్రయోగించకుండా ఉండేందుకేనని స్పష్టం అవుతోంది.

# సాగర్ వద్ద కారు, ట్రక్కు ఢీ

## ఆరుగురు మృతి, మరొకరికి గాయాలు



**సాగర్(మధ్యప్రదేశ్), జులై 17:** రాష్ట్రంలోని సాగర్ జిల్లాలోని సనోధా జటశంకర్ లోయవద్ద ప్రయాణీకులతో వెళుతున్న ఎస్‌యువీ ఒక ట్రక్కును ఢీకొనడంతో ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే భయంతో ట్రక్కుడ్రైవర్ వాహనాలను విడిచి పరార య్యాడు. తీవ్ర గాయాల పాలైన వ్యక్తి లను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పోలీసుల వివరాలప్రకారం ఎస్‌యువి కారులో ఏడుగురు ప్రయాణిస్తున్నారు. ఎంపి లోని సాగర్‌నుంచి గఢాకోటకు వెళుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. దీనితో కారు అక్కడికక్కడే తీవ్రంగా దెబ్బతినగా ట్రక్కు ఒక చెట్టును ఢీకొంది. అత్యంత వేగంగా చెట్టును ఢీకొనడంతో ఆ వృక్షం కూడా కూలిందని పోలీసులు తెలిపారు. సాగర్‌ఎస్‌పి అభిషేక్‌శర్మ మాట్లాడుతూ కారులో ఏడుగురు ప్రయాణిస్తున్నారు. వారిలోని నలుగురు చనిపోగా మరో ఇద్దరు ఆసుపత్రిలో మరణించారు. తీవ్రంగా గాయపడిన మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ప్రమాదస్థలానికి పోలీస్ ఉన్నతాధికారులు చేరుకుని ప్రమాదం వివరాలను సేకరించారు. ట్రక్కు డ్రైవర్‌ను పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నట్లు ఎస్‌పి అభిషేక్‌శర్మ చెప్పారు.

# బైడెన్ సర్కారులో మరో భారత-అమెరికన్‌కు కీలక పదవి


**వాషింగ్టన్, జులై 17:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వంలో మరో భారత-అమెరికన్‌కు కీలక పదవి దక్కింది. ప్రముఖ మహిళా పారిశ్రామికవేత్త, మాస్టర్ కార్డ్ సెంటర్ ఫర్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ వ్యవస్థాపకురాలు షమీనా సింగ్‌ను ఎగుమతుల మండలి' సభ్యురాలిగా బైడెన్ నియమించారు.



ఈ మేరకు అగ్రరాజ్య అధ్యక్ష భవనం శ్వేతసౌధం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఎగుమతుల మండలిలో షమీనా కీలక పాత్ర చేపట్టనున్నట్లు శ్వేతసౌధం తెలిపింది. తన నియామకంపై షమీనా ఆనందం వ్యక్తం చేశారు. ప్రెసిడెంట్ ఎగుమతుల కమిటీలో చేరడం గర్వంగా ఉందని తెలిపారు. ఈ మండలి అమెరికా అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రధాన జాతీయ సలహా కమిటీగా వ్యవహరిస్తుంది. వాణిజ్యం, ఎగుమతుల విస్తరణ, వాణిజ్య సంబంధ అంశాలపై ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలకు ఈ మండలి అధ్యక్షుడికి సలహాలు ఇస్తుంటుంది. షమీనా సింగ్ గతంలోనూ శ్వేతసౌధం, ప్రతినిధుల సభలో కీలక పదవులు చేపట్టారు. ఆసియాన్ అమెరికన్స్ అండ్ పసిఫిక్ ఐలాండర్స్‌పై మొదటి అధ్యక్ష సలహా కమిషన్‌కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. 2015లో అమెరికార్ప్స్ బోర్డు సభ్యురాలిగా అప్పటి అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆమెను నియమించారు. బైడెన్ యంత్రాంగంలో ఇప్పటికే దాదాపు 150కిపైగా మంది భారత అమెరికన్లు కీలక పదవుల్లో ఉన్నారు. తాజాగా షమీనా సింగ్ కూడా ఈ జాబితాలో చేరారు.

# అమెరికాలో పిడుగుల అలజడి 2,600 విమానాల రద్దు


**వాషింగ్టన్, జులై 17:** అమెరికాలో పిడుగులతో కూడిన వర్షాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. దీని కారణంగా దాదాపు 2,600 విమాన సర్వీసులను రద్దు చేశారు. దీంతోపాటు మరో 8వేల విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముఖ్యంగా దేశంలోని ఈశాన్య ప్రాంతంలో ఈ పరిస్థితి నెలకొన్నట్లు పేర్కొన్నాయి. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ సమాచారం ప్రకారం, ఈశాన్య ప్రాంతంలో 1,310 విమాన సర్వీసులు రద్దు కాగా, వాటిల్లో 350 న్యూజెర్సీలోని న్యూఆర్క్ లిబర్టీ అంతర్జాతీయ విమానాశ్రయంలోనే ఉన్నాయి. దీంతోపాటు జాన్ ఎఫ్ కెన్నడీ ఎయిర్‌పోర్ట్, లా గార్డియన్ ఎయిర్‌పోర్టుల్లో పలు సర్వీసులు రద్దు చేశారు. జెఎఫ్‌కె విమానాశ్రయంలో 318 రద్దు కాగా, 426 సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇక లా గార్డియన్‌లో 270సర్వీసులు రద్దుకాగా, 292 ఆలస్యంఆ ప్రయాణిస్తున్నాయి.



చాలా విమానయాన సంస్థలు అడ్వైజరీలను ట్విట్టర్‌లో పోస్టు చేశాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు బయల్దేరే ముందు, మరోసారి విమాన సమయాలను, వాతావరణ పరిస్థితులను చెక్ చేసుకోవాలని సూచించాయి. ఈశాన్య అమెరికా ప్రాంతంలో భారీ వర్షాలు పడుతుండడంతో పలు చోట్ల వరదలొస్తున్నాయి. న్యూయార్క్, న్యూజెర్సీ, కనెటికల్, పెన్సిల్వేనియా, మాస్సాచుసెట్స్, వెర్మాంట్ ప్రాంతాల్లో ఇప్పటికే అధికారులు వరద హెచ్చరికలు జారీచేశారు. ఈ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా మెరుపు వరదలు సంభవించే అవకాశం ఉందని నేషనల్ వెదర్ సర్వీస్ పేర్కొంది. ఇక కనెటికట్, మస్సాచుసెట్స్, న్యూహాంప్‌షైర్, న్యూయార్క్, రోడే దీవిలో టోర్నడో వచ్చే ప్రమాదం ఉందని కూడా హెచ్చరికలు జారీఅయ్యాయి. మరోవైపు అమెరికాలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాల్లో మాత్రం ఎండలు దంచి కొడుతున్నాయి. ఆదివారం రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వార్తలొస్తున్నాయి. ఆదివారం కాలిఫోర్నియాలోని డెత్‌వ్యాలీలో ఏకంగా 52 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ భూమిపై అత్యంత వేడిగా ఉండే ప్రదేశాల్లో డెత్‌వ్యాలీ కూడా ఒకటి. కాలిఫోర్నియా నుంచి టెక్సాస్‌దాకా శక్తిమంతమైన వేడి గాలులు వీస్తున్నాయని అమెరికా జాతీయ వాతావరణ సంస్థ వెల్లడించింది. సాధారణం కంటే 10 నుంచి 20 డిగ్రీల ఫారన్‌హీట్ అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపింది. ఆరిజోనా రాష్ట్రంలో పగటి మయం అధికంగా ఉంటోంది. రాజధాని ఫీనిక్స్‌లో వరుసగా 16రోజుల పాటు 109 డిగ్రీల ఫారన్‌హీట్ కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# ఎన్నికల ప్రచారంలో ఇడి: స్టాలిన్ ఘాటు వ్యాఖ్యలు

**చెన్నై, జులై 17:** మనీలాండరింగ్ కేసుకు సంబంధించిన దర్యాప్తులో భాగంగా తమిళనాడు మంత్రి కె.పొన్ముడి నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోమవారం సోదాలు చేపట్టారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. ఈడీ 'ఎన్నికల ప్రచారం'లో చేరిందంటూ దర్యాప్తు సంస్థలపై ఘాటు విమర్శలు చేశారు.



2007-2011 మధ్య గత డిఎంకె ప్రభుత్వంలో పొన్ముడి గనుల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో క్వారీ లైసెన్సు నిబంధనలను ఉల్లంఘించారని, గనుల కేటాయింపుల విషయంలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. ఇందులో భాగంగానే సోమవారం ఉదయం పొన్ముడి, ఆయన కుమారుడు, ఎంపి గౌతమ్ సిగమణి పొన్ నివాసాలు, కార్యాలయాల్లో అధికారులు తనిఖీలు జరిపారు. కాగా మనీలాండరింగ్ కేసులో రాష్ట్ర మంత్రి సెంథిల్ బాలాజీని ఈడీ గత నెల అరెస్టు చేసిన విషయం విదితమే. రోజుల వ్యవధిలోనే మరో మంత్రిపై ఈడీ దర్యాప్తును ముమ్మరం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కుట్రపూరితంగానే తమ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తోందని డిఎంకె మండిపడింది. విపక్షాల సమావేశం కోసం బెంగళూరు బయల్దేరిన సిఎం స్టాలిన్ తాజా సోదాలపై స్పందించారు. "ఇటీవలే పొన్ముడిపై ఉన్న రెండు కేసులను కోర్టు కొట్టేసింది. ఇప్పుడు ఈడీ సోదాలు చేపట్టింది. ప్రతిపక్షాల భేటీ నుంచి ప్రజల దృష్టికి మళ్లించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే మా కోసం తమిళనాడు గవర్నర్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పుడు ఈడీ కూడా ఈ ప్రచారంలో చేరింది. ఇక మా ఎన్నికల పని సులువుగా అవుతుందని భావిస్తున్నా' అంటూ సిఎం వ్యగ్యాస్త్రాలు గుప్పించారు. ఎన్నికల వేళ ఈడీ చేపట్టే ఈ దాడులు సాధారణమేనని, ఇలాంటి బెదిరింపులకు డిఎంకె భయపడదని అన్నారు. అటు కాంగ్రెస్ కూడా ఈ సోదాలను తీవ్రంగా ఖండించింది. "విపక్షాల భేటీకి ముందు తమిళనాడు మంత్రిపై దాడులు జరగడాన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. విపక్షాలను విడగొట్టేందుకు మోడీ ప్రభుత్వం రాసిన స్క్రిప్ట్ ఇది. మోడీ ప్రభుత్వం పాల్పడుతున్న ఈ రాజకీయ కుట్రలపై పోరాడేందుకు విపక్షాలన్నీ ఏకమయ్యాయి. ప్రజాస్వామ్యాన్ని అణచివేసేందుకు చేసే ఈ ప్రయత్నాలకు మ ఎన్నడూ తలొగ్గం' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే మండిపడ్డారు.

# తమిళనాడు మంత్రి, ఎంపి కుమారుడి ఇళ్లల్లో ఇడి సోదాలు

## రూ.60 లక్షల నగదు స్వాధీనం



**చెన్నై,జులై 17:** తమిళనాడు ఉన్నత విద్యాశాఖ మంత్రి కె పొన్ముడి, ఆయన ఎంపి కుమారుడు గౌతమ్ సిగమణిల నివాసాలనుంచి దర్యాప్తు సంస్థ బృందం 60 లక్షల నగదును స్వాధీనంచేసుకుంది. ఈ మొత్తంలో 10 లక్షల విదేశీ కరెన్సీ కూడా ఉందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు తెలిపారు. మనీలాండరింగ్ అభియోగాలపై తమిళనాడు మంత్రి, ఆయన కుమారుడి నివాసాల్లో సోదాలునిర్వహించిన ఈడీ నగదును స్వాధీనంచేసుకుంది. చెన్నై, విల్లుపురం ప్రాంతాల్లో ఈ దాడులు నిర్వహించింది. ఈసోదాలపై డిఎంకె తీవ్రంగా స్పందించింది. రాజకీయ కక్షతోనే ఈ దాడులునిర్వహిస్తున్నారన్నారు. 72 ఏళ్ల మంత్రి తిరుక్కోయిలూర్ నియోజకవర్గంనుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన కుమారుడు 49 ఏళ్ల సిగమణి కాళ్లకురిచి స్థానంనుంచి ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రిగా ఉన్న కాలంలో అనేక అవకతవకలు జరిగాయని ఆయనపై అభియోగాలు వచ్చాయి. 2007 నుంచి 2011వరకూ ఆయన గనుల మంత్రిగాపనిచేసారు. క్వారీలైసెన్సుల జారీలో నిబంధనలు అతిక్రమించారని, దీనివల్ల ప్రభుత్వానికి 28 కోట్ల నష్టం వాటిల్లిందని ఈడీ ఆరోపించింది. రాష్ట్రపోలీసులు కేసునమోదుచేసారు. దీని ఆధారంగానే మంత్రి, ఆయన కుమారుడిపై దర్యాప్తు చేసారు. మద్రాస్ హైకోర్టు గత జూన్‌నెలలో ఈకేసులో విచారణపై స్టేవిధించేందుకు నిరాకరించింది. ఎంపి కుమారుడు సిగమణి స్టే ఇవ్వాలన్న అభ్యర్థనను తోసిపుచ్చింది. తన కుమారుడిపేరిట మైనింగ్, క్వారీ లైసెన్సులు సంపాదించేందుకు మంత్రి అడ్డదారులు తొక్కారని అభియోగాలున్నాయి. మంత్రి తన కుమారుడు, ఇతర కుటుంబసభ్యులపేరిట లైసెన్సులు పరిమితికి మించి రెడ్‌శాండ్‌ను తవ్వి తీసారని ఆరోపించారు. యుపిఎ మిత్రపక్షాలతో కలిసి బెంగళూరు సమావేశంలో తమ డిఎంకె అధినేత పాల్గొంటున్నందునే ఈ దాడులు జరిగాయని, భయం నెలకొల్పేందుకు ఈడీ ఏజెన్సీలను ప్రయోగిస్తున్నారని డిఎంకెనాయకులు ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ ప్రతీకారమేనని, పార్టీ ప్రతినిధి ఎళంగోవన్ అన్నారు. ఎఐఎడిఎంకె నాయకుల అవినీతిపై కేంద్ర సంస్థలు ఏం చేస్తున్నాయని, గుట్కా కుంభకోణం ఏంచేసారని ప్రశ్నిస్తున్నారు. ఈడీ స్టాలిన్ కేబినెట్‌లోని మరో మంత్రిపైనా దర్యాప్తు చేపట్టారు. సెంథిల్ బాలాజీపై నగదు కొట్టండి ఉద్యోగం తీసుకోండి కుంభకోణం పరంగా మనీ లాండరింగ్ అభియోగాలు నమోదు చేసారు. సెంథిల్‌బాలాజీని అరెస్టుచేయడంపై స్టాలిన్ స్పందిస్తూ కేంద్రంలోని బిజెపి కూటమి ప్రభుత్వం ప్రతిపక్షాలను భయాందోళనలకు గురిచేసేందుకే ఈచర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు.



# దేశవ్యాప్తంగా రూ.2,381 కోట్ల డ్రగ్స్ ధ్వంసం!

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన షా

**న్యూఢిల్లీ, జులై17:** దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్వాధీనం చేసుకున్న 1.40 లక్షల కిలోల మాదకద్రవ్యాలను అధికారులు సోమవారం ధ్వంసం చేశారు. వీటి విలువ దాదాపు రూ.2,381 కోట్లు. ఆ ప్రక్రియను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ధ్వంసం చేసిన వాటిలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో హైదారబాద్ యూనిట్ స్వాధీనం చేసుకున్న 6590 కిలోలు, ఇండోర్ విభాగం స్వాధీనం చేసుకున్న 822 కిలోలు, జమ్మూ యూనిట్ స్వాధీనం చేసుకున్న 356 కిలోల డ్రగ్స్ ఉన్నాయి. వీటితో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన మాదక ద్రవ్యాల నిరోధక సంస్థలు సైతం మత్తుపదార్థాలను నాశనం చేశాయి. దీంతో ఈ ఏడాదిలో కేంద్ర ప్రభుత్వం నాశనం చేసిన డ్రగ్స్ మొత్తం 10 కిలోలలకు చేరుకుంది. వీటి విలువ సుమారు రూ.12 వేల కోట్లు.

# బాబాయి స్థానంనుంచే పోటీ చేస్తానన్న చిరాగ్‌పాశ్వాన్

## తన తండ్రి స్థానం తనకే ఇవ్వాలని కోరిన ఎల్జేపిచీఫ్

**న్యూఢిల్లీజులై 17:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయేతో కలిసి నడుస్తామని ప్రకటించిన ఎల్జేపీ నేత చిరాగ్‌పాశ్వాన్ సోమవారం న్యూఢిల్లీలో అమిత్‌షాతో భేటీ అయ్యారు. అంతేకాకుండా తమ పార్టీకి ఆరు లోక్‌సభ స్థానాలివ్వాలనికోరారు. ప్రస్తుతం తన చిన్నాన్న పశుపతి పరాస్ ఐదు స్థానాలతో ఉంటే ఒకస్థానం ఎక్కువగా ఆరుసీట్లు కావాలనికోరారు. 2019 ఎన్నికల్లో పాశ్వాన్‌జూనియర్‌పై తిరుగుబాటుప్రకటించి బాబాయి పశుపతి వేరుకుంపటి లేవదీసిన సంగతి తెలిసిందే. బిజెపి ముఖ్య వ్యూహకర్త, కేంద్ర మంత్రి అమిత్‌షాతో భేటీ అయిన చిరాగ్‌పాశ్వాన్ తనప్రతిపాదనలు ముందుంచినట్లు తెలుస్తోంది. బాబాయి, అబ్బాయిలమధ్య నలుగుతున్న వివాదాన్ని పరిష్కరించి ఎల్జేపీని ఒకే పార్టీగా మార్చాలన్నది ప్రస్తుతం అమిత్‌షా ఆలోచనల్లో ఒకటి అని చిరాగ్ వర్గీయులు చెపుతున్నారు. 18వ తేదీ ఎన్డీయే సమావేశానికి ముందు చిరాగ్ అమిత్‌షాతో కీలకభేటీ అయ్యారు. అలాగే హామ్ పార్టీ అధినేత జితన్ రామ్ మాంఝిని కూడా ఎన్డీయే ఆహ్వానించింది. వచ్చే ఎన్నికలకోసం అన్ని కులాల్లో సమతుల్యత



తెచ్చేందుకుగాను బిజెపి చిన్న పార్టీలను కూడా కలుపుకుని వెళ్లాలని చూస్తోంది. ప్రస్తుతం ఎల్జేపీలోని రెండు వర్గాలను విలీనంచేసే ప్రక్రియ భుజానికెత్తుకుంది. ఆరుశాతం ఓటర్లు చిరాగ్‌పాశ్వాన్‌కు మద్దతిస్తున్నారే కాని ఆయన బాబాయికి కాదని తేలింది. ముస్లిం యాదవ్ ఓట్లు, లవ్‌కుష్ అంటే కుర్మి, కోయిరీ కులాల ఓట్లు కూడా రాబట్టుకునేందుకు ఇపుడు బిజెపి గట్టిప్రయత్నాలనే చేస్తోంది. చిరాగ్‌పాశ్వాన్ చేస్తున్న డిమాండ్లను అంగీకరించినా బిజెపికి బీహార్‌లో అంత సులువేమీ కాదు. ఇపుడు బాబాయి పశుపతి పరాస్‌కు కేంద్ర మంత్రి నిత్యానంద్‌రాయ్ ఇప్పటికే రిక్త హస్తంచూపించారు. పరాగ్‌ప్రస్తుతం ఆహార పౌరసరఫరాల మంత్రిగా ఉన్నారు.ఆయన పోటీచేసిన స్థానాన్నే చిరాగ్‌పాశ్వాన్ డిమాండ్‌చేస్తున్నారు. హాజీపూర్‌స్థానంపైనే బాబాయి అబ్బాయిలు గురిపెట్టుకున్నారు. రామ్‌విలాస్ గత వైభవాన్ని తామే పొందాలన్నప ట్టుదలతో ఇద్దరూ ఉన్నారు. 2019లో పరాస్ ఈస్థానంనుంచి గెలిస్తే చిరాగ్ పాశ్వాన్ జాముయి స్థానంనుంచి గెలిచారు. ఇపుడు పరాస్ తన హాజీపూర్‌స్థానం వదులుకోనని మొండికేసారు. ఈప్రక్రియలో బిజెపి ముందు రెండుగ్రూపులు విలీనం కావాలని ఇద్దరికీ సర్దిచెపుతోంది. పరాస్ అందుకు ససేమిరా ఒప్పుకోవడంలేదు. నీ తండ్రి బతికున్న కాలంలోనే నీవు జాముయినుంచి ఎందుకు పోటీచేసావు హాజీపూర్‌నుంచి ఎందుకు పోటీచేయడంలేదని ప్రశ్నించారు. ఎల్జేపీ బీహార్‌చీఫ్ చిరాగ్‌పాశ్వాన్ వర్గం హాజీపూర్ సమస్య పరిష్కరించారని, అమిత్‌షాతో జరిగిన చర్చలు సానుకూలంగా ముగిసాయని చెపుతున్నారు. ఈసారి ఎన్నికల్లో చిరాగ్ హాజీపూర్‌సీటునుంచే పోటీచేస్తారని, పరాస్ వ్యాఖ్యలను తాము ఖాతరుచేసేదిలేదని చెపుతున్నారు. బీహార్‌లో 40 లోక్‌సభ సాథనాలున్నాయి.ఎన్‌డిఎ 39 స్థానాలు గెలుచుకోగా 17 స్థానాలు బిజెపి, 16స్థానాలు నితీష్‌కుమార్‌జెడియుకు లభించాయి. ఆరుస్థానాలు ఎల్జేఈకి వచ్చాయి. కాంగ్రెస్ ఒకస్థానం, లాలూప్రసాద్ ఆర్జేడీ ఒక్కస్థానం కూడా గెలుచుకోలేకపోయాయి.

# ఐదేళ్లలో 13.5 కోట్లమందికి పేదరికం నుంచి విముక్తి

**న్యూఢిల్లీ,జులై 17:** దేశవ్యాప్తంగా గడచిన ఐదేళ్లలో 13.5 కోట్లమంది పేదరికాన్ని అధిగమించి జనజీవనస్రవంతిలోకి వచ్చారని నీతి ఆయోగ్‌ప్రకటించింది. ఐదేళ్లలో దేశంలోని ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల్లో పేదరికం గణనీయంగా తగ్గిందని వివరించింది. జాతీయ భిన్నదృక్కోణాల పేదరిక సూచీ ఒక ప్రగతి నివేదిక 2023 పేరిట నీతి ఆయోగ్ నివేదిక విడుదలచేసింది. వైస్‌ఛైర్మన్ సుమన్ బేరి విడుదలచేసారు. 2015-16లో 24.85శాతం ఉన్న పేదరికం 2019-21 సంవత్సరాంతానికి 14.96శాతానికి తగ్గిందని, దీన్నిబట్టిచూస్తే 9.89శాతం తగ్గినట్లు స్పష్టం అయిందన్నారు. జాతీయ ఎంపిఐ గణాంకాలు, అదేసమయంలో ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలగణాంకాలను బేరీజువేసిన నీతి ఆయోగ్ మొత్తం 12 సుస్థిర లక్ష్యసాధన సూచీల ఆధారంగా మదింపుచేసినట్లు వివరించింది.



నీతి ఆయోగ్ విశ్లేషణ

గ్రామీణ ప్రాంతాల్లోనే పేదరికం గణనీయంగా తగ్గుతున్నదని 32.59 శాతంనుంచి 19.289శాతానికి దిగివచ్చినట్లు నీతి ఆయోగ్ వెల్లడించింది. అలాగే పట్టణ ప్రాంతాల్లోకూడా 8.65శాతంనుంచి 5.27శాతానికి పేదరికం తగ్గుముఖం పట్టినట్లు వివరించింది. మొత్తం 36 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలు, 707 పాలనా జిల్లాల్లో నిర్వహించిన సర్వే ప్రకారంచూస్తే భిన్నదృక్కోణాల్లో అంటే పలు విభాగాల్లో పేదరికం మరింతగా తగ్గిందని చెప్పారు. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్‌లలో ఈ తగ్గుదల కనిపిస్తోందని వివరించింది. ఐదేళ్లలో ఎంపిఐ విలువలు సగానికి తగ్గాయి. 0.117నుంచి 0.066శాతంగా ఉందని, పేదరికంలో ఉన్న జనసాంద్రత కూడా 47 నుంచి 44శాతానికి తగ్గినట్లు వివరించింది. ప్రభుత్వం పారిశుద్యం, పౌష్టికాహారం, వంటగ్యాస్, ఆర్థిక చేకూర్పు, సురక్షిత తాగునీరు, విద్యుత్ వంటివాటిపై ఎక్కువ ఫోకస్ పెట్టడంవల్లనే పేదరికం కూడా తగ్గిందని వివరించింది. మొత్తం ఎపిఐకి కొలమానంగా ఉన్న 12 పారామీటర్లలోను ఆశించినంతగా మెరుగుదలనమోదుచేసినట్లు తేలింది. ఇక పాఠశాల విద్య, పారిశుధ్యం, వంటగ్యాస్ విభాగాలు పేదరికాన్ని తగ్గిచడంలో కీలకపాత్రపోషించినట్లు నీతి ఆయోగ్ విశ్లేషించింది.

# మణిపూర్‌లో కాల్పులు ఇద్దరు మృతి

**ఇంఫాల్, జులై 17:** మణిపుర్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మిలిటెంట్లు ఒక మహిళను కాల్చి చంపారు. ఆమె ముఖంపైకాల్పులు జరిపారు. 24 గంటల్లో వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న లూసి మారిమ్(55) అనే మహిళపై మిలిటెంట్లు కాల్పులు జరిపారు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కాల్పుల అనంతరం నిందితులు ఘటనా స్థలం నుంచి పారిపోయారు. ఈ ఘటన తూర్పు ఇంఫాల్‌లోని కెయిబి హేకాక్ మాపాల్ గ్రామంలో చోటు చేసుకుంది. ఇదిజరిగిన కొన్ని గంటల్లోనే కాంగ్‌పోక్పి జిల్లాలోని తంగ్‌బుహ్ గ్రామంలో జాంగ్‌ఖోలున్ హౌకిప్ (34) అనే మరో వ్యక్తి కాల్పులకు బలి అయ్యాడు. మహిళ మృతితో సంబంధమున్న తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి బాంబులు, ఒక వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఆదివాసీ గిరిజన నాయకుల ఫోరం ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేసింది. "ఈ ఘటనలు చూస్తుంటే శాంతిభద్రతలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నియంత్రణ కోల్పోయినట్లు తెలుస్తోంది" అని ప్రకటనలో తెలిపింది. ఈ ఘటనలకు వ్యతిరేకంగా గిరిజన కమిటీ జాతీయ రహదారిపై 72 గంటల పాటు నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిసింది.

# మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు 4% డిఎ పెంపు

**భోపాల్, జులై 17:** అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న మధ్యప్రదేశ్‌లోప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు శాతం డిఎను పెంచుతున్నట్లు సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌ప్రకటించారు. సెహోర్‌జిల్లాలోని గిల్లారఖ్‌గ్రామంలో జరిగిన సామూహిక వివాహాల కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ ప్రభుత్వ ఉద్యోగులకు డిఎను పెంచుతున్నట్లుప్రకటించారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల మధ్య నాలుగుశాతం డిఎ వ్యత్యాసం ఉంది. ఇపుడు సిఎం ప్రకటనతో ఈ తేడా కూడా భర్తీ చేసినట్లు సిఎం తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని 230 స్థానాలకు ఈ ఏడాదిచివరిలో ఎన్నికలు జరుగుతాయి. నవంబరు ప్రాంతంలో ఎన్నికలు ఉంటాయని అంచనా. 2018 ఎన్నికల్లోచూస్తే హంగ్ అసెంబ్లీ ఏర్పడింది. కాంగ్రెస్ ఏకైక పెద్దపార్టీగా 114 స్థానాలతో వస్తే 109 స్థానాలు బిజెపికి వచ్చాయి. ప్రాథమికంగా కాంగ్రెస ప్రభుత్వం ఏర్పాటు చేసినా సీనియర్ రాజకీయ వేత్త కమల్‌నాథ్‌సిఎంగా బాధ్యతలుచేపట్టారు. గ్వాలియర్‌రాజు జ్యోతిరాదిత్య సింధియా తిరుగుబాటుతో ఎమ్మెల్యేలు తిరుగుబాటుచేసి బిజెపికి మద్దతు ప్రకటించడంతో శివరాజ్‌సింగ్ చౌహాన్ మళ్లీముఖ్యమంత్రిగా పాలన పగ్గాలు చేపట్టారు. ఇపుడు ఉద్యోగులకు వరాలు ప్రకటించిన సీఎం చౌహాన్ ప్రజలకు కూడా హామీలు కుమ్మరిస్తున్నారు. గత మార్చి 24వ తేదీ కేంద్ర ప్రభ్తువం ఉద్యోగులు, పింఛన్‌దార్లకు 38 శాతంనుంచి 42శాతానికి డిఎను పెంచింది. ఆ తర్వాత యుపి ప్రభుత్వం కూడా తమ రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు నాలుగు శాతం పెంచింది. గతనెలలోనే పంజాబ్‌ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ కరువుభత్యం బకాయిలపై వడ్డీని కూడా పెంచారు. ప్రసుప్తత డిఎరేట్, మూలవేతనం ఆధారంగా డిఎను లెక్కిస్తారు. మూలవేతనం 29 వేల రూపాయలుగా ఉంటే డిఎ 42శాతం అయితే 29,200రూపాయలను 42 శాతంతో భాగిస్తే వస్తుంది.

# ఇరాన్‌లో మళ్లీ హిజాబ్ గస్తీలు - రంగంలోకి నైతిక పోలీస్ విభాగం!

**తెహ్రాన్, జులై17:** హిజాబ్ ధరించలేదని ఓ యువతిని దారుణంగా కొట్టడంతో గతేడాది మహిళల ఆందోళనలతో ఇరాన్ దద్దరిల్లిపోయింది. అప్పట్లో నైతిక పోలీస్ విభాగాన్ని రద్దు చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసనలు తగ్గుముఖం పట్టాయి. కానీ ఇరాన్ అధికారులు మరోసారి బహిరంగ ప్రదేశాల్లో మహిళల డ్రెస్‌కోడ్ అమలుపై గస్తీలు నిర్వహించడం మొదలుపెట్టారు. మహిళల వస్త్రాలంకరణ, శిరోజాలను కప్పి ఉంచుకొన్నారా లేదా అనే అంశాలను వారు పరిశీలిస్తున్నారని ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది.



గత కొంతకాలంగా ఇరాన్‌లో అతివాద వర్గం నాయకులు హిజాబ్ గస్తీలను నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. దీంతో వీటిని పునరుద్ధరించినట్లు తెలుస్తోంది. ఇరాన్ అనుసరిస్తున్న షరియా చట్టం ప్రకారం మహిళలు ఖచ్చితంగా తమ శిరోజాలను హిజాబ్‌తో కప్పి ఉంచాలి. పొడవాటి వదులైన వస్త్రాలను ధరించాలి. ఈ అంశాలు అమలయ్యేలా దేశంలోని నైతిక పోలీస్ విభాగం పర్యవేక్షిస్తుంది. 2005లో ఈ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇది ఇరాన్‌లో ఒక ప్రత్యేక పోలీస్‌విభాగం. స్థానికంగా గస్త్ ఎ ఇర్షాద్‌గా పిలుస్తారు. పౌరులు ఇస్లామిక్ నైతిక విలువలను గౌరవించేలా చూడటం, సక్రమంగా దుస్తులు ధరించనివారిపై చర్యలు తీసుకోవడం వంటివి సిబ్బంది విధుల్లో భాగం. తాజా పరిస్థితిపై ఇరాన్ పోలీస్ ప్రతినిధి సయాద్ మాంటజెరోల్ మహిది మాట్లాడుతూ గస్తీ సమయంలో నిబంధనలు పాటించని మహిళలను తొలుత హెచ్చరిస్తాం. అప్పటికీ మా ఆదేశాలు పాటించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకొంటాం అని వెల్లడించారు. గతేడాది సెప్టెంబరులో అమీనీ అనే యువతి హిజాబ్‌ను సరిగా ధరించలేదన్న అభియోగంతో అక్కడి నైతిక విభాగం పోలీసులు టెహ్రాన్‌లో అరెస్టు చేశారు. ఈ క్రమంలోనే వారి కస్టడీలో తీవ్రంగా గాయపడి ఆమె మరణించింది.



విహెచ్ నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పొంగులేటి

## విహెచ్‌తో పొంగులేటి భేటీ

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో అందరితో కలిసి పనిచేయాలనే ఆలోచనతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారని మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. సోమవారం హనుమంతరావు ఇంటికి పొంగులేటి వెళ్లారు. ఆయనకు ప్రచారకమిటీ కో చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను కెసిఆర్ మరిచారు అందుకే పొంగులేటి శ్రీనివాసరెడ్డి కెసిఆర్‌ను విడిచి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో నా పూర్తి మద్దతు ఆయనకు ఉంటుంది. రాష్ట్రంలో మార్పులు ఖాయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వవైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళతామని విహెచ్ తెలిపారు. తనకు ప్రచారకమిటీలో కో చైర్మన్ పదవి ఇచ్చినందుకు అధిష్టానానికి రాష్ట్ర పిసిసి సిఎల్‌పి సహ ముఖ్య నేతలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఏగీత గీస్తే దానిని శిరసావహిస్తానని పొంగులేటి తెలిపారు.

## నీట్ ఆలిండియా కోటా సీట్లకు 20 నుంచి రిజిస్ట్రేషన్లు

ఒకటి, రెండు రోజుల్లో రాష్ట్ర కోటా సీట్ల కౌన్సెలింగ్ షెడ్యూల్

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2023లో ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్సీ(నర్సింగ్) కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరానికి ఆలిండియా కోటా సీట్ల భర్తీకి జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ(ఎంసీసీ) విడుదల చేసింది. ఈ నెల 20 నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించనుంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వైద్య కాలేజీల్లో 15 శాతం ఆలిండియా కోటా సీట్లు, డీమ్స్, సెంట్రల్ యూనివర్సిటీలు, అన్ని ఎయిమ్స్‌లు, పుదుచ్చేరి, కార్మిక జిప్‌మర్‌లలో ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్సీ(నర్సింగ్) సీట్లను భర్తీ చేయనున్నారు. కౌన్సెలింగ్‌ను 4 విడతల్లో నిర్వహించనున్నారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఈ నెల 27, 28 తేదీల్లో చేపట్టనున్నారు. రెండో విడత సీట్లను ఆగస్టు 16, 17 తేదీల్లో, మూడో విడత సీట్లను సెప్టెంబర్ 6, 7 తేదీల్లో చేపడతారు. మొదటి విడతలో ఈ నెల 20 నుంచి 25 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించారు. జులై 22 నుంచి 26 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం. 27, 28 తేదీల్లో సీట్ల కేటాయింపు.. 29న ఫలితాలను ప్రకటిస్తారు. జులై 30న ధృవపత్రాలను అప్‌లోడ్ చేయాలి. జులై 31 నుంచి ఆగస్టు 4 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఇక రెండో విడతలో ఆగస్టు 9 నుంచి 14 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశముంటుంది. ఆగస్టు 10 నుంచి 15 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం. ఆగస్టు 16, 17 తేదీల్లో సీట్ల కేటాయింపు చేస్తారు. ఆగస్టు 18న ఫలితాలను ప్రకటిస్తారు. ఆగస్టు 19న ధృవపత్రాలను అప్‌లోడ్ చేయాలి. ఆగస్టు 20 నుంచి 28 వరకు కాలేజీల్లో చేరాలి. ఇక మూడో విడత కౌన్సెలింగ్‌ను ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 4 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం. సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. సెప్టెంబర్ 6, 7 తేదీల్లో సీట్ల కేటాయింపు చేస్తారు. ఫలితాలను సెప్టెంబర్ 8న ప్రకటిస్తారు. సెప్టెంబర్ 9న ధృవపత్రాలను అప్‌లోడ్ చేయాలి. సెప్టెంబర్ 10 నుంచి 18 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. చివరి విడత కౌన్సెలింగ్‌కు సంబంధించి సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు రిజిస్ట్రేషన్ చేసు కోవాలి. సెప్టెంబర్ 22 నుంచి 24 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 25న సీట్ల కేటాయింపులు చేస్తారు. సెప్టెంబర్ 26న ఫలితాలను ప్రకటిస్తారు. సెప్టెంబర్ 27 నుంచి 30 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

## పిల్లలు పుట్టలేదని మనస్తాపంతో భార్యభర్తలు ఆత్మహత్య

**నర్సాపూర్, జులై 17, ప్రభాతవార్త:** పిల్లలు పుట్టలేదని మనస్తాపంతో భార్యభర్తలు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నర్సాపూర్ మండల పరిధిలోని అహ్మద్‌నగర్‌లో సోమవారం జరిగింది. అహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన నీరుడి లక్ష్మణ్(38) రాణి (34) ఏడేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వారి సంసారం సజావుగా సాగినా పిల్లలు కలుగలేదు. దీంతో ఆ బెంగతో జీవితం పై విరక్తి కలిగి భార్యభర్తలు ఆదివారం రాత్రి గడ్డి మందు తాగారు. గమనించిన కుటుంబీకులు హుటాహుటిన నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరిలించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరిలించారు. మళ్లీ అక్కడి నుంచి గచ్చిబౌలిలోని ప్రవేటు ఆసుపత్రికి తరిలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి భార్య రాణి మృతి చెందగా భర్త లక్ష్మణ్ పరిస్థితి విషమించడంతో సోమవారం ఉదయం మృతి చెందారు. నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రిలో ఇద్దరి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం శవాలను బంధువులకు అప్పగించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.



రాందాస్ అథవాలేకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

## పార్లమెంట్‌లో బిసి బిల్లు, కులగణన కొరకు ప్రధానిని ఒప్పించండి

కేంద్రమంత్రి రాందాస్ అథవాలేకు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం బిసికులగణన, పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి 50శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా ఒత్తిడి తెచ్చి ప్రధానమంత్రి తోమాట్లాడాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య, కేంద్ర మంత్రి రాందాస్ అద్వాలేని కోరారు. ఈమేరకు హైదరాబాద్ పర్యటనలో ఉన్న అథవాలేను బేగంపేట్‌లోని టూరిజంప్లాజాలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న కేంద్రప్రభుత్వాలు గత 75ఏళ్లుగా బిసిలకు ఏరంగంలోనూ జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వలేదన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక సామాజిక రంగాల్లో కనీస ప్రాతినిథ్యం లభించలేదని ..దేశసంపద సృష్టించే బిసిలు ఆసంపదను అనుభవించే హక్కుల లేకుండా పోతుందన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి స్పందిస్తూ బిసిలకు అన్నిరంగాల్లో సమాన వాటా ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైందని,స్వయాన ప్రధానమంత్రి బిసి అని కేంద్రమంత్రివర్గంలోనూ 27మంది ఉన్నారన్నారు. అయితే కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయడానికి, బిసిలబడ్జెట్ పెంచడానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య తెలిపారు.కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, నందగోపాల్, సుధాకర్, వేముల రామకృష్ణ, రాజ్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దే

విద్యుత్‌పై మాట్లాడే నైతికహక్కు కాంగ్రెస్‌కు లేదు
మూడు గంటల కరెంటు చాలన్న రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి
బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రైతులను చైతన్యపరుస్తాం: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



హన్మకొండలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త- హన్మకొండ:** దేశంలోనే సిఎం కెసిఆర్ పాలనలో రైతును రాజుగా మలిచి తెలంగాణ భూములను సస్యశామలంచేసి రైతుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత సిఎం కెసిఆర్‌దే అని విద్యుత్‌పై మాట్లాడే నైతికహక్కు కాంగ్రెస్ నేతలకు లేదని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం హన్మకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, స్టేషన్‌గన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్‌లతో కలిసి మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులకు సరిపోను విద్యుత్ లేక అన్నదాతలు అరిగోస పడ్డారని, ప్రతిపక్షంగా ఉన్న పార్టీలు రైతులతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు చేసేవార న్నారు.
తొమ్మిది సంవత్సరాలుగా సీఎం కేసిఆర్ ముందు చూపుగా కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టులను నిర్మించడమే కాకుండా రైతుకు 24గంటల ఉచిత విద్యుత్ అందించడం వలన రైతులు మూడు పంటలు పండిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. అంతేగాకుండా రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరాకు పదివేల రూపాయలను అందిస్తూ రైతు చనిపోతే ఆ కుటుంబానికి ఐదు లక్షల రూపాయల బీమాను అందిస్తూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను తెలంగాణ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఒక విద్యుత్‌పైనే సంవత్సరానికి 12వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని రైతుబందు కింద 72వేల కోట్ల రూపాయలను తెలంగాణ రైతులకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం అందించిందన్నారు. దేశంలోనే రైతును రాజుగా చేసిన ఘనత సీఎం కేసిఆర్‌ది అని అది చూసి ఓర్వలేని కాంగ్రెస్ నేతలు, విద్యుత్‌పై ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని రైతులకు మూడు గంటలు విద్యుత్ చాలన్న రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతంగానిక బహిరంగంగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల భూగర్భ జలాలు పెరిగి తెలంగాణ సస్యశ్యామలం అవుతుంటే కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్ తెలంగాణలో ప్రతిసారి సభలు పెట్టినప్పుడు అబద్ధపు మాటాలు చెబుతున్నారని మంత్రి ఎర్రబెల్లి రాహుల్ వాఖ్యలను తప్పుపట్టారు.
కాంగ్రెస్ కల్లెబొల్లి మాటలను ప్రజలు తిప్పికొట్టేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీలో రైతులందరిని ఏకంచేసి సమావేశ పరిచి చైతన్యవంతులను చేస్తామని ఇప్పటికే రైతులు గ్రామ రైతు సేవాసమితి కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో విద్యుత్‌పై పలు తీర్మానాలు చేసి పంపించారని దయాకర్‌రావు వివరించారు. తెలంగాణలోని పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మరోసారి రాభోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేసిఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించడాన్ని తెలంగాణలోని కాంగ్రెస్, బిజెపిలు ఓర్వలేక తెలంగాణ ప్రజలను పక్కదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచే ప్రత్యేక కార్యక్రమం

విద్యా మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో సామాజిక- భావోద్వేగ నైపుణ్యాలను పెంపొందించే ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్నట్టు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. సోమవారం తన కార్యాలయంలో జరిగిన విద్యా శాఖ పనితీరును సమీక్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో ఢిల్లీ తరహా విధానాన్ని ఇక్కడ అమలు చేయబోతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల విశ్వాసం, మానసిక మరియు భావోద్వేగ శ్రేయస్సు సామాజిక నైపుణ్యాలు దెబ్బతినకుండా వారిలో మనోస్థైర్యం కల్పించనున్నట్టు మంత్రి తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాకు ఒక పాఠశాల చొప్పున ఎంపిక చేసి ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్టు మంత్రి తెలిపారు. విద్యార్థుల్లో ప్రతికూల పరిస్థితులను, ఇబ్బందులను తొలగించి భవిష్యత్ పట్ల ఆశావాద దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం ఎంపిక చేసిన పాఠశాలల్లో ఇద్దరేసి ఉపాధ్యా యులకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు మంత్రి తెలిపారు.
విద్యార్థి దశలోనే వ్యాపార ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు. మొదటి దశలో 8 జిల్లాల్లోని 24 మోడల్ స్కూళ్లను ఎంపిక చేసి 2500 మంది విద్యార్థులను వ్యాపార ఆవిష్కరణల పట్ల ప్రోత్సహించనున్నట్టు మంత్రి తెలిపారు. ఇందులో మెరుగైన 1500 ఆవిష్కరణలను ప్రోత్సహించి ఒక్కో ఆవిష్కరణకు రెండు వేల రూపాయాలను అందజేసి ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు.
వీరితో ప్రత్యేక ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేసి, వీరిని భవిష్యత్‌లో ఉత్తమ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య సంచాలకులు శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి మార్పు కోసం

## ఢిల్లీలో బిజెపి నేతలను కలిసిన మంత్రి కెటిఆర్

టిపిసిసి అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని మార్చడం కోసమే ఢిల్లీలో బిజెపి నేతలను కెటిఆర్ కలిశారని టిపిసిసి అధికార ప్రతినిధి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ లో సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ ఢిల్లీలో మనిష్ సిసోడియాను అరెస్టుచేసినపుడు ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం లేదంటేనే బిజెపి-బిఆర్ఎస్ రహస్య మైత్రికి దర్పం పడుతుందని ఆరోపించారు. వచ్చె ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన జోస్యం చెప్పారు. వ్యవసాయం గురించి తనకకు మాత్రమే తెలిసినట్లు కెటిఆర్ మాట్లాడుతున్నారని కెసిఆర్ కుటుంబానికి రాజకీయ బిక్షపెట్టింది కాంగ్రెస్ పార్టీఅని ఆయన గుర్తుచేశారు. హారీష్‌రావును ఎమ్మెల్యేగా ఎన్నిక కాకపోయినా మంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. రేవంత్‌రెడ్డిని టిడిపి అంటగట్టేప్రయత్నం చేస్తు న్నా రని బషీర్‌బాగ్ కాల్పులుజరిగే సమయంలో రేవంత్‌రెడ్డి టిడిపిలో లేరనిఆయన చెప్పారు.ఆరోజులలో కెసిఆర్ టిడిపిలోఉన్నారన్నారు. రైతు వేదికల చర్చలో గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలని ఆయన కోరారు.తెలంగాణలో బిఆర్‌ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు.

## సత్ప్రవర్తన కలిగిన జీవిత ఖైదీలకు క్షమాభిక్ష పెట్టండి

సిఎం, గవర్నర్‌కు కుటుంబసభ్యుల విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** సత్ప్రవర్తన కలిగిన జీవితఖైదీలకు క్షమాబిక్ష పెట్టి విడుదల చేయాలని సిఎం కెసిఆర్, గరవ్నర్ తమిళిసైను ఆయా ఖైదీల కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ఖైదీల కుటుంబసభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు జైలు జీవితంలో సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను సంవత్సరంలో కనీసం ఒక్కసారైనా క్షమాబిక్షతో విడుదల చేసేవారని అందులోభాగంగానే తెలంగాణ ఏర్పడ్డాక 2016లో సుమారు వందమంది ఖైదీలను విడుదల చేసిందన్నారు. అలాగే 2020లో ఖైదీల విడుదలుక జీవో తెచ్చిందన్నారు. అందులో క్షమాబిక్షకు 390మంది ఖైదీలు అర్హులు కాగా తర్వాత జీవోలో మార్పులు చేయడం వల్ల ఏడు సంవత్సరాల శిక్షా కాలాన్ని 10సంవత్సరాలకు పొడిగించారన్నారు. అందువల్ల కేవలం 72మందినే అర్హులుగా గుర్తించి విడదల చేశారన్నారు. అతర్వాత గతేడాది అజాదికా అమృత్ మహోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదల కోసం ప్రభుత్వం జాబితాను రూపొం దించి ఆగస్టు 15న విడుదల చేస్తామని ప్రకటించిందని దీనికి రాష్ట్ర కేబినేట్ సైతం అమోదం తెలిపిందన్నారు. దీంతో జీవిత ఖైదు అనుభవిస్తున్న తమ కుటుంబ సభ్యులు విడుదల అవుతారేమోనని ఎంతో సంతోషపడ్డామని..జైలు గేట్ వద్దరెండు రోజులపాటు వేచిచూశామన్నారు కానీ అధికారులు విడుదల ఆప్రక్రియను వాయిదా వేశారన్నారు. తెలిసో తెలియకో క్షణికావేశంలో చేసిన తప్పుకు తమ కుటుంబసభ్యులు, కుటుంబపెద్దలు జీవిత ఖైదీలుగా అనుభవిస్తున్నారని అలా గడుపుతున్న వారిలో 60ఏళ్లు పైబడిన వృద్ధులు సైతం ఉన్నారన్నారు. ప్రభుత్వపెద్దలు స్పందించి వారికి క్షమాబిక్ష పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

# రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

రాహుల్‌ను విమర్శించే స్థాయి మంత్రి కెటిఆర్‌కు లేదు
మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని హితవు
రేవంత్‌రెడ్డి చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి
పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ధ్వజం



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్‌పార్టీ ధ్యేయమని రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి మంత్రి కెటిఆర్‌ది కాదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.కెటిఆర్ జగిత్యాల పట్టణ సందర్శన సందర్భంగా రాహుల్‌గాంధీపై విమర్శలు చేయడంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్‌గాంధీకి ఎడ్లు తెలియవు,వడ్లు తెలువదు అన్న కెటిఆర్ వ్యాఖ్యలపై ఎడ్లు,వడ్లు,ఎవుసం నీకు తెలుసా అని మంత్రి కెటిఆర్‌ను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. మీలాగా వాస్తవాలను వక్రీకరించడం రాహుల్‌గాంధీకి తెలియదని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ స్థాయి ఎక్కడా నువ్వు ఎక్కడ అని కెటిఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్ ప్రారంభించనప్పుడు కెటిఆర్‌కు కనీసం ఉచిత విద్యుత్ అంశంపై అవగాహన అయినా ఉందా, ఉచిత విద్యుత్ ఇచ్చినప్పుడు ఉపాధి కోసం విదేశాల్లో ఉన్నది మరిచిపోయావా అని కెటిఆర్‌కు గుర్తు చేశారు. రాహుల్‌గాంధీ జోడో యాత్ర కాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు దేశ సమైక్యత కోసం కృషి చేశారన్నారు. తెలంగాణలో రైతులు విద్యుత్‌పై అధికంగా ఆధారపడుతుండడంతో రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో రాష్ట్ర విభజనలో అధికంగా విద్యుత్ కేటాయించామని గుర్తు చేశారు. కల్లం కాడ వడ్లు జోకినం,దేశంలో ఎక్కడా లేనప్పుడు ఉచిత విద్యుత్ అందించామని, పరిశ్రమలకు కోత పెట్టి వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేశామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. రుణమాఫీ చేయకుండా నాలుగేళ్లు గడుస్తున్న మాట దాటవేసే దోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. ఇప్పుడు సాగుతున్న కేబినేట్ చంద్రబాబు మంత్రి వర్గమని జీవన్‌రెడ్డి ధ్వజమెత్తారు.
కాళేశ్వరం జాతీయ ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించకపోవడం మీ చేతకానితనం కాదా అని ముఖ్యమంత్రిపై జీవన్‌రెడ్డి నిప్పులు చేరిగారు.రాష్ట్రంలో ఐటిఐఆర్‌ను కొనసాగించలేకపోవడం మీ వైఫల్యం కాదా అని నిలదీశారు. రైతుకు సరిపడే నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి,పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు బండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణాలమాఫీపై పూటకో మాట.. రోజుకో వేషం

వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** రైతులకు సంబంధించిన రుణమాఫిపై దొరగారిది పూటకో మాట, రోజుకోవేషం అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. నమ్మిఓటేస్తే పథకానికే పంగనామాలు పెట్టి, రైతులకు ఎగనామం పెట్టిన మోసగాడు కెసిఆర్ అన్నారు. లక్ష మాఫీకి నాలుగు ఏళ్లుగా లక్ష మాటలు చెప్పించే తప్ప లక్ష్యం మాత్రం నెరవేర్చేలే అన్నారు. మాట తప్పం, మడమ తిప్పం, ఆరు నూరైనా నూరు ఆరైనా మాట ఇస్తే తల నరుక్కుంటం అంటూ రుణమాఫీపై చేసిన వాగ్దానాలు అన్నారు. దొర గడప దాటలే, రైతులకు రుణాలు మాఫీ కాలే, కెసిఆర్ బూటకపు హామిని నమ్మి ఓటేసిన పాపానికి రైతన్న బ్యాంకుల దగ్గర దోషిల నిలబడ్డారు. దేశ చరిత్రంలో అన్న పెట్టే రైతున్నకు డిఫాల్టర్ అనే ముద్ర వేసిన పాపం ద్రోహి కెసిఆర్‌కే దక్కిందన్నారు. రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు రైతుల ఇండ్ల మీద పడుతున్నారు. రైతు బంధు పైసలను వడ్డీల కింద జమ చేసుకుంటున్నారన్నారు. కాళేశ్వరం కట్టడానికి లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయ్, అప్పులు తెచ్చిన ఐదు లక్షల కోట్లు ఎక్కడికిపోయాయన్నారు. వివలాసాలకు, కొత్త భవనాలకు వందల కోట్లు ఎక్కడియ్? 35వేల ఎకరాలు అమ్మిన సొమ్మును ఎక్కడ పెట్టినట్లు అంటూ ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో అయితే బిఆర్ఎస్ అకౌంట్‌లో 12 వందల కోట్లు ఎట్లొచ్చాయన్నారు. పథకాలకు నిధుల ఊసు ఉండదు కానీ, దేశ రాజకీయాలకు ఫండింగ్ చేసేంత సొమ్ము కెసిఆర్ దగ్గర ఉంటుందన్నారు. మాట మీద నిలబడే దమ్ము కెసిఆర్ కుంటే తక్షణం 31 లక్షల మంది రైతులకు లక్షలోపు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో 230 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యం

- 2015-16లో తెలంగాణలో హరితహారం అంకురార్పణ
- రూ.700 కోట్లతో 179 చోట్ల అర్బన్ ఫారెస్టుల ఏర్పాటు
- ఈ యేడాది 19.29 కోట్ల మొక్కలు నాటాలన్నది లక్ష్యం



**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమమే కాకుండా భవిష్యత్తు తరాలకు మరేదైనా చేద్దాం అనే ఆలోచన మదిలో మెదిలిన వెంటనే ముఖ్య మంత్రి కెసిఆర్‌కు తెలంగాణాకు హరితహారం కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. భవిష్యత్తు తరాలకు భూగోళాన్ని పరిరక్షించడం, పర్యావరణ పరంగా సుస్థిరత అభివృద్ధిని చేయడమే ఒక మార్గం. వాతావరణ సమతుల్యం ఉండాలనే 33శాతం పచ్చదనం తప్పనిసరి పెరుగుతున్న జనాభాతో అవసరాలు పెరిగి అడవులు కనుమరుగు అవుతున్నాయి. దానితో వాతావరణంలో మార్పులు వచ్చి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వర్షపాతం తగ్గిపోతుంది. ఓజోన్ పొర క్షిణించిపోతుంది. వాతావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని వాటి ప్రభావాలను తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికతో ప్రతిష్మాటత్మక తెలంగాణాకు హరితహారం కార్యక్రమాన్ని 2015లో శ్రీకారం చుట్టింది.
తెలంగాణలో అటవీ విస్తీర్ణం 24శాతం నుంచి 33శాతం వరకు పెంచే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 2015-16లో తెలంగాణాకు హరితహారం కార్యక్రమాన్ని అంకురార్పన చేసింది. కేవలం ప్రభుత్వ పరంగానే కాకుండా ప్రజలను రైతులను భాగస్వాములను చేసి ఒక ప్రజా ఉద్యమంగా మలచి ముందుకు నడుతపుతుంది. హరితహారంలో రాష్ట్రంలో మొత్తం 230 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది. చైనా, బ్రెజిల్ తరువాత పచ్చదనాన్ని పెంచడంలో అతిపెద్ద మాన ప్రయత్నంగా ఖ్యాతికెక్కింది. ఈ కార్యక్రమం చేపట్టడంలో పర్యావరణ సమతుల్య కాపాడుకోవడంతో పాటు జీవనోపాధి కల్పన, మంచి వర్షపాతం నమోదు అవుతుంది. ప్రతి గ్రామంలో చెట్ల పెంపకాన్ని తప్పనిసరి తెలంగాణ ప్రభుత్వం చట్టం చేసింది. ప్రతి గ్రామంలో నర్సరీల చేసి, మొక్కలను నాటి వాటిని రక్షించి, గ్రామంలో పచ్చదనాన్ని పెంచి, పరిశుభ్రతను కాపాడాలని ఆ చట్టంలో పేర్కొన్నారు. గ్రామస్థాయిలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు హరిత రక్షణ మిటీలను ఏర్పాటు చేశారు. జియో ట్యాగింగ్ ద్వారా మొక్కలను పర్యవేక్షించడం జరుగుతుంది. పచ్చదనం పెంపొందించడంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్, సంస్థగత ప్లాంటేషన్, హోమ్ స్టెడ్ ప్లాంటేషన్, ఆగ్రో ఫారెస్ట్రీ ప్లాంటేషన్ పేరుతో మొక్కలు పెద్ద సంఖ్యలో నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది.
సవరించిన పంచాయతీరాజ్ చట్టం 2018, మున్సిపల్ చట్టం 2019లో పర్యావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం బడ్జెట్‌లో 10శాతం గ్రీన్ బడ్జెట్‌గా కేటాయించి, పచ్చదనాన్ని విస్తరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తొమ్మిది సంవత్సరాలలో రికార్డు స్థాయిలో 273కోట్ల మొక్కలను నాటారు. 2015-16లో తెలంగాణలో అటవీ విస్తీర్ణం 19,854 చదరపు కిలోమీటర్లు ఉండగా, 2023 నాటికి 26,969 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. ఫారెస్టు సర్వే ఆఫ్ ఇండియా నివేదికలో తెలంగాణాకు హరితహారం కార్యక్రమం ఫలితంగా రాష్ట్రంలో 7.70శాతం పెరిగిందని పేర్కొన్నారు. గతంలో పట్టణాల, నగరాల్లో పచ్చదనం కరువై, ఉద్యానవనాలు లేక ప్రజలు ఇబ్బంది పడేవారు. కానీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఒక నర్సరీతోపాటు 19,472 పల్లె ప్రకృతి వనాలు, 2275 బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. రహదారులను ఇరువైపులా మొక్కలను పెద్ద సంఖ్యలో పెంచడం జరుగుతుంది. పట్టణాలతో 700 కోట్ల రూపాయల వ్యయంతో 179 చోట్ల అర్బన్ ఫారెస్టులను ప్రభుత్వం ఏర్పాటుచేసింది.
తెలంగాణ ప్రభుత్వం వినూత్నంగా వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో హరితనిధిని ఏర్పాటు చేసింది. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు ఈ హరితనిధిలో భాగస్వాములయ్యారు. వీరందరి నుంచి సేకరించిన మొత్తంలో హరితనిధి ఏర్పాటు అయింది. హరితనిధికి నోడల్ ఏజెన్సీగా అటవీశాఖ వ్యవహరిస్తుంది. ప్రభుత్వ సంకల్పానికి ప్రజల సహాకారం తోడవ్వడంతో తెలంగాణకు హరితహారం కార్యక్రమం దిగ్విజయంగా ముందుకు సాగుతుంది. సుమారు లక్ష కిలోమీటర్ల మేర రాష్ట్ర వ్యాప్తంగా రహదరి వనాలను అవెన్యూప్లాంటేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. 13.44లక్షల ఎకరాల క్షీణించిన అడవులను పునరుద్ధరణ చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం 19.29కోట్ల మొక్కలను నాటాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. ఈ యేడాది అన్ని సాగునీటి ప్రాజెక్టుల స్థలాలు, కాలువల వెంట పచ్చదనం పెంచాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

## నేటితో పాలీసెట్ స్పాట్ అడ్మిషన్లకు గడువు ఆఖరు

### సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి నేటి(మంగళవారం)తో గడువు ముగియనుంది. స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు అదే కాలేజీలోని ఇతర బ్రాంచ్‌లలో మారడానికి స్లైయిడింగ్ ఇవ్వడానికి ఈ నెల 20 వరకు అవకాశం కల్పించినట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్లైయిడింగ్ ఇచ్చిన విద్యార్థులకు ఈ నెల 23న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 24న కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను ఈ నెల 28లోపుగా పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. స్పాట్ అడ్మిషన్లలో ఇంటర్నల్ స్లైయిడింగ్ పొందిన విద్యార్థులకు కూడా ఫీజురీయింబర్స్‌మెంట్ అవకాశం వర్తిస్తుందని కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులో స్పష్టం చేశారు.



## ప్రైవేట్ కాలేజ్‌లో ఫుడ్‌పాయిజన్

### 43 మంది విద్యార్థులకు అస్వస్థత

**వరంగల్ క్రైం, జులై 17 ప్రభాతవార్త:** వరంగల్ బట్టుపల్లిలోని ఎస్.ఆర్ ప్రైమ్ కాలేజ్‌లో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు. సంబంధిత కళాశాల నిర్వాహకులు ఆదివారం విద్యార్థులకు చికెన్‌తో భోజనం పెట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సాయంత్రం సుమారు 43 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని వారిలో 23 మందిని కళాశాల నిర్వాహకులు కాజీపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పేరెంట్స్ ఆసుపత్రికి వెళ్ళగా ఆసుపత్రి నిర్వాహకులు వారిని లోపలికి అనుమతించక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పిల్లల ఆరోగ్య పరిస్థితిపై తల్లిదండ్రులు ఆందోళన చెందగా ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు కళాశాల యాజమాన్యం, వైద్యులు చెప్పక పోయేసరికి ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. సమాచారం బయటకు రాకుండా యాజమాన్యం సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోయేసరికి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## వృత్తివిద్యా ఉపాధ్యాయులకు 1990 నుంచి సర్వీసు ఇవ్వాలి

### ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని వృత్తి విద్యా ఉపాధ్యాయులకు అక్టోబర్ 30, 1990 నుంచి సర్వీస్ ఇచ్చేలా ప్రయత్నం చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. సోమవారం రాష్ట్ర వృత్తివిద్యా ఉపాధ్యాయుల సమావేశం హైదరాబాద్‌లోని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. సమావేశంలో ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డితోపాటు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ వృత్తి విద్యా ఉపాధ్యాయులకు హైకోర్టు 30-10-1990 నఉుంచి సర్వీస్ ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన జీవోను ప్రభుత్వం నుంచి ఇప్పిస్తామని మరియు వృత్తి విద్యా ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్స్‌గా గుర్తించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. సమావేశంలో బలగం సినిమాలలో నటించిన వృత్తి విద్యా ఉపాధ్యాయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భిక్షమయ్యను పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు సన్మానించారు.

## డబుల్ బిల్లింగ్‌కు ఆస్కారమే లేదు.. సిబిఐ విచారణ చేసుకోవచ్చు

### మంత్రి ప్రశాంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 17:** మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న బాల్కొండ నియోజకవర్గంలో ఒకే పనికి రెండు విధాలుగా బిల్లులు డ్రా చేసుకున్నారని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ఆరోపణలపై తాజాగా మంత్రి ప్రశాంత్‌రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డబుల్ బిల్లింగ్‌కు ఆస్కారమే లేదని,నిధులు పక్కదారి పట్టలేదని, ఆరోపణలపై సిబిఐతో విచారణ చేసుకోవచ్చని మంత్రి ప్రశాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్ పెద్దవాగుపై నిర్మించిన హైలెవల్ వంతెన శిలాఫలకం వద్ద ఆదివారం ఎంపీ అర్వింద్ మంత్రి వేములపై ఆరోపణలు చేశారు. హైలెవల్ వంతెనకు రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద రూ.15 కోట్లు డ్రా చేసిన తర్వాత మళ్లీ స్పెషల్ అసిస్టెన్స్ ఫండ్ ద్వారా నిధులు తీసుకున్నారని అర్వింద్ పేర్కొన్నారు. జిల్లాలో 51 అభివృద్ధి పనులు చేపట్టగా, ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే 33 జరిగాయని, వాటికి డబుల్ బిల్లింగ్ చేసి 125 శాతం అధికంగా కమీషన్లు పొందారని అర్వింద్ ఆరోపించారు. అర్వింద్ ఆరోపణల నేపథ్యంలో మంత్రి వేముల స్పందిస్తూ సిబిఐతో విచారణ చేసుకోవచ్చని సూచించారు.

# విద్యుత్ సామర్థ్యంలో ఫ్రంట్ రన్నర్‌గా టిఎస్, ఎపి

## ముందువరసలో మరో మూడు రాష్ట్రాలు

## ఇంధన పొదుపు, ఉద్గార తీవ్రత తగ్గింపే లక్ష్యం

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త :** ఇంధన సామర్థ్య విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు అత్యుత్తమ పనితీరు కనరుస్తున్న రాష్ట్రాల కేటగిరిలో ముందు వరుసలో చోటు సంపాదించుకున్నాయి. అంతకు ముందు ఏడాది కంటే ఈ రెండు రాష్ట్రాలు మిగిలిన రాష్ట్రాల కంటే అత్యధిక అభివృద్ధిని కనపరచాయి. రాష్ట్ర ఇంధన సామర్థ్య సూచికలో (ఎస్ఇఇఐ) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో కర్నాటక, కేరళ, రాజస్థాన్‌లు కూడా పోటీ పడుతున్నాయి. ఈ ఐదు రాష్ట్రాలు 60 పాయింట్లతో ఫ్రంట్ రన్నర్ విభాగాల్లో ఉండగా, మరో నాలుగు రాష్ట్రాలు అస్సాం, హర్యానా, మహారాష్ట్ర, పంజాబ్‌లు 50 నుండి 60 పాయింట్లతో అచీవర్ విభాగంలో ఉన్నాయి. రాష్ట్ర స్థాయి ఇంధన సామర్థ్య కార్యక్రమాల ఫలితాలు, ప్రభావాలను ట్రాక్ చేయడానికి ప్రోగ్రామ్స్‌లో నిర్దిష్ట సూచికలు చేర్చబడ్డాయి. ఎనర్జీ-ఎఫిషియెంట్ ఎకానమీ (ఎఇఇఇ) సమన్వయంతో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫియెన్సీ (బిఇఇ) అభివృద్ధి చేసిన సూచిక ఇంధన సామర్థ్యం అమలులో రాష్ట్రాల 2021-22 వార్షిక పురోగతిని అంచనా వేసింది. ఇంధన పొదుపు, ఉద్గార తీవ్రత తగ్గింపు కోసం రాష్ట్ర లక్ష్యాలపై పురోగతిని ట్రాక్ చేయడంలో సహాయపడేందుకు ఇండెక్స్ రూపొందించబడింది. ప్రధానంగా ఫోకస్ రంగాలలో ఇంధన సామర్థ్యం కోసం ఆర్థిక సహాయం అందించడం, ఇంధన సామర్థ్య అమలులో అభివృద్ధి చెందుతున్న అవసరాలు, సవాళ్లను పరిష్కరించడానికి రాష్ట్రాలలలో సంస్థాగత సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం, రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఇంధన సామర్థ్య అమలులో ఆర్థిక సంస్థలు, ఇంధన సేవాల సంస్థలు, ఇంధన నిపుణులలో క్రాస్ ఫంక్షనల్ సహకారాన్ని మెరుగుపరచడం, మెయిన్ స్ట్రీమింగ్ ఎనర్జీ డేటా రిపోర్టింగ్, సెక్టార్ల పర్యవేక్షణకు సంబంధించిన అంశాలపై రాష్ట్రాల విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ సంస్థల్లో మార్పులు తీసుకువచ్చే దిశగా ఈ సిఫార్సులు అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇంధన పొదుపు, ఉద్గార తీవ్రత తగ్గింపు కోసం రాష్ట్ర విద్యుత్ సంస్థలకు సంబంధించిన లక్ష్యాల పురోగతిని ట్రాక్ చేయడం కోసం ఉత్తమ ప్రతిభ, సామర్థ్యం చూపిస్తున్న రాష్ట్రాల పనితీరును ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తోంది. ఎనర్జీ ట్రాన్సిమిషన్‌తో స్థిరమైన అభివృద్ధిని నిర్ధారించడం చాలా కీలకమైనదిగా బ్యూరో ఆఫ్ ఎనర్జీన ఎఫియెన్సీ స్పష్టం చేస్తోంది. లక్ష్యాలను సాధించడానికి 2070 నాటికి నికర జీరో ఆర్థిక వ్యవస్థకు మారడానికి కట్టుబడి ఉండగా, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకారం, న్యాయబద్ధమైన వనరుల కేటాయింపు, విధాన సమలేఖనంతో పాటు, క్రమబద్ధమైన పురోగతి ట్రాకింగ్ అత్యవసరమని ఈ సందర్భంగా వెల్లడించింది. వాతావరణ కట్టుబాట్లకు ప్రభావవంతంగా దోహదపడటానికి రాష్ట్రాల విద్యుత్ సామర్థ్యపు పురోగతిని, వాటి ఫలితాలను కాలనుగుణంగా ట్రాక్ చేయడం చాలా అవసరమని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ చెబుతోంది.

## రైల్వే క్రాసింగ్‌ల వద్ద రోడ్డు ప్రమాదాలకు చెక్

### ఇప్పటికే 28 ఆర్వోబిల నిర్మాణం పూర్తి.. త్వరలో మరో 23

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 17:** రాష్ట్రంలోని రైల్వే క్రాసింగ్‌ల వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు చెక్ పెట్టే దిశగా ఆర్వోబీల నిర్మాణం వేగంగా సాగుతోంది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఆర్వోబీల పనులు పూర్తయితే ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి కూడా వాహనదారులకు ఉపశమనం కలుగనుంది. రాష్ట్రంలోని పలు చోట్ల రైల్వే క్రాసింగ్‌ల వద్ద పట్టాలు దాటే క్రమంలో ప్రతీ ఏటా వందలాది మంది మృత్యువాత పడుతున్నారు. కొన్నిచోట్ల సిగ్నలింగ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, మరికొన్ని చోట్ల రైల్వే ట్రాక్‌లను తెలిపే సూచీబోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం ఈ పరిస్థితికి కారణం. దీంతో రైల్వే క్రాసింగ్‌ల వద్ద రోడ్డు ప్రమాదాలుచ,ట్రాఫిక్ జామ్‌లను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రూ.2,528 కోట్ల అంచనా వ్యయంతో 53 కొత్త ఆర్వోబీల నిర్మాణం చేపట్టింది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి,హైదరాబాద్,నల్లగొండ, మహబూబ్‌నగర్ తదితర జిల్లాలో ఎక్కువ సంఖ్యలో రైల్వే క్రాసింగ్‌లు ఉన్నాయి. వీటిలో చాలా చోట్ల మానవ రహిత రైల్వే క్రాసింగ్‌లు ఉండటంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

పలుచోట్ల గేట్లు ఉండటంతో ఆయా ప్రాంతాల్లో రెండు వైపులా గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నది. దీంతో గేట్ల వద్ద వాహనదారులకు గంటల తరబడి సమయం వృధా అవుతున్నది. ఆర్అండ్‌బి అధికారులు రైల్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రధాన ప్రాంతాలు,పట్టాణాలలో 53 రైల్వే క్రాసింగ్‌ల వద్ద ఆర్వోబీల నిర్మాణం చేపట్టారు. దీంతో ఇప్పటికే 28 ఆర్వోబీల నిర్మాణం పూర్తి కాగా, ప్రస్తుతం 25 ఆర్వోబీల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఏడాది చవరి నాటికి పూర్తవుతాయని రోడ్లు,భవనాల శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

## రష్యా ప్రభుత్వ శాఖల్లో

# ఐఫోన్ల వినియోగం బ్యాన్

**మాస్కో, జులై 18:** రష్యాలో ఇకపై అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం అమెరికాలో తయారయిన ఐఫోన్లను వినియోగించకూడదని నిషేధం విధించింది. పుతిన్‌ప్రభుత్వం ఉక్రెయిన్‌పై దండయాత్ర ప్రారంభించిన తర్వాత రష్యా అమెరికాలమధ్య కొనసాగుతున్న ప్రచ్ఛన్న ఆంక్షలయుద్ధం తెలిసిందే. అమెరికా ఆంక్షలకు ధీటుగా పుతిన్‌సైతం తనవంతుగా తాను నిషేధ కార్యాచరణను అమలుచేస్తున్నారు. ఐఫోన్లు వాడకం వల్ల అమెరికాప్రభుత్వం విద్రోహ కార్యకలాపాలుచేపట్టే అవకాశం ఉందని రష్యా అధికారులు భావిస్తున్నారు ఐఫోన్లను



ట్యాప్‌చేయడంద్వారా అమెరికా రష్యా రహస్య సమాచారం సేకరించే ప్రమాదం ఉన్నందున రష్యాలో ఇకపై ఐఫోన్లను వినియోగించవద్దంటూ పుతిన్ ఆదేశాలు జారీచేసారు. ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఏజెన్సీల్లో పనిచేసేవ్వరూ కూడా ఈనెల 17వ తేదీనుంచి ఐఫోన్లను వినియోగించ కూడదని ఆంక్షలు ప్రకటించింది. రష్యా వాణిజ్యశాఖ ఈ నిషేధం ఆంక్షల వివరాలను ప్రకటించింది. రష్యాలోని డిజిటల్ అభివృద్ధి మంత్రిత్వశాఖ ఈ ఆంక్షలను అమలుచేస్తామని తెలిపారు.

పాశ్చాత్య దేశాల ఆంక్షలతో నలుగుతున్న రోస్‌టెక్ ఇప్పటికే తాము రష్యా ఆంక్షలను అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. గత మార్చిలోనే రష్యా పార్లమెంటు అధికారులు ఐఫోన్లు వాడవద్దంటూ ఆదేశాలు జారీచేసింది.

## సభ్యత, సంస్కారం మరిచిన మంత్రి కెటిఆర్

### కాంగ్రెస్ శాసనసభపక్ష నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త :** మంత్రి కెటిఆర్ సభ్యత, సంస్కారం మరిచిపోయిన సంస్కారహీనుడిగా జాతీయ నాయుడు రాహుల్‌గాంధీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ శాసనసభ పక్షనేత భట్టివిక్రమార్క ఒక ప్రకటనలో తెలిపారు. దేశానికి ప్రధానమంత్రిగా కేంద్రమంత్రిగా అయ్యే అవకాశం ఉన్నప్పటికి ఆ పదవులను త్యాగం చేసిన వ్యక్తి రాహూల్‌గాంధీ అని ఆయన కొనియాడారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ఈ దేశం సమైక్యంగా ఉండాలని జాతి విచ్ఛినంకాకుండా ఆర్థికంగా మతపరంగా విభజనతో దేశం రెండు భారతదేశాలుగా ఉండకూడదని భారత్ జోడోయాత్రను చేశారని భట్టి శ్లాఘించారు. భారతజోడో యాత్ర దేశరాజకీయాలను ప్రభావితం చేస్తున్నదని, ప్రపంచమే రాహూల్‌వైపు చూస్తున్నదని ఆయన స్వోత్కర్షలతో ప్రకటనను విడుదలచేశారు. రాహూల్ వ్యవసాయపంట పొలాలలకు వెళ్ళి కూలీలతో కలిసి నాట్లు వేశారు. లారీలు ఎక్కి ట్రక్కు డ్రైవర్లతో ప్రయాణం చేసి వారి ఇబ్బందులు కనుగొన్నారు. మోటారు సైకిల్ రిపేర్ చేసే మెకానిక్‌ల జీవితాలు తెలుసుకున్నారు. దేశంలోని బడుగు బలహీనవర్గాలను నేరుగా కలుసుకొని వారి సమస్యలపై సంపూర్ణఅవగాహన కలిగి ఉన్నారని భట్టి వివరించారు.పచ్చకామెర్లు ఉన్నోడికి లోకం మొత్తం పచ్చగా వున్నట్లు పబ్బులు క్లబ్బులు గురించి ఆలోచించే చేసే కెటిఆర్‌కు పొలాలు పబ్బులువలె కనపడుతున్నాయని ఆయన దుయ్యబట్టారు. రాహూల్‌గాంధీ మెకానిక్ షాపులో బాధలు తెలుసుకుంటే ఆయనకు క్లబ్‌గా అనిస్తున్నదని అవహేళనచేశారు.

కెటిఆర్ ఏ ప్రపంచంలో బ్రతుకుతున్నాడో అర్థం అవుతుందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పబ్బులు, క్లబ్,డ్రగ్‌సంస్కృతి పెరిగిందని ఆయన పేర్కొన్నారు. పబ్‌లు క్లబ్‌ల వెనుక ఎవరు ఉన్నారో అందరికి తెలుసని విమర్శించారు. ఈదేశంకు హరితవిప్లవం శ్వేతవిప్లవం, కంప్యూటర్ రెవల్యూషన్, తీసుకువచ్చిన కుటుంబంకు చెందిన వ్యక్తి రాహూల్ గురించి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనుకకు తీసుకోవాలని కోరారు. అవినీతిలో కూరుకుపోయి అనేక కేసులలు ఎదుర్కొంటూ ఢిల్లీకి వెళ్ళి అమిత్‌షాను కలిసి సెటిల్‌మెంట్ చేసుకున్న నాయకడు రాహూల్ గాంధీకాదని నర్మగర్భంగా కెటిఆర్‌పై విమర్శలు ఎక్కుపెట్టారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన రాహూల్ గాంధీ దేశంలో పేదలు, రైతులు కార్మికులు బాగుపడాలని కోరుకుంటున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తపించే నాయకుడు రాహూల్ అని ఆయన కీర్తించారు. ప్రజాజీవితంలో వున్న కెటిఆర్ మానసికపరిస్థితి ఇలాంటి వ్యాఖ్యలతో ఎంత దుర్భలంగా ఉందో తెలుస్తుందని పేర్కొన్నారు.

## కెసిఆర్ హయాం అంటే నిజాం పాలనే..

### ధరణి అసమర్థత కప్పిపుచ్చేందుకు సర్కారు విఫలయత్నం: కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుని తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా నిజాం అప్రజాస్వామిక, నిరంకుశ పాలన కొనసాగుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తమను వ్యతిరేకించినవరిని, తమ నిర్ణయాలకు వ్యతిరేకంగా గళమెత్తేవారిని అడ్డంగా తొక్కిపడేస్తున్నా రన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను చూపించే మీడియాను నిషేదించడం, బ్యాన్ చేయడం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ఎత్తిచూపిస్తున్న మీడియా ప్రతినిధులను బహిరంగం బెదిరించడాలు జరుగుతున్నాయన్నారు. నాటి నిజాం పరిపాలనతో తెలంగాణ చూసిన అరాచకాలన్ని నేటి తొమ్మిదవ నిజాం పాలకుడైనా కెసిఆర్ పాలనలతో



తెలంగాణ ప్రజలకు కనిపిస్తున్నాయన్నారు. అధికారం కోసం ఎంతకైనా తెగించడం, తమను ఎదురించే వారిని అథపాతాళానికి తొక్కేయడం లక్ష్యంగా కెసిఆర్ సర్కారు పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ నిర్ణయాల కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు భరోసా కల్పించకుండా కల్వకుంట్ల కుటుంబ అహాకారపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ధరణివంటి సమస్యలు మరింత ఇబ్బందికరంగా మారుతున్నాయన్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం, కల్వకుంట్ల కుటుంబం వివాదాస్పదమైన ధరణి అంశంలో తమకే తప్పు తెలియదని చేతులు కడుక్కుందని ఓ ప్రకటన విడుదల చేసి చేతులు దులుపుకున్నారన్నారు. ధరణి కారణంగా తెలంగాణ ప్రజలు, మరీ ముక్యంగా రాష్ట్రంలో 75లక్షల మంది రైతులు, తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు, ప్రజల కష్టపడి సంపాదించుకున్న ఆస్తులను కబ్జా చేసుకుంటున్న వారి నుంచి భరోసా కల్పించాల్సిపోయి, తమ అసమర్థతను మరోసారి బట్టబయలు చేసుకుంటూ ఓ ప్రైవేటు కంపెనీ ద్వారా ప్రకటన కెసిఆర్ సర్కారు చేయించడం దుర్మార్గమైన చర్య అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల కారణంగా కలెక్టర్లపైన అదనపు భారం పడింది. దీన్ని మరిన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇది చాలదన్నట్లుగా జరుగుతున్న సమస్యలను సరిదిద్దుకునే ప్రయత్నంలో ప్రభుత్వ అసమర్థత మరింత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో భారత ప్రభుత్వ స్వామిత్వ యోజన ద్వారా పేదలకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా ఆస్తి ధృవీకరణ పత్రాలను, టైటిల్ డీడ్‌లను అందజేస్తుందన్నారు. అదే సమయంలో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం వైఫల్యాలను చవిచూస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించకపోగా, మరిన్ని ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. తన అసమర్థతతను కప్పిపచ్చుకునేందుకు ప్రైవేటు సంస్థలను ముందు నిలబెట్టి, దాని వెనుకు దాక్కునే ప్రయత్నం చేస్తుందన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

### నేడు వాయుగుండంగా మార్పు

### రాష్ట్రంలో మూడు రోజులు వానలు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త :** బంగాళాఖాతం వాయువ్య ప్రాంతంపై ఏర్పడిన గాలుల ఆవర్తనం ప్రభావంతో పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్‌పై అల్పపీడనం ఏర్పడింది. ఇది మండళవారం నాటికి దక్షిణ దిశకు కదిలే సూచనలు ఉన్న హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇది మరింత బలపడి వాయుగుండంగా తెలిపింది. మరోవైపు బంగాళాఖాతంలో ఈ నెల 18వ తేదీన మరో ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో వర్షాలు మరింత పెరుగుతాయని అంచనా వేసింది. వీటి ప్రభావంతో తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు తేలిక పాటి నుండి భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ నాగరత్న వెల్లడించారు.

## నేడు రూ.2 వేల కోట్ల రుణం

### బాండ్లు జారీచేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ

### తొలి క్వార్టర్‌లో సేకరించిన రూ.12,500 కోట్లు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం మరోసారి అప్పు చేయనుంది. 2 వేల కోట్ల రూపాయల రుణాన్ని తీసుకోనుంది. ఇందుకుగాను ఈ నెల 18వ తేదీన రిజర్వ్ బ్యాంక్ నిర్వహించే సెక్యూరిటీ బాండ్ల వేలంలో తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం అనుమతించడంతో 2 వేల కోట్ల రూపాయల రుణాన్ని సమీకరించుకోనుంది. దీని కోసం 21 ఏళ్ల కాలానికి 1,000 కోట్ల రూపాయలు, 23 ఏళ్ల కాలానికి మరో 1,000 కోట్ల రూపాయల చొప్పున సేకరించేందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ బాండ్లను జారీ చేసింది. దీనికి సంబంధించి మంగళవారం బహిరంగ మార్కెట్‌లో రిజర్వ్ బ్యాంక్ ఈ వేలాన్ని నిర్వహించనుంది. అలాగే మంగళవారం తెలంగాణతో పాటు, మరో ఎనిమిది రాష్ట్రాలు ఈ వేలం ద్వారా మొత్తం 12,430 కోట్ల రూపాయల మేర రుణాలను సేకరించనున్నాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు 1,000 కోట్ల రూపాయలు, తమిళనాడుకు 3 వేల కోట్ల రూపాయలు రుణం తీసుకోనున్నాయి.

కాగా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో 12,500 కోట్ల రూపాయల మేర రుణం సేకరించింది. ఈ రుణాన్ని ఏప్రిల్, మే, జూన్ నెలల్లో సేకరించింది. రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం బాండ్లను తనఖా పెట్టి ఈ వేలం ద్వారా ఈ మొత్తాన్ని తీసుకుంది. తాజాగా రెండో క్వార్టర్‌లోని జూలై నెలో 2 వేల కోట్ల రూపాయల మేర రుణాన్ని సేకరిస్తోంది. ఇక ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో బహిరంగ మార్కెట్‌లో 40,615.68 కోట్ల రూపాయల మేర రుణంగా సేకరించాలని తెలంగాణ సర్కార్ 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో వెల్లడించింది. గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో 53,970 కోట్ల రూపాయల చొప్పున రుణం సేకరించాలని నిర్ణయించినా, కేంద్ర ఆర్థిక నియంత్రణ కింద విధించిన ఆంక్షల కారణంగా 44,970 కోట్ల రూపాలకే పరిమితం అయింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత ఏడాది కంటే దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు కుదించి 40,615.68 కోట్ల రూపాయలకే పరిమితం అవుతోంది.

# సర్కారుకు తలపోటుగా మారుతున్న కస్టడీ మరణాలు

## నిందితుల సంరక్షణ విషయంలో నిబంధనలు పాటించని పోలీసులు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త :**రాష్ట్రంలో తరచూ వెలుగు చూస్తున్న కస్టడీ మారణాలు సర్కారుకు తలపోటుగా మారుతోంది. సైబరాబాద్ పరిధిలోని గచ్చిబౌలి లో ఆదివారం ఉదయం వెలుగుచూసిన కస్టడీ మరణంలో పోలీసుల వైఫల్యం లేదని అధికారులు చెబుతున్నా ఈ విషయాన్ని 10 గంటలకు పైగా రహస్యంగా దాచడం తో అందరిలో అనుమానాలు తలెత్తేందుకు ఆస్కారం ఏర్పడింది. ఒక్క గచ్చిబౌలియే కాదు ఇటువంటివి అనేకం గతంలోనూ జరిగిన గత ఘటనల నుంచి పోలీసులు పాఠాలు నేర్వక పోవడం విమర్శలకు తావిస్తోంది.

పోలీసు శాఖ బలోపేతానికి సర్కారు అనేక చర్యలు తీసుకుంటుండడం తెలిసిందే. ఈ క్రమంలోనే పోలీసు శాఖ గతంలో లేనంతగా బలోపేతం అయ్యింది. అయితే ఇదే సమయంలో పోలీసు శాఖలో కొందరు నిర్లక్ష్యంగా వుండడం, ఏమీకాదులే అని అతి ధీమాగా వ్యవహరించడంతో మొదటికే మోసం వస్తోంది. ఇందులో మొదటగా చెప్పాల్సింది కస్టోడియల్ మరణాలు. ఎక్కడైనా నేరాలు, ఘోరాలు, ఇతరత్రా గొడవలు జరిగినపుడు నిందితులను పోలీసులు శాంతి భద్రతలను కాపాడే క్రమంలో అదు పులోకి తీసుకోవడం లేదా అరెస్టు చేయడం జరుగుతుంటుంది. ఈ సమయంలోనే పోలీసులు నిందితులను కోర్టుకు హాజరు పరిచే వరకు లేదా వారి తరపున ఎవరైనా బెయిల్ పత్రాలతో వస్తే స్టేషన్ బెయిల్ ఇచ్చే అవకాశం వుంటే అప్పటి వరకు జాగ్రత్తగా చూసుకోవాల్సి వుంటుంది.

కానీ అనేక సందర్భాలలో పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకోవడం లేదా అరెస్టు చేసే సమయంలో వారిని ఆ తరువాత జాగ్రత్తగా కోర్టుకు తరలించే క్రమంలో నిర్లక్ష్యంగా లేదా ఏమరపాటుగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు ఉదాహరణ గతంలో మారెడ్‌పల్లి పోలీసు స్టేషన్‌లో నిందితుడి మరణం. బోనాల వేడుకల సమయంలో తప్పతాగి హోంగార్డుపై చేయి చేసుకున్నందుకు ఓ వ్య క్తిని పోలీసులు పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చారు. అయితే రాత్రి వేళ అతని గురించి ఎవరూ పట్టించుకోలేదు. దీంతో అతను స్టేషన్ ఆవరణలోనే నిద్రపోయాడు.

మరు సటి రోజు అతని కుటుంబీకులు వచ్చేసరికి అతిగా తాగివున్న అతని ఆరోగ్యం బాగా క్షీణించింది. దీంతో పోలీసులు హడావిడిగా కుటుంబ సభ్యులతో పాటు అతన్ని ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను చనిపోయాడు. దీని తరువాత బస్తీవాసులు మారెడ్‌పల్లి పోలీసు స్టేషన్‌పై దాడిచేసి బీభత్సం సృష్టించారు. ఈ ఘటనలో పోలీ సుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. తప్పతాగిన వ్యక్తిని రాత్రి వేళలో పోలీసు స్టేషన్‌లో వుంచడమే తప్పు అయితే అతని ఆరోగ్యం గురించి వాకబు చే యక పోవడం మరో తప్పు. దీని పర్యవసానంగా పోలీసు స్టేషన్‌పై స్థానికులు దాడిచేసి నిప్పు పెట్టారు. దీంతో ఆగ్రహించిన పోలీసులు 400 మందిపై కేసులు నమోదు చేసి అందరిని అరెస్టు చేశారు. ఇటువంటిదే మంగల్‌హాట్, ఉప్పల్ పోలీసు స్టేషన్‌లలోనూ జరిగాయి. మంగల్‌హాట్‌లో మద్యం మత్తులో వున్న వ్యక్తి భార్యను హింసించగా అతన్ని స్టేషన్‌కు తరలించారు. అయితే అతను బాత్‌రూంలో పడిపోయి చనిపోయాడు. ఈ విషయాన్ని చాలాసేపటి వరకు పోలీసులు గమనించలేదు.

ఇక ఉప్పల్‌లో ఓ నేరగాడు ఏకంగా బాత్‌రూంలోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెద్దపల్లిలో మరో వ్యక్తి పోలీసుల దాడిలో మరణించాడని వార్తలు రాగా దీనిని పోలీసులు ఖండించినా అప్పటికే పోలీసులకు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. దీనికి భిన్నంగా బేగంపేట్ పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తి పెళ్లయి భార్య, కూతురు కూడా వు న్న తరువాత సొ ంత మరదలితో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. దీంతో భార్య తన భర్తపై ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు అతగాడిని పిలిపించి భార్య ఎదుటే తీవ్రంగా మందలించారు. అయితే దీనిని అవమానంగా భావించిన ఆ వ్యక్తి ఇంట్లో ఉరివేసుకుని చనిపోయాడు. దీని తరువాత మృతుడి కుటుంబీకులు అర్ధరాత్రి వేళ బేగంపేట్ పో లీసు స్టేషన్ వద్ద నానా రభస చేశారు. ఇటువంటి ఘటనలు అనేకం జరిగాయని చెప్పాలి. ఈ ఘటనల నుంచి పోలీసులు ఇంకా పాఠాలు నేర్వలేదని గచ్చి బౌలి ఘటన తేటతెల్లం చేసింది. గచ్చిబౌలి ఉదంతాన్ని పరిశీలిస్తే శనివారం రాత్రి 11 గంటల సమయంలో నానాక్‌రాంగూడ వద్ద సెక్యూరిటీ గార్డులు, కార్మికులకు మధ్య ఒక సైట్ వద్ద గొడవ జరిగింది. ఈ సందర్భంగా నితీష్ కుమార్‌తో పాటు మరో ఇద్దరు గార్డులు కార్మికులను కొట్టారు. దీంతో పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేయగా ఈ ఫి ర్యాదుపై రంగంలో దిగిన గచ్చిబౌలి పోలీసులు ముగ్గురు గార్డులను స్టేషన్‌కు తరలించి రిసెప్షన్‌లోనే వుంచారు. అయితే ఆదివారం ఉదయం ఎనిమిదిన్నర గంటల స మయంలో నితీష్ కుమార్ వున్నట్లుంది కుప్పకూలాడు. దీంతో కంగారు పడ్డ పోలీసులు అతనికి సిపిఆర్ చేసి ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను చనిపోయాడు. దీనిపై విచారిస్తే మృతుడు నితీష్ కుమార్ (32)కు అస్తమా వుందని, సమయానికి భోజనం చేయాల్సి వుండడంతో పాటు ఆరోగ్యంపై జాగ్రత్త వహించాల్సి వుందని తేలింది.

ఈ విషయమై నితీష్ కుమార్ పోలీసులకు చెప్పాడో...? లేదో...? తెలియదు కానీ, పోలీసులు కూడా ఇతని గురించి పట్టించుకోలేదు. ఈ క్రమంలో అతను చనిపోయాడు. మామూలుగా నిందితులను స్టేషన్‌కు తీసుకువచ్చినపుడు వారి ఆరోగ్యం గురించి వాకబు చేయాల్సి వుంది. ఇదే సమయంలో రాత్రి వేళ స్టేషన్‌లో వారిని వుంచాల్సి వుంటే జాగ్రత్తలు తీసుకోవాల్సి వుంది. గచ్చిబౌలిలో అలా వ్యవహరించలేదు. దీని కారణంగా పోలీసులు విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇక ఆఖరుగా కస్టడీ మరణాన్ని పది గంటలకు పైగా రహస్యంగా వుంచారు. ఇది కూడా విమర్శలకు తావిచ్చింది.

# పవర్‌స్టార్‌ను ఇమిటేట్ చేసిన మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి గతంలో తన మెగా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళాశంకర్'లోని ఒక పాట చిత్రీకరణ నుంచి వీడియోను లీక్ చేశారు.. ప్రధాన తారాగణంతో కూడిన జామ్ జామ్ జజ్జనక అనే పాట ఇటీవల విడుదలైన అద్భుతమైన స ్పందన రాబట్టింది.. మెహర్ రమేష్ దర్శకత్వం



వహిస్తున్న ఈచిత్రాన్ని రామబ్రహ్మం సుంకర భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు. తాజాగా చిరంజీవి మరో వీడియోను లీక్ చేవారు.. ఈ వీడియో అభిమానులు, ప్రేక్షకులకు బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు.. మా కల్యాణ్‌బాబు తన సినిమాల్లో అపుడప్పుడూ నా ప్రస్తావన తీసుకురావటం, నా పాటలకు స్టెప్పులేయటం,నా డైలాగులన ఇమిటేట్ చేసి మిమ్మల్ని ఎంతగానో ఎంటర్‌టైనర్ చేస్తుం టారు. అదేవిధంగా నేను మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేయటానికి భోళాశంకర్‌లో తన పాట మేనరిజ మ్స్‌ను ఇమిటేట్ చేయటం జరిగింది.. అని చెప్పారు.. ఖుషి సినిమాలో యే మేరా జహా పాటలో పవన్‌కల్యాణ్ డ్యాన్స్‌ను అనుకరిస్తున్న చిన్న గ్లింప్స్‌ను పంచుకున్నారు. ఈ వీడియోలో యాంకర్ రష్మీగౌతమ్ కూడ కన్పించారు. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈచిత్రంలో తమన్నా, కీర్తిసురేష్,సుశాంత్ నటిస్తున్నారు.. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# విజయ్ ఆంటోనీ తాజా చిత్రం 'హత్య' రిలీజ్ డేట్

యంగ్ హీరోలు అడివిశేష్, సందీప్‌కిషన్ అతిథులుగా కోలీవుడ హీరో విజయ్ అంటోనీ నటిస్తున్న కొత్త చిత్రం 'హత్య' ప్రీరిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు.. ఈచిత్రాన్ని బాలాజీ కుమార్ తెరకెక్కిస్తున్నారు.. ఈచిత్రంలో విజయ్‌అంటోనీ డిటెక్టివ్ పాత్రలో కన్పించనున్నారు. రితికాసింగ్, మీనాక్షి చౌదరి, హీరోయిన్లుగా నటిస్తున్నారు. లోటస్ పిక్చర్స్ ఇన్ఫినిటీ ఫిలిమ్స్ వెంచర్స్ బ్యానర్స్‌పై కమల్ బోరా, జి.ధనుంజయన్, ప్రదీప్‌బి. పంకజ్ బోరా, విక్రమ్‌కుమార్, తాన్




శ్రీ దొరైసింగం పిళ్లై, సిద్ధార్థ్ శంకర్, ఆర్‌వీఎస్ అశోక్‌కుమార్ నిర్మిస్తున్నారు. ఈసినిమా ఈనెల 21న గ్లోబల్ సినిమాస్, సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా తెలుగులో విడుదల కానుంది.. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో దర్శకుడు మాట్లాడుతూ, ఈసినిమా చాలా భిన ్నంగా ఉంటుందన్నారు. 1923లో జరిగిన ఓ ఘటన ఆధారంగాఈచిత్రాన్ని రూపొందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు గిరీష్ గోపాలకృష్ణన్, నిర్మాత జి.ధనుంజయన్, నటుడు సిద్ధార్థ్ శంకర్, హీరోయిన్ మీనాక్షిచౌదరి, హీరో సందీప్ కిషన్,హీరో అడివి శేష్, హీరో విజయ్ అంటోనీ మాట్లాడారు.

# ప్రేక్షకులకు గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా 'హిడింబ': యూనిట్

అశ్విన్‌బాబు, అనీల్ కన్నెగంటి , ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్‌వికె సినిమాస్, ఓఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రూపొందిన చిత్రం హిడింబ ఈచిత్రం ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. అనిల్ సుంకర సమర్పణలో విఘ్నేష్ కార్తీక్ సినిమాస్, ఓఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై గంగపట్నం శ్రీధర్ నిర్మించారు. ఈచిత్రం ఈనెల 20న విడుదల కానుంది.. ట్రైలర్ చాలా ఆసక్తికరంగాఉంది..



ప్రతి సీక్వెన్స్‌లో రివర్స్ ఆర్డర్‌లో ప్రజెంట్ చేసిన ఈట్రైలర్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది.. టాలీవుడ్‌లో రివర్స్ ట్రైలర్‌ను విడుదల చేయటం ఇదే మొదటిసారి.. రెండు వేర్వేరు టైమ్స్ లైన్స్‌లో కథ అద్భుతంగా చూపించారు. యూనిక్ థాట్‌తో సరికొత్తగా ట్రైలర్‌ను ప్రజెంట్ చశారు.. యాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతోపాటు ట్రైలర్‌సినిమాలోని రొమాంటిక్, ఇతర అంశాలను కూడ చూపించింది.. అశ్విన్‌బాబు మాట్లడుతూ, కథను నమ్మి బలంగా చేసిన చిత్రమన్నారు. స్క్రీన్‌ప్లే, విజువల్స్ రెగ్యులర్‌గా కాకుండా కొత్తగా ఉంటాయన్నారు.. అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు.కార్యక్రమంలో హీరోయిన్ నందిత శ్వేత, దర్శకుడు అనీల్ కన్నెగంటి, నిర్మాత శ్రీధర్ తదితరులు మాట్లాడారు.

# దిల్‌రాజుచే 'నాతో నేను' ట్రైలర్ రిలీజ్

సాయికుమార్, ఆదిత్యా ఓం, ఐశ్వర్య, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ సాయి, దీపాలి రాజ్‌పుత్ పాత్రధారులుగా శాతి కుమార్ తూర్లపాటి దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్న చిత్రం నాతో నేను.. ఇటీవల విడుదలైన పాటలు ఆకట్టుకున్నాయి.. ఈనెల 21న ఈచిత్రం విడుదల కానుంది. ఈచిత్రం ట్రైలర్‌ను అగ్ర నిర్మాత దిల్ రాజు విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. నాతో నేన ట్రైలర్‌ను ఆవిష్కరించటం ఆనందంగా ఉందన్నారు. చాలా బాగుందన్నారు.



సాయికుమార్ నటన గురించి అందరికీ తెలిసిందే అన్నారు. ఆర్టిస్టులు అద్భుతంగా నటించారని అన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుంది.. ఈనెల21న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోందని నిర్మాత ప్రశాంత్ టంగుటూరి తెలిపారు.

**పవన్ కళ్యాణ్,సాయిధరమ్‌తేజ్ కలయికలో పి.సముద్రఖని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'బ్రో'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈసినిమాకు వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు.. థమన్ సంగీత సమకూరుస్తున్నారు..ఈనెల 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ఈచిత్రంలో సాయిధరమ్‌తేజ్ సరసన నటించిన హీరోయిన్ కేతిక శర్మతో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**

# పవన్ కళ్యాణ్ .. ఆ.. పేరు చాలు..

**'బ్రో' మాతృక చూశారా? రెండిటికీ వ్యత్యాసం ఏంటి?**

చూశాను. ఇందులోకమరిషయల్ ఎలిమెంట్స్ ఎక్కువగా ఉంటాయి.. మాతృకతో పోలిస్తే 'బ్రో'లో కథానాయిక పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది..వినోదంతోపాటు వివిధ హంగులు జోడించి మాతృక కంటే మరింత అందంగా మలిచారు.

**ఈచిత్రం ఒప్పుకోవటానికి కారణం?**

పవన్ కళ్యాణ్‌గారు.. ఆయన పేరు వింటే చాలు.. సినిమా ఒప్పుకోవటానికి పెద్దగా కారణాలు అక్కర్లేదు.. పవన్ కళ్యాణ్‌గారి కాంబినేషన్‌లోనాకు సన్నివేశాలు లేవు. కానీ ఆయనతో కలిసి సినిమాలో నటించటం సంతోషంగా ఉంది.. పవన్‌కళ్యాణ్‌గారిని అంతకు ముందు ఎప్పుడూకలవలేదు.. మొదటిసారి ఈసినిమా ద్వారానే ఆయన్ని కలిసే అవకాశం దొరికింది.



**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఈసినిమాలో నేను సాయి ధరమ్‌తేజ్‌గారు పోషిస్తున్న మార్క్‌కి ప్రేయసిగా కన్పిస్తాను.. ఇది సినిమాకే ముఖ్యమైన ,నటనకు ఆస్కారం ఉన్న పాత్ర. సినిమాలలోని ప్రతిపాత్ర కథని ముందుకు నడి పించేలా ఉంటుంది. అనవసరమైన పాత్రలు గానీ, సన్నివేశాలు గానీ లేకుండా ఆసక్తికర కథాకథనాలతో ఎక్కడా బోర్‌కొట్టకుండా సినిమా సాగుతుంది..ఇదొక సందేశాత్మక చిత్రం. ఈతరహా సినిమాలో నటించే అవకాశంరావటం ఇదే మొదటిసారి.. నా గత చిత్రాలతో పోలిస్తే ఇది విభిన్నమైన చిత్రం.. నటిగా మరింత మెరుగుపడటానికి సహాయపడింది.

**మీ గత చిత్రం వైష్ణవ్‌తేజ్‌తో చేశారు... ఇపుడు ఆయన సోదరుడు సాయిధరమ్‌తేజ్‌తో నటించటం ఎలా అన్పించింది?**

ఇది యాదృచ్ఛికంగా జరిగింది.. రంగ రంగ వైభవంగా చివరి దశలో ఉన్నపుడు నాకు ఈ అవకాశం వచ్చింది. ఎంతో ఆసక్తికర కథ, దానికితోడు పవన్‌కళ్యాణ్‌గారు, సాయిధరమ్‌తేజ్‌గారి కలయికలో వస్తున్న మొదటి సినిమా ..అందుకే ఈ అవకాశాన్ని వదులుకోకూడదు అని అనుకున్నా.

**ఇందులోని 'జాణవులేజజ' పాటలో మీరు చాలా స్టైల్‌గా కన్పించారు.. ఆ పాట గురించి చెప్పండి?**

నీతా లుల్లా గారు కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా చేశారు. నా డ్రెస్సింగ్ స్టైల్ విషయంలో ఆమెకే క్రెడిట్ దక్కుతుంది.. జాణవులే.. పాట ఇచ్చిన అనుభూతిని ఎప్పటికీ మర్చిపోలేను.. అద్భుతమైన విదేశీ లొకేషన్లలోచిత్రీకరించారు.. ఈ సాంగ్ ద్వారా మొదటిసారి నాకు డ్యాన్స్ చేసే అవకాశం దక్కింది.. ఈచిత్రంలో సంగీతం బాగుంటుంది.

**మీ తదుపరి చిత్రాలు?**

ఆహా స్టూడియోస్‌తో ఓ ప్రాజెక్టు చేస్తున్నాను.. ఇపుడే ఆ ప్రాజెక్టు వివరాలు చెప్పలేను.. ప్రస్తుతానికి అయితే మెగా హీరోలతోకొత్త సినిమాలు చెయ్యల్లేదు.. అవకాశం వస్తేమాత్రం సంతోషంగా చేస్తాను.

**మీ డ్రీమ్‌రోల్ ఏంటి?**

ఎవరైనా ప్రముఖుల బయోపిక్‌లో నటించాలని ఉంది.. అలాంటి నిజజీవిత పాత్రలు ఛాలెంజింగ్‌గా ఉంటాయి.



**పవన్ కళ్యాణ్‌గారితో నేరుగా వెళ్లి మాట్లాడాలంటే కాస్త భయమేసింది.. సాయిధరమ్‌తేజ్ గారికి చెబితే, నన్ను తీసుకెళ్లి ఆయనకు పరిచయం చేశారు. కాంబినేషన్ సీన్స్ లేకపోవటం వల్ల పవన్‌గారిని ఎక్కువగా కలవలేకపోయాను.. కానీ ఆ రోజు ఆయనతో మాట్లాడిన అయిదు నిముషాలు మాత్రం మంచి అనుభూతిని ఇచ్చాయి.**

# ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'అలా ఇలా ఎలా'

ప్రముఖ దర్శకుడు పి.వాసు తనయుడు శక్తివాసుదేవన్ హీరోగా రాజ్‌శంకర్, పూర్ణ, నాగ బాబు, బ్రహ్మానందం, ఆలీ, సీత, సితార,నిషాకొఠారి ప్రధాన పాత్రల్లో రాబో తున్న చిత్రం 'అలా ఇలా ఎలా'... రాఘవ దర్శకత్వం వహించారు.. కళ మూవీ మేకర్స్ పతాకంపై కొల్లకుంట నాగరాజు నిర్మించారు.. మెలొడీబ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు.. ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు



రాబోతోంది. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. నిర్మాత నాగరాజు మాట్లాడుతూ, ఈసినిమాలో అందరూ చాలా బాగానటించారని అన్నారు.ప్రేక్షకులు థ్రిల్ అయ్యేలా ఉంటుందన్నారు. శక్తి హీరోగా బాగా చేశాడని, అందరి సహ కారంతో బాగా వచ్చిందన్నారు. ఈనెల 21న ఎస్‌కె ఎంఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా విడుదల కాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు రాఘవ ద్వారకి, చిత్రహీరో శక్తివాసు, ముఖ్య అతిథి నిర్మాత శ్రీనివాస్‌రెడ్డి, డైలాగ్‌రైటర్ రాఘవ, డిస్ట్రిబ్యూటర్ ఆదినారాయణ, కొరియోగ్రాఫర్, దర్శకుడు రాజేంద్రప్రసాద్, కొయోగ్రాఫర్ అశోక్ తదితరులు ప్రసంగించారు.

# 'ఫన్ రైడ్‌కు రెడీ అవ్వండి'

సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం 'స్లమ్ డాగ్ హజ్బెండ్'.. చిన్న సినిమాగా మొదలైన ఈచిత్రాన్ని రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ లాంటి పెద్ద సంస్థ రిలీజ్ చేయబోతోంది. మైక్ మూవీస్ బ్యానర్‌నిర్మిస్తున్న ఈచిత్రానికి డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ శిష్యుడు డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తున్నారు. కంప్లీట్ కామికల్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈచిత్రంలో బ్రహ్మాజీ, సప్తగిరి కీలకపాత్రలో నటిస్తున్నారు.. ఈనెల 29న ఈచిత్రం రిలీజ్‌కు రెడీ అవుతోంది.. విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేసింది.. ఆద్యంతం హ్యూమరస్‌గా సాగింది..మ్యారేజ్ బ్యాగ్రౌండ్‌లో ఓ కొత్త పాయింట్‌ను చూపెట్టటం ఆసక్తిని కల్గించింది.. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కాబట్టి సకుటుంబంగా ప్రేక్షకులు ఈసినిమాపై ఇంట్రెస్ట్‌తో ఉన్నారనిమేకర్స్ తెలిపారు. ఈచి త్రం విజయంపై యూనిట్ చాలా నమ్మకంతో ఉందన్నారు..



# తుఫాన్‌కు ముందు ఉరిమే ఉరుము ఆమె: షారూక్‌ఖాన్

ప్రేక్షకుల్లో రోజురోజుకీ అంచనాలు క్రిచేట్ చేస్తున్న యాక్షన్ మూవీ 'జవాన్'ఈ చిత్రంలో షారూక్‌ఖాన్ హీరోగానటిస్తున్నారు.. నానాటికీ జనాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది ఈ మూవీ... జవాన్ నుంచి నెక్ట్స్ ఎలాంటి అప్‌డేట్ వస్తుందా? అని ఎదురుచూస్తున్న అభిమానుల కోసంమేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదలచేశారు.. చూడగానే స్టన్నింగ్ అవతార్‌లో నయనతార కన్పించారు. జవాన్




హీరోయిన్ నయనతార లుక్‌కి అందరూ ఫిదా అవుతున్నారు.. ఈ పోస్టర్‌ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా డిజైన్ అయ్యింది.. షారూక్ ఇచ్చిన ట్రీట్ సూపర్‌డూపర్‌గా ఉందని అంటున్నారు. కాగా షారూక్, నయనతార తొలిసారిగా వెండితెరపై కనువిందు చేయబోతు న్నారు..జవాన్ ప్రివ్యూలో నయనతారను చూసిన వారు వావ్ అంటున్నారు.. హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ఆమె పాత్ర డిజైన్ అయిన తీరుకు ఫిదా అవుతున్నారు. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్ రూపొందిస్తున్న సినిమా జవాన్‌కు అట్లీ దర్శకత ్వం వహిస్తున్నారు. గౌరీఖాన్ నిర్మాత, గౌరవ్ వర్మ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.ఈ ఏడాది సెప్టెంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదలచేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# బేబీ సారా హార్ట్ ఆఫ్ 'సైంధవ్'

విక్టరీ వెంకటేష్ 76వ ల్యాండ్‌మార్క్ మూవీ సైంధవ్‌గా తన ఫెరోషియస్ షేడ్స్ ఇప్పటి వరకు చూశాం.. ఇపుడు అతని లోతైన భావోద్వేగాన్ని పరిచయం చేశారు.. బేబీ సారా హార్ట్ ఆఫ్ సైంధవ్ అని రివీల్ చేశారు మేకర్స్.. పోస్టర్‌లో పాపా వెంకటేష్‌ను కౌగిలించుకోవటం చూడొచ్చు.. పోస్టర్‌లోవెంకటేష్ గాయాలతో కన్పిస్తున్నారు. సినిమాలో సారా పాత్ర పేరు గాయిత్రి.. హిట్ ఫ్రాంచైజ్‌తో వరుస విజయాలు అందించిన ప్రముఖ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై వెంకట్ బోయనపల్లిప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. సైంధవ్‌హై -ఆక్టేన్ యాక్షన్ గా రూపొందుతోంది.. ఈచిత్రంలో ప్రముఖ తారాగణం కీలకపాత్రలు పోషిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖ్ వికాస్ మాలిక్ క్యారెక్టర్ లో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞ పాత్రలో హీరో యిన్‌గా నటిస్తోంది.. డాక్టర్ రేణుగా రుహాని శర్మ, జాస్మిన్ పాత్రలో ఆండ్రియా జెర్మియా కీలకపాత్రల్లో కన్పించనున్నారు. సంతోష్ నారా యణనన్ సంగీతం అందిస్తున్నారు.. పాన్‌ఇండియా మూవీగా అన్ని దక్షిణాది భాషలతోపాటు హిందీలో కూడ ఈచిత్రం డిసెంబర్ 22న క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల చెంతకు రాబోతోంది.



# 'వ్యూహం' పోస్టర్ రిలీజ్

కుట్రలకి, ఆలోచనలకి మధ్యలో అసమాన్యుడుగా ఎదిగిన నాయకుని కథే 'వ్యూహం'.. ఆ నాయకుడే వైఎస్ జగన్..ఈచిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదలచేశారు.. ఈచిత్రంలో జగన్ పాత్రలో అజ్మల్ నటించారు. ఆయన స్పందన ఎలా ఉంటుందనేలా తెలిపే పోస్టర్‌ను యూనిట్ విడుదల చేసింది.. చిత్ర నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ మాట్లా డుతూ,ఎంతో వ్యూహాత్మకంగా వ్యూహం సినిమాను ఎక్కడా కా ంప్రమైజ్‌కాకుండా దర్శకుడు ఆర్జీవీ తెరకెక్కిస్తున్నారని తెలిపారు.. రామదూత క్రియేషన్స్ పతాకం పై ఈచిత్రం నిర్మాణం జరుపుకుంటోంది.. దాదాపు 50శాతం చిత్రీకరణ పూర్తయింది.. త్వరలోనే ఈచిత్రానికి సంబంధించిన విషయాలను వెల్లడిస్తామని తెలిపారు. ఈచిత్రంలోవైఎస్ భారతి పాత్రలో మానస నటిస్తున్నారు. శివ మల్లాల పీఆర్వోగా వ్యవహరిస్తున్నారు.



# హాట్‌స్టార్ స్పెషల్స్ 'దయా' ట్రైలర్

డిస్నీ ప్లస్ హాట్ స్టార్ తీసుకొస్తున్నమరో యూనిక్ వెబ్‌సిరీస్ 'దయా'.. పవన్ సాదినేని ఈ వెబ్‌సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ వ్రిఎస్‌ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించింది.. ఈవెబ్‌సిరీస్‌లో జేడీ చక్రవర్తి, రమ్య నంబీశన్, ఈషా రెబ్బా ప్రధాన పాత్రల్లో నటించారు.. దయా వెబ్‌సిరీస్ ఆగస్టు 4 నుంచి స్ట్రీమింగ్‌కానుంది. తాజాగా



ఈ వెబ్‌సిరీస్ ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ట్రైలర్ బాగుందని, పవన్ కథను ఆకట్టుకునేలా తెరకెక్కించారని అభినందించారు.. చక్రికి చాలా రోజుల తర్వాత ఎనర్జిటిక్ క్యారెక్టర్ లభించిందన్నారు..కార్యక్రమంలో నటుడు ఉత్తేజ్, జోష్ రవి, హీరోయిన్ ఈషారెబ్బా, విష్ణుప్రియ, నటుడు కమల్ కామరాజు, ఎస్వీఎఫ్ సంస్థ నుంచి అభిషేక్ దాదా, హీరో జేడీ చక్రవర్తి తదితరులు మాట్లాడారు.

# వర్షాలకు ఇంటి జాగ్రత్తలు ?



వర్షాలు మొదలయ్యాయి. వేడి తగ్గుతోందని ఆనందంగా ఉంది కదూ! కాలానికి తగ్గట్టుగా దుస్తులు, ఆహార జాగ్రత్తలు గురించి ఆలోచన మొదలుపెట్టి ఉంటారు. ఆ జాబితాలో ఇంటినీ చేర్చారా మరి?

**తేమ..** ఇంట్లో, కబోర్డుల్లో చెమ్మ చేరుతుంది. గోడలకు పగుళ్లుంటే బాగుచేయడం, తేమ చేరే ప్రదేశాల్లో వాటర్ ప్రూఫ్ పెయింటింగ్ వేయించడం చేయాలి. ఈ కాలంలో దోమలు బెడదా ఎక్కువే! వాడని మొక్కల కుండీలు, డబ్బాలు.. ఇలా నీరు నిలిచేవేమైనా ఉండే ఖాళీ చేసేయండి. టెర్రస్, బాల్కనీల్లోకి చేరిన నీరు సులువుగా పోతోంది అనేది చేసుకోవాలి. లేదంటే బాగు చేయించుకోవాలి.

**ఫర్నిచర్ జాగ్రత్త....** ఈ కాలంలో చెక్క ఫర్నిచర్ వాతావరణంలోని తేమకు ఉబ్బుతాయి. ఫంగస్‌లకు నెలవుగా మారి ఇవి పాడవడమే కాదు. ఆనారోగ్యానికీ కారణమవుతాయి. గోడలు, కిటికీలకు ఫర్నిచర్‌ని దూరంగా ఉంచండి. వ్యాక్స్ వేయొచ్చు లేదా ఆలివ్ ఆయిల్‌తో తుడిచినా తేమ బెడద ఉండదు. పైగా మెరుస్తాయి. కొద్దిగా నిమ్మరసాన్ని కలిపి రాస్తే తడి వల్ల వచ్చే ఒకలాంటి వాసనా దూరమవుతుంది. కుషన్ల కింద కర్పూరం లేదా ఎండిన నిమ్మ ఆకుల్ని ఉంచితే తేమ, దుర్వాసన ఉండవు. లెదర్ ఫర్నిచర్‌కీ ఫంగస్, పగుళ్లు రావడం వంటి సమస్యలుంటాయి. చెమ్మ చేరకుండా ఎప్పటికప్పుడు పొడి వస్త్రంతో తుడుస్తుండాలి. ఈ కాలంలో సర్ఫ్, క్లీనింగ్ స్ప్రేలకు బదులుగా లెదర్ కండిషనర్‌ను ఎంచుకోవాలి. తడి ఎక్కువగా ఉంటే తక్కువ వేడితో హెయిర్ డ్రైయర్‌తో ఆరబెడితే సరి.

**మొక్కల మాటేంటి ?....** అందం, వ్యాపకం, కారణమేదైనా ఇప్పుడు ప్రతి ఇంట్లోనూ మొక్కలు తప్పనిసరే! సాధారణంగా ఎండ బాగా తగిలే ప్రదేశాల్లో పెడతాం కదా! అంటే వర్షం పడే అవకాశాలూ ఎక్కువే. ఒక్కోసారి బలమైన గాలులూ వీస్తుంటాయి. వీటితో మొక్కలకు హాని, కుండీల స్థానాలను మార్చండి మరీ అవసరమైతే తప్ప నీరు పోయొద్దు. ఎండ వచ్చినప్పుడు తిరిగి యథాస్థానానికి చేరిస్తే సరిపోతుంది.

**షాక్ కొడతాయ్..** ఈ కాలం ఎక్కువ భయం కరెంటుతోనే! తీగలు, వైర్లువర్షానికి తడుస్తున్నాయా, నీరు తగిలే అవకాశముందా చెక్ చేసుకోండి. పొరపాటున స్విచ్‌లు,కరెంటు సాకెట్ల వద్ద నీరు కనిపిస్తే తుడవక నిపుణులకు కబురు పెట్టడం మేలు. తడి చేతులు, వస్త్రాలతోనూ వాటిని పట్టుకోవద్దు.

**వంట గది...** దృష్టి పెట్టాల్సి ప్రధాన ప్రదేశాల్లో ఒకటి కొన్ని ఆహారపదార్థాలు ఉదాహరణకు ఉప్పు, బెల్లం వంటివాటికి నీరు చేరుతుంది. ముసురుకి పప్పుధాన్యాలకు బూజు పట్టేస్తుంది. వాటిని ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి. వాటిని ముందుగానే గాలి చొరబడని డబ్బాల్లోకి మార్చండి. ఎండ ఉన్నప్పుడేఎండబెట్టుకుంటే ఫంగస్ చేరదు. కబోర్డులో దుర్వాసన వస్తోంటే కొద్దిగా కాఫీ పొడిని చిన్న పాత్రలో వేసి మూలనుంచితే దూరమవుతుంది.

**తెరచి ఉంచాలి....** కబోర్డ్‌లను మూసే ఉంచొద్దు. అప్పుడప్పుడూ లేదా ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు తెరుస్తుండాలి. ఇంకా చిన్న వస్త్రంలో కర్పూరం, లవంగాలను వేసి మూటకట్టి ఉంచితే దుర్వాసన సమస్య ఉండదు. షూర్యాక్‌కీ ఇది వర్తిస్తుంది. కొన్ని రకాల చెప్పులు, బూట్లు త్వరగా ఆరవు. దీంతో ఫంగస్ పెరిగి కాళ్లకు అలర్జీ వచ్చే అవకాశాలెక్కువ. కాబట్టి వాటిని ర్యాక్‌లో కాక బయటే ఉంచాలి. తరచూ వాడని వాటిల్లో నాఫ్తలిన్ గోలలు, సిలికాజెల్ ప్యాకెట్‌లు ఉంచితే తేమ చేరదు.

**మారుస్తున్నారా ?** .కార్పెట్లు, దుప్పట్లు ఆరవని త్వరగా ఉతకం. కానీ వాటిల్లోకీ దుమ్ము త్వరగా చేరుతుంది. తడీ తోడైతే దుమ్ము లోపల పేరుకుపోతుంది. చూడటానికీ బాగోవు. పైగా దుర్వాసన, మారుస్తుంటేనే అందం. ఎండగా ఉంటే ఇంట్లోకి వచ్చేలా కిటికీలు తెరుస్తుండాలి. ఈ కాలం లేత రంగు కర్టెన్లకు ప్రాధాన్యమివ్వాలి. ఇంటి ముందేసే డోర్‌మ్యాట్‌లు పెద్దగా ఉండేలా చూసుకోవాలి. రబ్బర్, కాయిల్, వెదురుతో చేసినవైతే తడుస్తాయన్న భయముండదు. మట్టి, బురద వంటివీ ఇంట్లోకి రానివ్వవు. ❑

# రైతులకు డ్రోన్‌తో మందుల పిచికారీ..



పైలట్ కావాలన్నది ఆమె చిన్ననాటి కల. కానీ తన కూతురు వ్యవసాయ రంగంలో సేవలందించాలన్నది ఆ తండ్రి కోరిక. ఈ రెండింటినీ ముడిపెట్టి అటు తన కోరికను, ఇటు తన తండ్రి ఆశయాన్ని నెరవేర్చింది హరియాణాకు చెందిన నిషా సోలంకి. అదీ డ్రోన్ పైలట్‌గా మారి! ఆ రాష్ట్రంలోనే తొలి అగ్రి డ్రోన్ పైలట్‌గా పేరు తెచ్చుకున్న ఆమె.. డ్రోన్ల సహాయంతో వేలాది ఎకరాల్లోని పంటలకు మందులు పిచికారీ చేస్తోంది. మరోవైపు ఈ టెక్నాలజీని ఉపయోగించుకొని పంటలు పండించడంపై రైతులకు అవగాహన కూడా కల్పిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు ఉపయోగపడేలా వ్యవసాయ రంగంలో ఇలాంటి మార్పులెన్నో తీసుకురావచ్చంటోన్న నిషా స్ఫూర్తి తెలుసుకుందాం.

నిషాది హరియాణాలోని జజ్జర్ పట్టణం. ఆమె తండ్రి ఆర్మీలో పనిచేసి రిటైరయ్యారు. చిన్నతనం నుంచి తన తండ్రి ధైర్య సాహసాల్ని చూస్తూ పెరిగిన ఆమె పైలట్ కావాలని తన జీవితాశయంగా పెట్టుకుంది. అయితే అదే సమయంలో తన కూతురు వ్యవసాయ రంగంలో సేవలందించడంచూడాల నుకున్నాడు ఆమె తండ్రి. ఈ విషయంలో తన తండ్రిని నొప్పించడం ఇష్టం లేక, తన ఆశయాన్ని వమ్ము చేయకుండా.. రెండింటికే న్యాయం చేయాలనుకుంది నిషా.

**అలా ఇద్దరి కోరికా తీరింది !...** ఈ క్రమంలోనే ఏరోనాటికల్ ఇంజినీరింగ్ ఎంచుకోవాలనుకున్న తన కలను పక్కన పెట్ట..



'చౌధరి చరణ్ సింగ్ హరియాణా అగ్రికల్చరల్ యూనివర్సిటీలో ఫార్మ్ మెషినరీ పవర్ ఇంజినీరింగ్ విభాగాల్లో చదువు పూర్తి చేసింది నిషా. ఆపై ఎంటెక్ కూడా పూర్తిచేసిన ఆమె. 2019 'రాష్ట్ర ఉద్యానవన శాఖ'లో ఇంజినీర్‌గా ఉద్యోగంలో చేరింది. అయితే ఇదే సమయంలో అక్కడి ఓ డ్రోన్ల సంస్థ రైతుల కోసం ఇచ్చిన డెమోలో పాలుపంచుకుంది నిషా. తాను డ్రోన్‌ను చూడడం అదే మొదటిసారి అంటూ చెప్పుకొచ్చిందామె. ఇక్కడి ఓ సంస్థ వ్యవసాయం కోసం తయారుచేసిన డ్రోన్‌ను రైతుల ముందు పరీక్షించింది. దాని తాలూకు వివరాలు వారికి వివరించింది. నిజానికి నేను డ్రౌన్‌ను చూడడం అదే తొలిసారి. చాలా ఆసక్తిగా అనిపించింది. ఇదే మక్కువతో మహారాణా ప్రతిప్ హార్టికల్చర్ యూనివర్సిటీ అసోసియేట్ డైరెక్టర్, సర్టిఫైడ్‌డ్రోన్ పైలట్ అయిన సత్యేంద్ర యాదవ్‌ని కలిశాను. ఆయన ప్రోత్సాహంతోనే డ్రోన్ పైలట్ కావాలన్న సంకల్పం నాలో మొదలైంది. ఈ ఆశ గతేడాది నెరవేరింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిఎ) నుంచి రిమోట్ పైలట్ సర్టిఫికెట్ అందుకున్నా. ఈ సంస్థ నుంచి సర్టిఫికేషన్ పొందిన వారు ఆగ్రి డ్రోన్స్ ఆపరేట్ చేయడానికి అర్హులు. ఇలా పైటల్ కావాలన్న నా కోరిక తీరింది. వ్యవసాయ రంగంలోకి రావాలన్న నాన్న ఆశయమూ నెరవేరింది. అంటోన్న నిషా హరియాణాలోనే తొలి ఆగ్రి డ్రోన్ పైలట్‌గా గుర్తింపు పొందింది. ఆ తర్వాత కొన్ని రోజులకే ఢిల్లీలో జరిగిన భారత్ డ్రోన్ మహోత్సవ్‌లో పాల్గొని ప్రధాని మోదీని కలిసిందామె.

**నువ్వు చేయగలవా? అన్నారు ...** ప్రస్తుతం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్)'తో కలిసి పనిచేస్తోన్న నిషా. ఈ క్రమంలో వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై ఆ రాష్ట్ర రైతులకు అవగాహన కల్పిస్తోంది. మరోవైపు డ్రోన్ పైలట్‌గా..డ్రోన్ల సహాయంతో పంటలకు మందులు పిచికారీ చేస్తోందామె. అయితే ఈ క్రమంలో తనకెదురైన పలు అనుభవాలను ఇలా పంచుకుంది నిషా. డ్రోన్ పైలట్‌గా, డ్రోన్ల సహాయంతో పంటలకు మందులు పిచికారీ చేస్తోందామె. అయితే ఈ క్రమంలో తనకెదురైన పలు అనుభవాలను ఇలా పంచుకుంది నిషా. డ్రోన్ పైలట్లుగా పురుషులే ఎక్కువమంది కనిపిస్తారు. అందుకే నేను క్షేత్రస్థాయిలో రైతులతో మమేకమయ్యేటప్పుడు చాలామంది. ఇది నేను చేయగలనో లేదోనని సందేహిస్తుంటారు. నిజానికి లింగ భేదం అనేది నేను ఇక్కడే ప్రత్యక్షంగా చూశాను. ఇంట్లో అమ్మానాన్నలెప్పుడూ నువ్వు అమ్మాయివి ఈ పనులే చేయాలి. ఈ రంగాలే ఎంచుకోవాలి అని అనలేదు. అందుకే రైతుల మాటలు నవ్వు తెప్పించేవి. ఇదే సమయంలో డ్రోన్ ఆపరేట్ చేస్తూ.. అక్కడే వారి సందేహాలకు తెరదించేదాన్ని. అంటూ క్షేత్రస్థాయిలో తానెదుర్కొన్న అనుభవాల్ని తెలిపారు.

**750కి పైగా సెషన్స్..** డ్రోన్ల ద్వారా వ్యసాయం చేసే విషయంలో ఇప్పటికే హరియాణాలోని కర్నాల్, హిసర్, అంబాలా, కురుక్షేత్ర, సోనిపట్.. వంటి ఎన్నోప్రాంతాల్లో రైతులకు డెమోలిచ్చింది నిషా. ఇలా సుమారు 750కి పైగా సెషన్స్ నిర్వహించిన ఆమె.. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం ద్వారా సమయం ఆదా అవడంతో పాటు ఇటు పర్యావరణానికి అటు రైతుల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని చెబుతోంది. 'చేత్తో, ట్రాక్టర్ సహాయంతో పంటకు మందులు పిచికారీ చేయడం వల్ల నీళ్లు–ఉపయోగించే పెస్టిసైడ్స్ ఎక్కువ మొత్తంలో అవసరమవుతాయి. అదేడ్రోన్ల ద్వారా ఈ వినియోగాన్ని చాలావరకు తగ్గించవచ్చు. ఇక చెరకు, మొక్కజొన్న వంటి పంటలకు, చేత్తో లేదంటే ట్రాక్టర్ సహాయంతో మందులు పిచికారీ చేయడం వల్ల అది రైతుల శరీరాలపై పడుతుంది. వాతావరణంలోనూ కలుస్తుంది. దీనివల్ల అటు పర్యావరణానికి నష్టం. ఇటు రైతులకు శ్వాసకోశ సంబంధిత సమస్యలు. చర్మ వ్యాధులు తప్పవు. ఈ తిప్పలన్నీ తప్పాలంటే డ్రోన్ల ద్వారా ఏరియల్ స్ప్రేయింగ్ చక్కటి ప్రత్యామ్నాయం. నా సెషన్స్‌లోఎక్కువగా ఈ విషయాల పైనే రైతుల్లో అవగాహన పెంచుతున్నా. ఈ తరహా సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ రంగంలో ఎన్నో సానుకూల మార్పులు తీసుకురావచ్చు. అంటోన్న నిషా.. మరోవైపు డ్రోన్ వ్యవసాయంపై పలువురు విద్యార్థులకూ శిక్షణనిస్తోంది. ❑

# వేపతో అందం



ఈ కాలంలో చాలామందిని పొడిచర్మం, చుండ్రు వంటి సమస్యలు వేధిస్తుంటాయి. వాటికి వేపతో చెక్ పెట్టేయండి! దాంతో మరిన్ని ప్రయోజనాలూ ఉన్నాయి.

- వేపలోని విటమిన్–ఎ, సి, కెరోటి నాయిడ్స్, లినోలియిక్, ఒలియిక్ ఇంటి సమ్మేళనాలు చర్మానికి కావాల్సిన పోషణ అందిస్తాయి.
- మొటిమలు, మచ్చలకు కారణమయ్యే బ్యాక్టీరియాను నిరోధిస్తాయి. వేపాకుల పేస్ట్, పసుపు కొబ్బరి నూనె కలిపి ముఖానికి పూత వేసుకుని పావుగంటాగి చల్లటి నీటితో కడిగేయాలి.

ఇలా తరచూ చేస్తే చర్మానికి కావాల్సి తేమ అందుతుంది. వేపలోని గుణాలు ఎక్స్‌ఫోలియేట్‌గా పనిచేసి చర్మరంధ్రాల్లోని మురికిని పోగొడతాయి. యాంటీ–ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బయోటిక్, యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి.

యాంటీ ఫంగల్ సమ్మేళనాలు చుండ్రుతో పాటు దానివల్ల కలిగే దురద, మంట, ఫంగల్ సమస్యలనూ అరికడతాయి. హార్మోన్ల అసమతౌల్యం, ఎండ, ఒత్తిడి.. లాంటి కారణాల వల్ల జుట్టు త్వరగా నెరుస్తుంది. వేపలోని యాంటీ ఆక్సిడెంట్లు ఈ సమస్యనూ నిరోధిస్తారు. ❑

## చెలి చిట్కా

బియ్యం, తృణధాన్యాలను నిల్వ ఉంచిన డబ్బాలో నాలుగు పసుపు కొమ్ములు లేదా వెల్లుల్లి రేకలు వేస్తే పురుగు పట్టకుండా ఉంటాయి. ❑

# తీపిపై మనసా?



అమ్మాయిల్లో ఎంత లెక్కలేసుకొని తిండి తినేవారైనా చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌ల దగ్గరికొచ్చేసరికి మాత్రం మనసు మార్చేసుకుంటారు. ఎప్పుడో అయితే పర్లేదు. రోజు తీపివైపు లాగుతోంటే మాత్రం హార్మోనుల్లో అసమానతలు, నెలసరి ఇబ్బందులే కాదు.. మరెన్నో అనారోగ్యాలకీ దారితీయొచ్చు అంటున్నారు నిపుణులు. ఈ అలవాటును కట్టడి చేయండిలా..

- చాలాసార్లు ఆకలేసినా,ఏవైనా తినాలనిపించినా తీపి తినడానికే ఆసక్తి చూపుతామట. ఈ సారి మనసు దానివైపు లాగుతోంటే గ్లాసు నీళ్ల తాగేయండి. తీపి తిన్నభావనే కలుగుతుందట.
- ఏదైనా తాజా పండును ఎంచుకొని తిన్నా సరే. నాలుకా శాంతిస్తుంది. పోషకాలతోపాటు పీచూ అందుతుంది. జీర్ణ ప్రక్రియకీ మేలు జరుగుతుంది.

ఫ్రిజ్, హ్యాండ్ బ్యాగు, ఆఫీసు డెస్క్.. తరచూ మీ కళ్లలో పడేచోట చాక్లెట్లు, స్వీట్లు వంటివి ఉంటే తీసేయండి. కళ్ల ముందు కనిపిస్తున్నా.. మనసు వాటివైపు లాగేస్తుంది. ఫోన్లలో స్విగ్గీ, జొమాటో యాప్‌లు ఉండే ఉంటాయి. వాటి ఆఫర్లు చూసినా.. ఈ ఒక్కసారికి అని ఆర్డర్ ఇచ్చేస్తుంటాం. యాప్‌లను తొలగించండి. లేదూ నోటిఫికేషన్లను మ్యూట్‌లో పెట్టుకోండి.

- రోజూ తింటే ఒక్కసారిగా మానాలన్నా కష్టమే కదూ! దగ్గర చూయింగ్ గమ్ ఉంచుకోండి. అవీ షుగర్ ఫ్రీ రకాలై ఉండాలి. తినాలని అనిపించినప్పుడల్లా వీటిని నోట్లో వేసుకుంటే సరి. నోటికీ వ్యాయామం తీపి తిన్న భావనా సొంతమవుతుంది.
- శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతున్నా శరీరానికి తీపి కావాలనిపిస్తుంది. డైటింగ్ పేరుతో కడుపు మాడ్చక మూడు పూటలా వేళ ప్రకారం ఆహారం తీసుకోండి. అన్ని పోషకాలూ వాటి ద్వారా అందేలా ప్లాన్ చేసుకోవాలి. అప్పుడు ఈ సమస్య నుంచి త్వరగా బయటపడొచ్చు. ❑

# ఆ ప్రదేశాన్ని ఆహ్లాదంగా..

పని వాతావరణం సాఫీగా సాగాలన్నా, మీ భావోద్వేగాలను ఇంటివరకూ తీసుకెళ్లకూడదన్నా. ఆ ప్రదేశాన్ని ఆహ్లాదంగా మార్చుకోవడానికి కొన్ని నియమాలు పాటించాలి. అవేంటంటే..

**అందరినీ గౌరవిద్దాం :** ఒకే ఉద్యోగం చేస్తున్నా.. అక్కడున్న అందరూ భిన్న నేపథ్యాల నుంచి వచ్చినవారే. అందుకే అంతా మీలా ఆలోచించాలని అనుకోవద్దు. అక్కడ మీకు నచ్చని పనులేవైనా జరుగుతున్నా, ఎవరి తీరైనా నచ్చకపోయినా. నేరుగా చెప్పేయాలనుకోవద్దు. దానివల్ల మీకేమైనా నష్టం వాటిల్లితే.. అదే విషయాన్ని సున్నితంగా చెప్పడానికి ప్రయత్నించండి. అందరినీ సమానంగానే గౌరవించండి.

**నీతి తప్పొద్దు:** పని చేస్తోన్న చోట కొందరి స్నేహం, విభేదాలు, పనితీరు వంటివన్నీ ఆసక్తికరంగా అనిపించొచ్చు. అయినా సరే, మీకు తెలియకుండా ఇతరులకు సంబంధించిన విషయాలను వేరొకరితో పంచుకోవడం, వదంతులు సృష్టించడం, నచ్చని వ్యక్తులు ఉండే వారిని చులకన చేయడం వంటి పనులు మిమ్మల్ని మీరు తక్కువ చేసుకునేలా చేస్తాయి. అంతేకాదు, ఇతరుల అనుమతి లేకుండా వారి వస్తువులను వాడటమూ మంచిది కాదు.



**వాళ్ల తరపున నిలబడండి:** ఎవరూ కావాలని తప్పులు చేయరు. పొరపాట్లు జరిగినప్పుడు ఎదుటి వాళ్లపై రాళ్లేసి మరింత కుంగదీసే ప్రయత్నం చేయకండి. వీలైతే వారికి మద్దతుగా నిలబడండి. దాన్ని ఎలా సరిదిద్దుకోవచ్చో చెప్పండి. అలానే మీ వల్ల ఎదుటి వారికి అసౌకర్యం కలిగినప్పుడు క్షమించండి అని, వారి వల్ల మీకు మేలు జరిగినప్పుడు 'థ్యాంక్స్'అని చెప్పడం మాత్రం మరిచిపోకండి. అది కొన్నిసార్లు ఇతరుల అహాన్ని దెబ్బతీయొచ్చు. పనిలో ఇతరుల సాయం కోరడమే కాదు. వారికి అవసరమైనప్పుడు మనం అండగా నిలబడటమూ ముఖ్యమే.

**వాదనలెందుకు?...** అందరి అభిప్రాయాలూ ఒకేలా ఉండవు. పెరిగిన ప్రాంతం, పరిస్థితి ఆధారంగా మారుతూ ఉంటాయి. ఇతరుల అభిప్రాయంతో ఏకీభవించకపోయినా ఏమీ కాదు కానీ.. వాటితో జతచేసి హేళన చేయడం మంచిది కాదు. వాదనల జోలికి పోవద్దు. ❑

## సిరి ఉండే చోటు



ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చే వరకు వేచి ఉండి తదుపరి తనువు చాలించేందుకు భీష్ముడు అంపశయ్య మీద ఉన్నాడు. అప్పుడు శ్రీకృష్ణుడు ధర్మరాజుతో భీష్ముడు సకల ధర్మాలూ తెలిసిన లోకజ్ఞాని, మహాత్ముడు. రాజ్యపాలన ఎలా చేయాలో ఆయన్ను అడిగి తెలుసుకో అన్నాడు. ధర్మజుడు అలాగేనని వెళ్లి తాతా శీలం అంటే ఏమిటి? దానికి అంత ప్రాముఖ్యత ఎందుకిస్తారు? అనడిగాడు. ధర్మజా దీనికి సంబంధించిన త్రేతాయుగం నాటి ఓ ఉదంతం చెబుతాను. విని అర్థంచేసుకో! ప్రహ్లాదుడు మూడు లోకాలనూ జయించి అధిపతి అయ్యాడు. రాజ్యం కోల్పోయిన ఇంద్రుడు మళ్లీ తన పదవి ఎలా సంపాదించుకోవాలో తెలుసుకునేందుకు దేవతల గురువు బృహస్పతిని ఆశ్రయించాడు. అతడు ప్రహ్లాదుడి గురువైన శుక్రాచార్యుణ్ణి అడగమన్నాడు. ఆయనేమో ప్రహ్లాదుణ్ణే అడగమన్నాడు. ఇంద్రుడు బ్రాహ్మణవేషంలో వెళ్లి ప్రహ్లాదుడికి శుశ్రూష చేస్తూ మెప్పు పొందాడు. మహాత్మా ముల్లోకాలనూ జయించి పరిపాలించే శక్తి మీకెలా వచ్చింది? అనడిగాడు. నేనెన్నడూ గర్వించను. సకల లోకాలూ సుఖంగా ఉండాలని తమ తపస్సు ధారపోసే బ్రాహ్మణులను నొప్పించను. ఆ సచ్ఛీలతే ఇందుకు కారణం అన్నాడు. అయితే మీ శీలం నాకు ప్రసాదించండి అని బతిమాలాడు. తన శీలం కోరుతున్నాడంటే ఇతడెవరో గొప్పవాడై ఉంటాడనే అనుమానం వచ్చింది. అయినా అడిగినవారిని కాదనకుండా తన శీలాన్ని దానం చేశాడు. వెంటనే ప్రహ్లాదుడి దేహం నుంచి శీలం, ధర్మం, సత్యం ఇలా తేజో దైవస్వరూపాలు ఒక్కొక్కటిగా బయటకు రాసాగాయి. చివరిగా పద్మ ముఖంతో మరో రూపం బయటికొచ్చింది. అందమైన ఆ రూపాన్ని చూస్తూ అమ్మా నువ్వెవరివి? అనడిగాడు ప్రహ్లాదుడు అతడికేసి జాలిగా చూస్తూ నేను సిరిని నీ శీలాన్ని దేవేంద్రుడికి దానం చేశావు కదా! శీలం ఉన్నచోట ధర్మం, ధర్మం దగ్గర సత్యం, అది ఉన్నచోట నడవడి, దాని వెంట బలం ఉంటాయి. ఇవన్నీ కలిసి ఉన్నచో సరిని నేనుంటాను. నీ నుంచి శీలం తొలగిపోగానే ఒకరొకరుగా అందరూ వెళ్లారు. వారితోపాటు నేనూ వెళ్లిపోతున్నాను అంటూ సిరి వెళ్లి పోయింది. దేవేంద్రుడికి మళ్లీ అలా రాజ్యం వచ్చింది. కనుక సంపదలు కోరేవారికి శీలం ఉండితీరాలి. ఇదే శీల విశిష్టత అంటూ వివరించాడు భీష్మపితామహుడు. ❑

ఆధ్యాత్మికం

# నిత్యం కనిపెట్టుకుంటూ..

పిల్లలు ఏ విషయాన్నైనా ఇట్టే నేర్చేసుకోగలరు. ప్రతి విషయాన్నీ అనుకరించగలరు. వారి నడవడిక సరిగ్గా ఉండాలన్నా, భాష, భావ వ్యక్తీకరణ బాగుండాలన్నా.. వారిని నిత్యం కనిపెట్టుకుంటూ ఉండాలి. వారి తప్పుల్ని సరిదిద్దుతూ.. మార్గనిర్దేశం చేయాలి. అదెలాగో చెబుతున్నారు నిపుణులు.

- బుజ్జాయిల ముద్దు లొలికే మాటలు ముచ్చటేస్తాయి. అందుకే, వారు వెక్కిరించినా, ఎదిరించినా కాదని ఖండించడం, దండించడం కాస్త కష్టమే. అలాగని అబ్బురంగా చూస్తూ ఉండిపోతే.. అదే సరైన పద్ధతి అనుకునే ప్రమాదం ఉంది. లేదంటే మాటలతోనే మిమ్మల్ని ఆటాడిస్తారు. అందుకే, తప్పొప్పులను ఇప్పుడే నేర్పాలి. మరీ ముఖ్యగాఅభ్యంతరకర భాషా ప్రయోగాలకు ఆరంభంలోనే అడ్డుకట్ట వేయాలి.
- పిల్లలతో మాట్లాడేటప్పుడు.. బెదిరించినట్లో, అదిరించినట్లో కాకుండా అనునయంగా చెప్పి చూడండి. ఇలాంటప్పుడు శరీర భాష కూడా హుందాగా ఉండేట్లు చూసుకోండి. అప్పుడే వారికి ఎదుటివారితో సంభాషించే తీరు తెలుస్తుంది. అంతేకాదు. చిన్నారులతో మాట్లాడేటప్పుడు వారు చెప్పేది ఆసక్తిగా వినండి. అప్పుడు వారికి మీపై నమ్మకం పెరుగుతుంది. ప్రతిదీ చెప్పుకోగలరు. మీరే చెప్పినా చెవికెక్కించుకోనూగలరు.



- ఎంత పరిజ్ఞానం ఒంటపట్టించుకున్నా మనసులో మెలిపెట్టే బాధ ఎంతున్నా.. అది ఇతరులకు సరైన పద్ధతిలో వ్యక్తం చేయడమూ ముఖ్యమే. అంటే కోపం సంతోషం బాధ, అనునయం వంటివన్నీ వారికి అర్థమయ్యేలా సందర్భానికి తగ్గట్లు చెప్పి చూడండి. కచ్చితంగా వారు పాటిస్తారు. ❑

# సగ్గుబియ్యం ఇడ్లీ

**కావలసినవి :** సగ్గుబియ్యం – కప్పు, ఇడ్లీ రవ్వ–కప్పు, పుల్లటి పెరుగు–రెండు కప్పులు, బేకింగ్‌సోడా–పావు టీస్పూను, ఉప్పు–రుచికి సరిపడా, జీడిపప్పు–8.

**తయారీ .....**



- ముందుగా సగ్గుబియ్యం, ఇడ్లీ రవ్వలను కడగాలి.
- ఒక పెద్దగిన్నెలో సగ్గుబియ్యం, ఇడ్లీ రవ్వ, పెరుగువేసి కలపాలి.
- ఈ మిశ్రమంలో రెండు కప్పులు నీళ్లపోసి కలిపి రాత్రంతా నానబెట్టుకోవాలి. సమయం లేనప్పుడు కనీసం ఎనిమిది గంటలైనా నానబెట్టాలి.
- నానిన పిండికి రుచికి సరిపడా ఉప్పు, బేకింగ్ సోడా వేసికలపాలి.
- ఇడ్లీ ప్లేటుకు కాస్త ఆయిల్ రాసి జీడిపప్పులు వేసి, వీటిపైన పిండిని వేయాలి. సిమ్‌లో పదిహేను నిమిషాలు ఉడికిస్తే సగ్గుబియ్యం ఇడ్లీ రెడీ. ఏ చట్నీతోనైనా ఈ ఇడ్లీ చాలా బావుంటుంది. ❑

# ఓటమితో జకోవిచ్ కన్నీటి పర్యంతం

**వింబుల్డన్:** వింబుల్డన్ పురుషుల సింగిల్స్‌లో ఏడుసార్లు టైటిల్ సాధించిన 36 ఏళ్ల నొవాక్ జొకోవిచ్‌పై 20 ఏళ్ల అల్కరాస్ గెలుపుసాధించి వింబుల్డన్ టైటిల్ ముద్దాడాడు. 4గంటల 42 నిమిషాలపాటు సాగిన ఈ ఫైనల్‌మ్యాచ్ అత్యంత ఉత్కంఠగా సాగిన సంగతి తెలిసిందే. జకోవిచ్‌ఓటమి ఆతనితోపాటు కోట్లాదిమంది అభిమానులను కంటతడిపెట్టించింది. తాను మ్యాచ్ ఓడినా అభిమానుల్లో ఉన్న కుమారుడు నవ్వుతూ కనిపించడం సంతోషాన్నిచ్చిందని జకోవిచ్ కన్నీరు పెట్టాడు. ఇది నారోజు కాదు అల్కరాజ్‌రోజు అని మొదటి టైటిల్ గెలిచిన అల్కరాజ్‌కు అభినందనలు, అద్భుతంగా సర్వ్‌లు, ప్లేస్‌లుచేసాడు. మ్యాచ్ ఓడిపోవడం నాకుకూడా చాలాబాధగా ఉంది. రెండుమూడు, ఫైనల్స్‌లో పరాజయం చెందాను. కానీ ఈమ్యాచ్ మరింత బాధగా ఉందన్నాడు. నా చరిత్రలో ఎన్నో అద్భుతగేమ్‌లు ఆడానని, ఈమ్యాచ్‌కూడా అందులోచేరుతుందన్నాడు. 2022లో యుఎస్ ఓపెన్ నెగ్గిన కార్లోస్ అల్కరాస్‌కు ఇది రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్‌లు గెలిచి జోరుమీదున్న జొకోవిచ్ విబుల్డన్ ఫైనల్‌లో ఓటమిపాలు కావడం జీర్ణించుకోలేకపోయాడు.చ 2018నుంచి వరుసగా నాలుగుసార్లు వింబుల్డన్‌టైటిల్ సాధించిన జకోవిచ్‌కు ఈసారి చిన్నకుర్రాడు షాక్ ఇచ్చాడు. వింబుల్డన్ టైటిల్ గెలిచిన అల్కరాస్‌కు 23 లక్షల 50 వేల పౌండ్లు లభించాయి. మన కరెన్సీలో 25.29 కోట్ల నగదు దక్కింది. రన్నరప్‌గా నిలిచిన జకోవిచ్‌కు 12.64 కోట్లు వచ్చాయి. జకోవిచ్‌పై అల్కరాస్ 1-6, 7-6, 6-1, 3-6, 6-4 తేడాతో ఓడించి టైటిల్ సాధించాడు. 20 ఏళ్లుగా పురుషుల టెన్నిస్‌లో రోజర్ ఫెదరర్, రాఫెల్ నాదల్, నొవాక్ జకోవిచ్‌ల హవానడిచింది. ఇపుడు కొత్తగా చిన్నవాడయిన అల్కరాస్ హవా ప్రారంభం అయింది.

## భారత్ రెజ్లింగ్‌సమాఖ్య ఎన్నికల్లో వీడని జాప్యం



**గువాహతి:** భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు మరింత జాప్యం జరిగేసూచనలున్నాయి. గువాహతి హైకోర్టు ఈనెల 28వ తేదీ ఎన్నికల పిటిషన్‌పై విచారణచేస్తామని వెల్లడించడంతో ఈనెలలో జరగాల్సి న ఎన్నికలు కచ్చితంగా వాయిదాకు వెళతాయి. ఈనెల 11వ తేదీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా గువాహతి హైకోర్టు ఈ ఎన్నికలపై స్టే విధించింది. అస్సాం రెజ్లింగ్ సంఘం దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించేక్రమంలో ఎన్నికల ప్రక్రియను నిలిపివేసింది. భారత సమాఖ్యలో తమకు సభ్యత్వం హక్కు ఉందని అస్సాం సంఘం వాదిస్తోంది. అయితే జాతీయ సమాఖ్య ఈ సంఘానికి వోటింగ్ హక్కులను తిరస్కరించింది. అంతేకాకుండా గుర్తింపునివ్వలేదు. అస్సాం సంఘం న్యాయవాది దేవ్‌జిత్ సైకియా మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ విచారణకు ఈ కేసు వాయిదాపడిందనిఅన్నారు. జాతీయ సమాఖ్యతరపున న్యాయవాది కోర్టుకు రాలేదు. క్రీడామంత్రిత్వశాఖ ప్రతినిధి హాజరయి వారంరోజులపాటు వ్యవధిఇవ్వాలని అఫిడవిట్ దాఖలుచేస్తామని చెప్పారు. అయితే కోర్టు క్రీడాశాఖను ఈనెల 26వ తేదీలోపు దాఖలుచేయాలని ఆదేశించింది. ఐఒసి తాత్కాలిక కమిటీ ప్రతివాదిగా ఉన్నప్పటికీ కేసు విచారణలో తమ తరపు న్యాయవాది ఎవ్వరూ రాలేదు.

## ధోనీ ముందు నానోరు మూతపడిపోతుంది

### -స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్



**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ అంటే తనకు మాటలు రావని, ఆతని ముందు నిలుచుంటే మాట్లాడలేకపోయేవాడినని సీనియర్‌క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్‌అన్నాడు. వాస్తవానికి ధోనీ టీమ్‌లో ఎంతకూల్‌గా ఉంటాడో సహచర ఆటగాళ్లతోనూ అంతే సరదాగా ఉంటాడు. అందుకేజట్టులోని ఇతర ఆటగాళ్లుకూడా ఆతడిని ఆరాధిస్తూ ఉంటారు. ఇక ఛాన్స్ దొరికితే ధోనీ వారికి ఆటలో సూచనలు,మెళకువలు చెపుతాడు. మహీ కెప్టెన్సీలోనే ఎదిగిన స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్ ఆతడితో తన అనుబంధాన్ని ఒక ఇంటర్వ్యూలో స్పష్టంచేసాడు. ఆన్‌ఫీల్డ్, ఆఫ్‌ఫీల్డ్‌లో తనచేష్టలతో ఆటపట్టించే చాహల్ ధోనీ ఎదురుపడితేమాత్రం సైలెంట్ అయిపోతాడట. తనే స్వయంగా చెప్పాడు. ధోనీముందు మాత్రమేనేను సైలెంట్‌గా ఉంటాను. ఆతడు నాముందుకువచ్చేసరికి నానోరు ఆటోమేటిక్‌గా మూతపడుతుంది. అనవసర విషయాలు మాట్లాడను. మహీభాయ్‌ముందు కూర్చుని అతడు అడిగిన వాటికి మాత్రమే సమాధానమిస్తానని లేకపోతే నిశ్శబ్దంగ ఉంటానని చాహల్ వివరించాడు. దక్షిణాఫ్రికా టి20 సిరీస్‌లో ధోనీ తనభుజం తట్టిమరీ ప్రోత్సహించిన అంశాన్ని ఛాహల్ గుర్తుచేసాడు. ధారాళంగా పరుగులు ఇస్తుండటంతో ధోనీ తనవద్దకు వచ్చి ఈరోజు నీదికాదు అయినా పర్లేదు అంటూ భుజం తట్టివెళ్లాడని అదే తనకు ధైర్యాన్ని పెంచిందని చెప్పాడు. చాహల్ ఇప్పటి వరకూ 72వన్డేలు ఆడి 121వికెట్లు తీసాడు.75 టి20లు ఆడి91 వికెట్లు సాధించాడు. ఐపిఎల్‌లో కూడా అద్భుతంగా రాణిస్తున్నాడు.

ఆట



## ధోనీ రికార్డు కోహ్లీ బ్రేక్!

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అరుదైన రికార్డు సొంతంచేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లుకలిపి టీమిండియా తరపున అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన రెండోప్లేయర్‌గా నిలిచాడు. టీమిండియా దిగ్గజం మహేంద్రసింగ్‌ధోనీ రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం వెస్టిండీస్ పర్యటనలో ఉన్న విరాట్‌కోహ్లీ తొలి టెస్టులో అర్ధసెంచరీతో రాణించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా 141 పరుగుల తేడాతో గెలిచింది. దాంతో అంతర్జాతీయ క్రికెట్‌లో కోహ్లీ 296వ విజయం అందుకున్నాడు. ఈజాబితాలో సచిన్ టెండూల్కర్ 307 విజయాలతో టాప్‌లో ఉంటే ధోనీ 2195 విజయాలతో మూడోస్థానంలో ఉన్నాడు. మరో 12 విజయాలుసాధిస్తే కోహ్లీ టెండూల్కర్ రికార్డును కూడా అధిగమించే వీలుంటుంది. డొమినికావేదికగా జరిగిన తొలిటెస్ట్‌లో టీమిండియా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఇపుడు ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా అగ్రస్థానంలో ఉంది.

## రెండోటెస్ట్‌మ్యాచ్‌కు టీమిండియా రెడీ



**పోర్టాఫ్ స్పెయిన్:** వెస్టిండీస్ పర్యటనలో రెండో జట్టుకు టీమిండియా మార్పులుచేర్పులతో సిద్ధం అవుతోంది. విండీస్ రాజధాని వేదికగాజరిగే రెండో టెస్టులో అతిథ్య వెస్టిండీస్‌పై గెలిచి తీరాలన్న పట్టుతో ఉంది. కనీస పోటీకూడా ఇవ్వలేక అభాసుపాలైన వెస్టిండీస్ రెండో టెస్టులోనైనా మెరుగైన ప్రదర్శన చేయాలని భావిస్తోంది. భారత ఆటగాళ్లు రికార్డులు కొల్లగొడుతున్నారు. సెంచరీలమోత మోగిస్తున్నారు. తొలిటెస్ట్‌లో అరంగేట్ర ప్లేయర్ యశస్వీజైస్వాల్‌తోపాటు రోహిత్‌శర్మ సెంచరీలతో సత్తా చాటారు. విరాట్‌కోహ్లీ తృటిలో శతకంచేజార్చుకున్నాడు. 20న జరిగే రెండో టెస్ట్‌మ్యాచ్‌లో ఎలాంటి మార్పులు లేకుండానే దిగాలనిచూస్తోంది. బెంచ్ ఆటగాళ్లకు ఛాన్స్ స్తే సీనియర్లకు రెస్ట్ ఇస్తారు. రుతురాజ్ గైక్వాడ్‌కు ఛాన్స్ ఇవ్వాలని భావిస్తే రోహిత్‌శర్మ, కోహ్లీల్లో ఒకరు బెంచ్‌కేపరిమితం అవుతారు. రోహిత్‌కెప్టెన్ అయినందున కోహ్లీకే రెస్ట్ ఇస్తారని చెపుతున్నారు. 99శాతం టీమ్ కాంబినేషన్‌లో ఎలాంటిమ ఆర్పులు ఉండనవ తెలుస్తోంది.ఎక్స్‌ట్రా స్పిన్నర్‌గా అక్షర్‌పటేల్‌ను ఆడించాలనుకుంటే జయదేవ్ ఉనద్కత్‌బెంచ్‌కుపరిమితం అవుతాడు. ఇక వెస్టిండీస్‌తో రెండోజట్టుఅంచనాగా యశస్వీజైస్వాల్, రోహిత్‌శర్మ,శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, అజింక్యారహానె, రవీంద్రజడేజా, ఇషాన్‌కిషన్,రవిచంద్రన్ అశ్విన్, శార్దూల్‌ఠాకూర్, జయదేవ్‌ఉనద్కత్/అక్షర్‌పటేల్, మహ్మద్ సిరాజ్‌లుంటారని అంచనా.

## ఆర్సీబీలో ఆ ఇద్దరికీ ఇక చెక్!



**బెంగళూరు:** ఐపిఎల్ 2023లో ప్లేఆఫ్స్‌చేరలేకపోయిన రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు శిబిరంలో ప్రక్షాళన సాగుతోంది. ఆ ఫ్రాంచైజీ కోచింగ్ స్టాఫ్‌ను మార్చేస్తోంది. క్రికెట్ ఆపరేషన్స్ డైరెక్టర్ మైక్ హాసన్, హెడ్‌కోచ్ సంజయ్ బంగర్‌ల కాంట్రాక్టుపొడిగించే ఉద్దేశ్యంలో ఆర్సీ బీ లేదని స్పష్టం అయింది. వీరికాంట్రాక్టులు డిసెంబరులోముగుస్తాయి. కానీఫ్రాంచైజీలు సాధారణంగా ఇప్పటినుంచి సెప్టెంబమరులోగా కాంట్రాక్టులు రెన్యువల్‌చేస్తాయి. కానీ ఇద్దరి కాంట్రాక్టు పొడిగించే యోచనలో ఆర్సీబీలేదని చెపుతున్నారు. కివీస్‌కు హెడ్‌కోచ్‌గా పనిచేసిన మైక్ హెసన్ 2019లో బెంగలూరు ఫ్రాంచైజీలో చేరాడు. చసైమన్ కటిచ్‌రాజీనామా తర్వాత 2022 సీజన్‌కు ముందు ఆర్సీబీ సంజయ్‌బంగర్‌ను హెడ్‌కోచ్‌గా ప్రమోట్‌చేసింది. ఇద్దరి కాంట్రాక్టులు రివ్యూచేస్తున్నామని ఎవరినీ తప్పించడంలేదని ఆర్సీబీహెడ్ రాజేశ్‌మీనన్ చెపుతున్నారు. కానీ ఇద్దరినీ వదులుకునేందుకు ఆర్సీబీ సిద్ధం అయిందని సమాచారం. గతసీజన్‌లో ప్లేఆఫ్స్ చేరలేకపోవడం, ఇప్పటివరకూ ఐపిఎల్ ట్రోఫీ నెగ్గలేకపోవడంతో బంగర్, హెసన్‌ను ఆర్సీబీ తప్పిస్తున్నట్లు భావిస్తున్నారు. టాప్4లో నిలిచేందుకు చివరి లీగ్‌మ్యాచ్‌వరకూ పోరాడినా ఫలితం లేకపోయింది. మిడిలార్డర్ బలహీనంగా ఉండటం బౌలర్ల ప్రదర్శన అంతంతమాత్రంగా ఉండటంతో ఆజట్టు కీలక మ్యాచ్‌ల్లో తడబడింది. బంగర్‌స్థానంలో విదేశీ హెడ్‌కోచ్‌ను తీసుకుంటారా లేకభారత్‌నుంచే తీసుకుంటారాఅన్నది స్పష్టత రావాల్సి ఉంది. మహిళా లీగ్‌లో జట్టు ఇన్‌ఛార్జిగా కూడా హెసన్‌పనిచేసాడు. తొలిసీజన్‌లో 5జట్లు డబ్ల్యుపిఎల్‌బరిలోకి దిగితే స్మృతిమంధాన నేతృత్వంలోని బెంగళూరు నాలుగోస్థానంలోనిలిచింది.

## వైఫైని తలదన్నే లైఫై ఎంట్రీ !

**న్యూఢిల్లీ, జులై 17:** మొబైల్ వినియోగం విపరీతంగా పెరగడంతో ఇంటర్నెట్ లేనిదే రోజు గడవడం లేదు. స్పీడ్ విషయంలో వైర్డ్ నెట్‌వర్క్స్‌తో పోలిస్తే వైర్ లెస్ కొంత వెనకబడిందని చెప్పవచ్చు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా స్పీడ్ పెంచడానికి, మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలను విస్తరించడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. అతిత్వరలో అందుబాటులోకి రానున్న లైఫై టెక్నాలజీని గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వైఫై స్పీడ్ చూసి మనం థ్రిల్ అవుతున్నాం. ఒకవేళ దానికి 100 రెట్లు వేగంతో ఇంటర్నెట్ వినియోగించుకోగలిగితే, ఇది త్వరలోనే సాకారం కానుంది. 802.11 వైఫై స్పీడును ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ (ఐఇఇఇ) అప్‌డేట్ చేస్తోంది. లైట్ ఫిడిలిటీ (లైఫ్)గా పిలుచుకుని 802.11బిబి అనే కొత్త సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. వైఫైలో సాధారణంగా వినియోగించే రేడియో ఫ్రీక్వెన్సీ బదులు లైఫైలో కాంతి ద్వారా డేటాను ప్రసారం చేస్తారు. తద్వారా దాదాపు కాంతి వేగంతో ఇంటర్నెట్ అందుకునే అవకాశం లభిస్తుంది. ఈ సాంకేతికత ద్వారా 224 జిబి స్పీడ్ సాధించవచ్చని చెబుతున్నారు. దీనికోసం మోడెమ్స్, రూటర్స్, రిసీవర్స్ వంటి ఇతర పరికరాల అవసరం కూడా ఉండదు. ఇంట్లో వీధి లైట్లలో ఉపయోగించే లెడ్ బల్బులకు లైఫై టెక్నాలజీని కనెక్ట్ చేయవచ్చు. తద్వారా అదనపు విద్యుత్ వినియోగం ఖర్చు కూడా ఉండదు. ఈ సాంకేతికతను ఉపయోగించి దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించవచ్చు. అతి త్వరలోనే ఈ టెక్నాలజీ ఇంటర్నెట్‌ను ఏలుతుందని అంచనా.




## స్టాక్ సూచీల్లో లాభాల జోరు

**ముంబై, జులై 17:** దేశీయ స్టాక్ మార్కెట్ల సూచీలు కొత్త రికార్డులు సృష్టించాయి. కొన్ని రోజులుగా వరుస లాభాలతో దూసుకు పోతున్న సూచీలు కొత్త జీవితకాల గరిష్టాలను తాకినట్లు స్పష్టం అవుతోంది. అంచనాలకు తక్కువగా చైనా వృద్ధి గణాంకాలు వెలువడటంతో ఆసియా మార్కెట్లు ప్రతికూలంగా స్పందించినప్పటికీ మన మార్కెట్లు రాణించడం విశేషం. ముఖ్యంగా ఆర్థిక రంగ షేర్లలో కొనుగోళ్లు పెరిగాయి. హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లలో కొనుగోళ్లు సూచీలకు కలిసొచ్చాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ 19.700 ఎగువన ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.05గా ఉంది. ఉదయం 66,148 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 66,256 వద్ద గరిష్టం చూసిన సూచి చివరికి 529.03 పాయింట్ల లాభంతో 66,589.93 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 146.95 పాయింట్ల లాభాలతో 19,711.45 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో భారతీయ స్టేట్ బ్యాంకు, విప్రో, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు రాణించాయి. టాటా మోటార్స్ భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, జెఎస్‌డబ్ల్యుస్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాలు చవిచూసాయి. ఆటో మినహా మిగిలిన రంగాల్లో షేర్లు లాభాల్లోనే ముగిసాయి. ఏంజెల్‌వన్‌కు ఎన్ఎస్ఇ జరిమానా విధించింది. నిబంధనలు పాటించలేదని బ్రోకరేజి సంస్థ ఏంజెల్ వన్ లిమిటెడ్‌కు ఎన్ఎస్ఇ 1.67 కోట్ల జరిమానా విధించింది. ఆరునెలలపాటు అథరైజ్డ్ వ్యక్తులను నియ మించవద్దని సూచించింది. ఈ పరిణామంతో ఏంజెల్‌వన్ స్టాక్ ఇంట్రాడేలో ఏడుశాతం నష్టపోయింది. ప్రస్తుత వ్యాపారంపై ఈ జరిమానా ప్రభావం ఎక్కడా ఉండదని ఏంజెల్‌వన్ ప్రకటించింది.



## భారీగా తగ్గిన పెట్రోడీజిల్ విక్రయాలు!



**న్యూఢిల్లీ, జులై 17:** దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా ఈ నెలలో ఇప్పటి వరకు పెట్రోల్, డీజిల్ అమ్మకాలు గణనీయంగా క్షీణించాయని గణాంకాలు తెలిపాయి. జూన్ నెలలో మొదటి పక్షం రోజులతో పోలిస్తే ఈ నెలలో ప్రయాణాలకు డిమాండ్ తగ్గడం వల్ల ఇంధన విక్రయాలు కూడా దెబ్బతిన్నాయి. జులై 1 నుంచి 16వ తేదీల మధ్య రోజువారీ డీజిల్ అమ్మకాలు 19.7శాతం తగ్గి 29.6 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయని గణాంకాలు వెల్లడించాయి. సాధారణంగా వర్షాకాలంలో వినియోగం పడిపోతుంది. వ్యవసాయం రంగం నుంచి కూడా గిరాకీ చాలా తక్కువగా ఉంటుంది. అయితే ఈ సారి ప్రైవేట్ రిఫైనరీ కంపెనీలు ప్రభుత్వ రంగ సంస్థల కంటే కొంత తక్కువకే ఇంధనాన్ని విక్రయిస్తుండడంతో డీజిల్ అమ్మకాలు ప్రభావితమయ్యాయి. ప్రభుత్వ రిటైలర్లు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం రోజువారీ పెట్రోల్ అమ్మకాలు 10.8శాతం క్షీణించి 12.6లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయని డేటా పేర్కొంది. ఇక విమానాలకు వాడే జెట్ ఇంధనం డిమాండ్ 6.1శాతం పెరిగి 3,01,800 టన్నులకు చేరుకుంది.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు లాభం రూ.12,370.38 కోట్లు

**ముంబై, జులై 17:** ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆకర్షణీయ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.12,3709.38 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే నికర లాభం 29.13శాతం పెరగడం విశేషం. గతేడాది రూ.9,579.11 కోట్ల నికర లాభాన్ని కంపెనీ ప్రకటించగా, మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.12,594.47 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. నికర వడ్డీ ఆదాయం రెండు శాతం పెరిగి రూ.23,599 కోట్లుగా నమోదుచేసింది. సమీక్షా త్రైమాసికంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆదాయం 62,021 కోట్ల రూపాయలకు పెరిగింది. గతేడాది ఆదాయం రూ.44,202 కోట్లు మాత్రమే. నిర్వహణ వ్యయాలు రూ.11,355 కోట్ల నుంచి రూ.15,177 కోట్లకు పెరిగినట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. గతేడాది 1.28 శాతంగా ఉన్న స్థూల నిరర్ధక ఆస్తులు 1.17శాతానికి తగ్గినట్లు బ్యాంకు తెలిపింది. బ్యాంకు మొత్తం డిపాజిట్లు 19శాతం పెరిగి 19.13 లక్షల కోట్లకు చేరినట్లు వెల్లడించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సి విలీనం అనంతరం వెలువడిన తొలి ఫలితాలు ఇవే కావడం విశేషం.




## అంబానీకి రూ.70వేల కోట్ల రాబడి

**ముంబై, జులై 17:** ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ సామ్రాజ్యం తన పెట్టుబడిదారులకు భారీ పెట్టుబడి అవకాశాన్ని కల్పించింది. జులై 20న రిలయన్స్ ఇండస్ట్రీస్ రెండోసారి ఇండియన్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో లిస్ట్ కానుండడంతో గతవారం రోజులుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు భారీ ర్యాలీని నమోదు చేశాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్‌కు చెందిన ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆర్మ్ రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ జులై 20న డీమెర్జ్ చేయబడి ముంబై స్టాక్‌ఎక్ఛేంజీలో లిస్ట్ చేయబడుతోంది. రిలయన్స్ షేర్లను కలిగి ఉన్న పెట్టుబడిదారులందరికీ స్పిన్-ఆఫ్ కారణంగా రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 1:1 షేర్లు పొందుతారు. అంటే రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లను కలిగి ఉన్న ఇన్వెస్టర్లకు అదే సంఖ్యలో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు ఇవ్వబడతాయి. దాదాపుగా ఐపిఒ తరహా పెట్టుబడి అవకాశం కావడంతో రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి ప్రైవేట్ ఈక్విటీ ఇన్వెస్టర్ల వరకు రిలయన్స్ షేర్లలోకి భారీ మొత్తాలను కుమ్మరిస్తున్నారు. అంబానీల వ్యాపారంపై నమ్మకం ఉన్న చాలా మంది ఇన్వెస్టర్లు తమ సొమ్మును పెట్టుబడి పెట్టేందుకు అస్సలు వెనకాడడం లేదు. దీంతో ఒక్కసారిగా రిలయన్స్ షేర్లకు డిమాండ్ భారీగా పెరిగిపోయింది. ఈ కారణంగా గడచిన వారం 5రోజుల్లోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్ మార్కెట్ విలువ రూ.69,990.57 కోట్లు పెరిగి మొత్తం మార్కెట్ విలువ 18.53 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది.



# వాణిజ్యం

## ఐపిఒకు 'ఫ్లెయిర్' పెన్నుల కంపెనీ !

**ముంబై, జులై 17:** ప్రముఖ పెన్నుల తయారీ సంస్థ ఫ్లెయిర్ రైటింగ్ఇండస్ట్రీస్ త్వరలో ఐపిఒకు రానుంది. ఈపబ్లిక్ ఆఫర్ ద్వారా కంపెనీ రూ.745 కోట్ల మేర నిధులను సమీకరించాలని భావిస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమిక పత్రాలను దాఖలు చేసింది. కంపెనీ అందచేసిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టర్ (డిఆర్‌హెచ్‌పి) ప్రకారం, ఐపిఒ మొత్తం రూ.365 కోట్ల వరకు ఈక్విటీ షేర్లను, ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ ఎంటిటీల నుంచి రూ.380 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. ప్రస్తుతం కంపెనీలో 100శాతం వాటాను ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ సంస్థలు కలిగి ఉన్నాయి. ఐపిఒ ద్వారా వచ్చే నిధులను కంపెనీ తన పెన్నుల తయారీ ప్లాంట్ ఏర్పాటుతో పాటు మూలధన అవసరాలకు, ఇతర కార్యక్రమాల కోసం ఉపయోగించుకున్నట్లు తెలిపింది. ఫ్లెయిర్ బ్రాండుతో దేశీయ మార్కెట్లో ఆదారణ కంపెనీ 45 యేళ్లుగా పెన్నుల తయారీ రంగంలో మొదటి మూడు సంస్థల్లో ఒకటిగా ఉంది. కంపెనీ పేన్నులతో పాటు స్టేషనరీ ఉత్పత్తులు, కాలిక్యులేటర్ సహా ఇతర రైటిన్ పరికరాలను తయారు చేస్తుంది. అలాగే గృహోపకరణాలు, స్టీల్ బాటిళ్ల తయారీలోనూ విస్తరించింది.

## ఆఫ్‌లైన్ సేల్స్‌పై షావోమీ ఫోకస్

**న్యూఢిల్లీ, జులై 17:** భారత్ మార్కెట్లో రిటైల్ ఔట్‌లెట్ల నుంచి అమ్మకాలను పెంచే దానిపై దృష్టిసారించనున్నట్లు చైనాకు చెందిన స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ షావోమీ ఇండియా వెల్లడించింది. తొలి నుంచి ఆన్‌లైన్ అమ్మకాల నుంచి గణనీయమైన వృద్ధిని సాధిస్తున్న షావోమీ కంపెనీ ఇక మీదట రిటైల్ ఔట్‌లెట్ల నుంచి అమ్మకాలను పెంచాలని భావిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా పెరుగుతున్న స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా ఉన్న భారత్‌లో 44 శాతం స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా జరుగుతున్నాయి. అయితే ఇటీవల శాంసంగ్ నుంచి పెరిగిన పోటీని తట్టుకునేందుకు షావోమీసంస్థ ఆన్‌లైన్ అమ్మకాలకే పరిమితం కాకుండా రిటైల్ ఔట్‌లెట్ల నుంచి వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ఉంది. ఆఫ్‌లైన్ మార్కెట్లో తమ అమ్మకాలు ఆన్‌లైన్‌లో కంటే చాలా తక్కువగాఉన్నాయని షావోమీ ఇండియా హెడ్ తెలిపారు. ఆఫ్‌లైన్‌మార్కెట్లో ఇతరస్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు బలమైన పట్టు కలిగి ఉన్నాయి. ఈ యేడాది తమ మొత్తం అమ్మకాల్లో ఆఫ్‌లైన్ నుంచి కేవలం 34 శాతమే జరిగాయి. ప్రస్తుతం కంపెనీకి దేశవ్యాప్తంగా 18 వేల స్టోర్లున్నాయి. దీన్ని రానున్న రోజుల్లో గణనీయంగా విస్తరించే పనిలో ఉన్నామని పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.